అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 30-4-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 120

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు వెల : 6.50

ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటాం

సీపీఐ(ఎం) బృందంతో భేటీ సందర్భంగా ఈసీ హామీ

- బీజేపీ అక్రమాలను వివరించిన సుభాషిణీ అలీ, మురళీధరన్





న్యూఢిల్లీ : బీజేపీపైనా, ఆ పార్టీ ప్రధాన ప్రచారకర్తలపైనా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చేసిన పలు ఫిర్యాదులపై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) సానుకూలంగా స్పందించింది. ఫిర్యాదులను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తప్పకుండా ...5లో

నేడే టెన్త్ ఫలితాలు

11 గంటలకు విడుదల చేయనున్న బుర్రా వెంకటేశం


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదల కానున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్టీ ప్రాంగణంలో గోదావరి హాల్‌లో ఈ ఫలితాలను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేస్తారు. గతనెల 18 నుంచి ఈనెల రెండో తేదీ వరకు ...13లో

ఎప్‌సెట్‌లో ఫేషియల్ రికగ్నైజేషన్

మే 7 నుంచి 11 వరకు రాతపరీక్షలు

- అగ్రికల్చర్, ఫార్మసీకి 135, ఇంజినీరింగ్‌కు 166 కేంద్రాలు
- రికార్డు స్థాయిలో 3,54,803 మంది దరఖాస్తు
- మెహందీ, టాటూలు వేసుకురావొద్దు
- వాటర్ బాటిళ్లకు అనుమతి లేదు
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ : ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి, జేఎన్టీయూహెచ్ వీసీ నర్సింహారెడ్డి

వివరాలు 13లో

భయపడం..

బీజేపీ నోటీసు రాజకీయంపై సీఎం ఘాటుగా సమాధానం

- అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో 'కాంగ్రెస్'కు నోటీసులు
- గాంధీ భవన్‌లో అందజేసిన ఢిల్లీ పోలీసులు



రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ దగ్గరపడుతున్న వేళ... కేంద్రంలోని బీజేపీ 'నోటీసు' రాజకీయానికి తెరలేపింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీకి ఊపిరిలూదిన తెలంగాణ గడ్డ మీద తన పప్పులుడకటం లేదని భావించి కొత్త కుట్రకు పూనుకుంది. తాజాగా రిజర్వేషన్లకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఘాటైన విమర్శలకు బీజేపీ నేతల నోట్లో పచ్చి వెలక్కాయపడింది. దీంతో టీపీసీసీ నేతలకు నోటీసులివ్వటం ద్వారా, ఇండియా కూటమిని మానసికంగా దెబ్బతీయాలని భావించి, ఆ మేరకు ఢిల్లీ పోలీసుల చేత హైదరాబాద్‌కు నోటీసులు పంపించింది. అయితే కర్నాటకలో ఎన్నికల ప్రచారంలో ఉన్న సీఎం రేవంత్... ఈ నోటీసులకు ఘాటుగా జవాబిచ్చారు. 'భయపడేవాళ్లెవరూ లేరిక్కడ...' అంటూ బీజేపీకి దిమ్మదిరిగే సమాధానమిచ్చారు.

నవతెలంగాణ హైదరాబాద్‌బ్యూరో :

రిజర్వేషన్ల రద్దు అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి, బీజేపీ జాతీయ నాయకులు అమిత్ షా మాట్లాడిన వీడియో మార్ఫింగ్ కేసుకు సంబంధించి రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగానికి ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ గాంధీభవన్‌కు వచ్చిన వారు ఆ పార్టీ అధికార ప్రతినిధి అస్మాం తస్మీన్, పార్టీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి మన్నె సతీశ్‌తోపాటు నవీన్, శివకుమార్‌లకు నోటీసులు ఇచ్చారు. ఇదే కేసులో సీఎం, టీపీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డికి కూడా సమన్లు జారీ చేశారనే వార్తలు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్నాయి. మే ఒకటిన ఫోన్లు తీసుకుని విచారణకు ...5లో

ఇంతకాలం ఈడీ,సీబీఐ,ఐటీ ఇప్పుడు ఢిల్లీ పోలీసులా?

- సీఎం రేవంత్‌రెడ్డి

వీడియో మార్ఫింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు టీపీసీసీ నేతలకు జారీ చేసిన నోటీసులపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సోమవారం కర్నాటకలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ... బీజేపీ నోటీసులకు ఇక్కడ భయపడే వాళ్లెవరూ లేరని సమాధానమిచ్చారు. అలాంటి వాటికి మరింత ధీటుగా బదులిస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలవడానికి బీజేపీ ఇంత కాలం ఈడీ, సీబీఐ, ఐటీలను ఉపయోగించుకున్నదనీ, ...5లో

బీజేపీకి 200 సీట్లు దాటవు

కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే..!

- మోడీ గోదావరిని ఎత్తుకెళ్తాడట..!
- ఎన్టీఆర్ వచ్చాకే సంక్షేమం మొదలు..
- బీఆర్‌ఎస్ హయాంలో అంతకు మించి సంక్షేమం : ఖమ్మం రోడ్‌షోలో మాజీ సీఎం కేసీఆర్

12 సీట్లతో కీలకంగా బీఆర్‌ఎస్



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో బీజేపీకి 200 సీట్లు దాటే పరిస్థితి లేదని దేశం మొత్తం కోడై కూస్తోందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని, దానిలో 12 ఎంపీ సీట్లతో బీఆర్ఎస్ కీలకంగా మారుతుందన్నారు. ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపిస్తే సంకీర్ణ ప్రభుత్వంలో కేంద్రమంత్రి అవుతారని తెలిపారు. మోడీ దాడి నుంచి.. చేతగాని, చేవలేని కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి గోదావరి, కృష్ణా నదులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం, మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థులు నామ నాగేశ్వరరావు, మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం రాత్రి నిర్వహించిన రోడ్‌షో.. ఖమ్మం కాల్వొడ్డు నుంచి మయూరి సెంటర్, వైరా రోడ్డు మీదుగా కొనసాగింది. అనంతరం జడ్పీ సెంటర్‌లో మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడారు. నరేంద్ర మోడీ గోదావరిపైన ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్టు కట్టి తమిళనాడు, కర్నాటకకు నీళ్లు తీసుకెళ్తానంటుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు గానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గానీ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. మోడీ దాడి నుంచి.. చేతగాని చేవలేని కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి గోదావరి, కృష్ణా నదులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా ఇబ్బందులు శాశ్వతంగా తీరాలని 37 టీఎంసీల సామర్థ్యంతో సీతారామ ప్రాజెక్టు చేపట్టామన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నరేంద్ర మోడీ ఇదే చెప్పినా.. మన వాటా నీళ్లు తేలేదాక.. నా తల తెగిపడినా ఒప్పుకోనని చెప్పా అని తెలిపారు. వీళ్లకు ఓట్లు, సీట్లు, మంత్రి పదవులు కావాలి తప్ప మన నీళ్లు, పంటలు, రైతులు పట్టరని దుయ్యబట్టారు. మన నిధులు, హక్కులు సాధించుకోవాలంటే.. బీఆర్ఎస్ ...5లో

ఎన్నికల బరిలో 525 మంది అభ్యర్థులు

అత్యధికంగా సికింద్రాబాద్‌లో 45 మంది పోటీ

- అత్యల్పంగా అదిలాబాద్ బరిలో 12 మంది
- పోటీ నుంచి తప్పుకున్న 100 మంది అభ్యర్థులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం లోకసభ బరిలో 526 అభ్యర్థులు పోటీలో మిగిలారు. ఈ మేరకు తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. మొత్తం 17 పార్లమెంట్ నియోజక వర్గాలో పరిశీలన అనంతరం 625 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు. ఉపసంహరణల చివరి రోజైన సోమవారం 100 మంది అభ్యర్థులు నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు. అత్యధికంగా మల్కాజిగిరిలో 15 మంది, భువనగిరిలో 12, మెదక్, నల్లగొండలో 9 మంది చొప్పున పోటీ నుంచి తప్పుకున్నారు. అత్యల్పంగా ఆదిలాబాద్, సికింద్రాబాద్‌లో ఒక్కరు, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్‌లో ఇద్దరు, నిజామాబాద్, చేవెళ్లలో ముగ్గురేసి చొప్పున తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు. తుది జాబితా ప్రకారం అత్యధికంగా 5 స్థానాల్లో 40 మందికి పైగా పోటీలో ఉన్నారు.

సికింద్రాబాద్‌లో 45 మంది, ఆ తర్వాత మెదక్‌లో 44, చేవెళ్లలో 43, పెద్దపల్లిలో 42 మంది బరిలో మిగిలారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజక వర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి నాలుగో దశలో భాగంగా రాష్ట్రంలో మే 13న పోలింగ్ జరగనుంది. జూన్ 4న కౌంటింగ్, ...5లో

డబ్బు రాజకీయాలను ఓడించాలి



ఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటాలి

- కమ్యూనిస్టుల పోరాటం వల్లే సంక్షేమ పథకాలు : పుట్టపాక రోడ్ షోలో చెరుపల్లి సీతారాములు
- ప్రజలను ఓట్లు అడిగే హక్కు మాకే ఉంది : ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఈ ఎన్నికల్లో డబ్బు రాజకీయాలను ఓడించి ఉద్యమ పార్టీల నాయకులను గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో సోమవారం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ ప్రచార కార్యక్రమంలో ...13లో

ప్రజల ఓట్లతో గెలిచి 15 ఏండ్లు భోగాలు అనుభవించిన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు. నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం)కు మాత్రమే ఆ హక్కు ఉంది. గత ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు తేవడం, సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయి. అలాంటి వారికి ఈ ప్రాంత ప్రజలు ఎందుకు ఓట్లేయాలి? పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎందుకు జాతీయ హోదా తీసుకురాలేదు? ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..

\- భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్

789 టీఎంసీలకు పోరాటం

- స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్(ఎస్‌వోసీ)లో తెలంగాణ డిమాండ్
- కృష్ణా జలాల వివాదం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా జలాల వివాదంలో వెనక్కి తగ్గకూడదనే వ్యూహంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకుపోతున్నది. రావాల్సిన జలాల్లో ఒక్క టీఎంసీని సైతం వదులుకోరాదని ముఖ్యమంత్రి రేవంత్ సర్కారు భావిస్తున్నది. ఈ మేరకు సాగునీటి శాఖకు ఆదేశాలిచ్చింది. దీంతో సాగునీటిపారుదల ఉన్నతాధికారులు కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్(కేడబ్ల్యూడీటీ-2)లో ...13లో

రిజర్వేషన్లపై ప్రధాని స్పష్టతనివ్వాలి

- కులగణనకు ఎందుకు ఒప్పుకోవడం లేదు : బీజేపీకి 16 బీసీ సంఘాల ప్రశ్న



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో బీసీ/ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లపై స్పష్టమైన విధానం ప్రధానమంత్రితో ప్రకటన చేయించాలని బీజేపీని 16 బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. దేశంలోని బీసీలకు బీజేపీపై అనేక అనుమానాలున్నాయని తెలిపాయి. ఈ ఎన్నికల సందర్భంగా అన్ని రంగాలలో బీసీలకు జనాభా ప్రకారం వాటా ఇస్తామంటూ మోడీ ప్రకటించాలని ...5లో

బీజేపీ-జేడీఎస్ కూటమికి ఎదురు దెబ్బ?

ఇబ్బందికరంగా మారిన ప్రజ్వల్ రేవణ్ణ ఉదంతం



బెంగళూరు : మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనుమడు, హసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల వేళ కర్నాటకలో బీజేపీ-జనతాదళ్ (ఎస్) కూటమి ఇబ్బందికరమైన పరిస్థితుల్లో పడింది. రేవణ్ణపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే సిట్‌ను ఏర్పాటు చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో ఉనికిని చాటుకోవడానికి జేడీఎస్ తంటాలు పడుతోంది. ఈ సమయంలో రేవణ్ణ వివాదంలో చిక్కుకోవడం ఆ పార్టీని కలవరపెడుతోంది. రేవణ్ణ లైంగిక వేధింపులకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే హసన్‌లో వందలాదిగా దర్శనమిస్తున్నాయి. ఈ ఉదంతం పార్టీతో పాటు కూటమి ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇది కూటమికి అవమానకరమేనని రాజకీయ విశ్లేషకుడు సందీప్ శాస్త్రి వ్యాఖ్యానించారు.

కర్నాటకలో ఇప్పటికే తొలి విడత పోలింగ్ ముగిసింది. రెండో విడతలో ఉత్తర కర్నాటక ప్రాంతంలో పోలింగ్ జరగాల్సి ఉంది. అక్కడ జేడీ (ఎస్)కు పెద్దగా బలం లేదు. అయినప్పటికీ సిట్ విచారణలో రేవణ్ణ దోషిగా తేలితే ఆ ప్రభావం కూటమిపై పడే అవకాశం ఉంది. అది మార్ఫింగ్ చేసిన వీడియోయేనని బీజేపీ కొట్టిపారేస్తోంది. రేవణ్ణ వీడియో క్లిప్పులు హసన్‌లో ప్రచారంలో ఉన్నాయని, ఆయన ...13లో

వెయ్యికి పైగా దేవెగౌడ మనవడి రాసలీలల వీడియోలు



నవతెలంగాణ న్యూఢిల్లీ బ్యూరో

మాజీ ప్రధాని దేవెగౌడ మనువడి రాసలీలు దేశ వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతున్నాయి. మాజీ సీఎం కుమార స్వామి సోదరుడి కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించిన పోలీసుల విచారణలో వెయ్యికిపైగా అమ్మాయిలతో శంగారంలో పాల్గొన్న వీడియోలు బయటపడ్డాయి. యువతులను ...13లో

మేమేమన్నా మీ భార్యలమా?

మాకు ఉచిత చీరలు అవసరం లేదు

- ఉద్యోగాలు, నీటి వసతులు కల్పించండి
- గ్రామంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు
- చీరలను వాపస్ చేసిన పాల్ఘర్ గిరిజన మహిళలు
- మహారాష్ట్రలో ప్రభుత్వానికి షాక్



ముంబయి : మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో గల గిరిజన మహిళలు తమ గ్రామంలో కనీస వసతుల కోసం ఉద్యమించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన చీరలను వాపస్ చేశారు. ఊహించని ఈ పరిణామం రాష్ట్ర ప్రభుత్వాన్ని షాక్‌కు గురి చేసింది. సౌకర్యాలు, ఉద్యోగాలు కల్పించటం బంద్‌జేసి ఇలా ఉచిత చీరలు ఇవ్వటమేమిటని సదరు గిరిజన మహిళలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "మాకు ఉద్యోగాలు ఇచ్చి ఉంటే మేమే ఈ చీరలు కొనుక్కునేవాళ్లం. మాకు చీరలు ఇవ్వడానికి మీరెవరు? మేం మీ భార్యలమా మాకు చీరలు అక్కర్లేదు. మాకు పని కావాలి. అని మహారాష్ట్రలోని పాల్ఘర్‌లోని గిరిజన కుగ్రామానికి చెందిన లడ్కుబాయి (52) అన్నారు.

వసంత్‌వాడి గిరిజన గ్రామంలో దాదాపు 250 కుటుంబాలుంటాయి. అయితే, మోడీ సర్కారుకు వ్యతిరేకంగా ఈ గ్రామంలోని వారు, ముఖ్యంగా మహిళలు తిరుగుబాటును చేపట్టారు. 'ఉద్యోగాలు ఇవ్వండి. దాంతో మేము ...13లో

రచయితలపై మతోన్మాదుల దాడి అమానుషం

- దాడికి పాల్పడిన ఏబీవీపీ మూకలపై చర్య తీసుకోవాలి : ప్రజాసంఘాల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమూహ రచయితల సదస్సుపై మతోన్మాదుల దాడి హేయమైన చర్య అనీ, ఈ ఘటనకు పాల్పడ్డ ఏబీవీపీ మూకలపై చట్టపర చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి స్కైలాబ్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, ఎ వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు సోమవారం వేర్వేరుగా ప్రకటన విడుదల చేశారు. దేశంలో ఫాసిస్టు మూకల దౌర్జన్యాలకు ప్రతిరూపమే ఈ ఘటన అని పేర్కొన్నారు. లౌకిక, ప్రజాస్వామిక విలువలను కాపాడాలని రచయితలు భావిస్తున్నారనీ, ఆ స్వేచ్ఛ వారికున్నదని తెలిపారు. రచయితలంతా సమూహంగా ఏర్పడి నిర్వహిస్తున్న సదస్సుపై అప్రజాస్వామిక దాడికి పాల్పడటం దుర్మార్గమని పేర్కొన్నారు. వారిపై భౌతిక దాడులకు పాల్పడటం, బ్యానర్లను చించివేయటం దుర్మార్గమని తెలిపారు. గతంలో గోవింద్ పన్సారే, నరేంద్ర దబోల్కర్, కల్‌బుర్గీ, గౌరీ లంకేష్ లాంటి మేధావులను ఫాసిస్టు మూకలు పొట్టనబెట్టుకున్నాయని గుర్తు చేశారు. బీజేపీ పాలనలో భావ ప్రకటన స్వేచ్ఛపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛగా సభలు నిర్వహించుకుని తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కును మతోన్మాదులు హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదనీ, ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఈ దాడులను ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అండతోనే ఫాసిస్టు మూకలు రెచ్చిపోతున్నాయని తెలిపారు. వీటి పట్ల కఠినంగా వ్యవహరించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యల తీసుకోవాలని కోరారు.

పీవోడబ్ల్యూ ఖండన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమూహ సదస్సుపై ఫాసిస్టు మూకల దాడి అమానుషమని ప్రగతి శీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి ఝాన్సీ, అందె మంగ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

పోలీసు కేసును సవాల్ చేసిన మాధవీలత

నవతెలంగాణ - హైదరాబాద్

తనపై తప్పుడు అభియోగాలపై హైదరాబాద్‌లోని బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేయాలంటూ హైదరాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కె.మాధవీలత హైకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థిగా మాధవీలతను ప్రకటించాక రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తున్నారనీ, ఈనెల 17న శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా ఒక మత మందిరంపై బాణం గురిపెట్టి రెచ్చ గొట్టేలా వ్యవహరించారంటూ నగరానికి చెందిన షేక్ ఇమ్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.బేగంపేట పోలీసులు ఈనెల 20న నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారించనుంది.

ఎక్సైజ్ అధికారుల బదిలీలకు ఉత్తర్వులివ్వలేం

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మూడేండ్ల పదవీ కాలం పూర్తి చేసిన ఎక్సైజ్ అధికారులను బదిలీ చేయాలన్న ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల విధులతో సంబంధం లేని వాళ్లను బదిలీ చేయాల్సిన అవసరం లేదని ఈసీ చెప్పిన జవాబును ఆమోదించింది. ఎక్సైజ్ ఆఫీసర్లను బదిలీ చేయకపోతే మద్యం ఏరులైపారే అవకాశం ఉందంటూ స్థానిక తిరుమలగిరికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి బొందిలి నాగాధర్ సింగ్ పిల్ దాఖలు చేశారు. దీన్ని డిస్మిస్ చేస్తూ చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్ కుమార్‌లతో కూడిన డివిజన్ సోమవారం తీర్పు చెప్పింది. ఈ సందర్భంగా ఎన్నికల్లో మద్య నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఈసీని ఆదేశించింది.

తీర్పు వాయిదా

తనను అన్యాయంగా రెండున్నర ఏండ్లకుపైగా సుమారు 32 నెలలుగా జైల్లో పెట్టడం చట్ట వ్యతిరేకమనీ, రాజ్యాంగ ఉల్లంఘన అని పేర్కొంటూ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్‌యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. ఆయన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ కె లక్ష్మణ్ విచారణను పూర్తి చేశారు. ఇరపక్షాల వాదనలు పూర్తి కావడంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.

తేది.16.04.2024నాటి అమ్మకపు ప్రకటన యొక్క లాట్-1కు సవరణ
మెసర్స్ జివికె ఇండస్ట్రీస్ లిమిటెడ్ (జివికెఐఎల్) (లిక్విడేషన్ లో)
రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.10, పైగా కాలనీ, ఫేజ్-1, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003.

LOT-I	వివరాలు	పొడిగించిన టైమ్‌లైన్స్	
		నుండి	వరకు
ప్లాంట్ & మెషినరీ మరియు పవర్ ప్లాంట్ బిల్డింగ్స్: ప్రధానంగా జెగురుపాడు, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్దగల 1) 146.85 ఎండబ్ల్యు అల్‌స్టోమ్ (జిటి13ఇ2 డ్యుయల్ ఫ్యూయల్) గ్యాస్ టర్బైన్; 2) 80ఎండబ్ల్యు అల్‌స్టోమ్ (ఎస్‌టి33ఏ ట్రిపుల్ ప్రెషర్) స్టీమ్ టర్బైన్ మరియు 3) 220మెగావాట్ కెపాసిటీ కలిగిన ఫేజ్ 2 గ్యాస్ బేస్ పవర్ ప్లాంట్ యొక్క బిల్డింగ్ & ఇతర ఇక్విప్‌మెంట్, ఎలక్ట్రికల్, ఫిట్టింగ్స్, ఇన్వెంటరీ, స్టోర్స్, ఫర్నిచర్ & ఫిక్చరు కలిగిన ప్లాంట్ & మెషినరీ మొత్తం.	ఇఓఐ& ఈఎండి దాఖలుకు చివరి తేది	30.04.2024	10.05.2024
	ఇ-వేలం తేది& సమయం	15.05.2024	25.05.2024 (ఉ.10.00గం.ల నుండి సా.4.00గం.ల వరకు) 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో రా॥ 7.00గం.ల వరకు.

తేది.16.04.2024 నాటి అమ్మకపు ప్రకటనలోని అన్ని ఇతర నియమ నిబంధనల్లో మార్పు లేదు.

సం/- సిపి. సాయి రమేష్ కనపర్తి, లిక్విడేటర్
IBBI Reg No.: IBBI/IPA-001/IP-P00910/2017-2018/11510)
(అసైన్‌మెంట్ కొరకు ఆథరైజేషన్ 07-12-2024 వరకు చెల్లుబాటు)
సంప్రదించు చిరునామా: ఫ్లాట్ 6-బి, రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. సెల్: 9849039674

తేది: 30-04-2024
ప్రదేశం: హైదరాబాద్

SPANDANA SPHOORTY FINANCIAL LIMITED
(CIN: L65929TG2003PLC040648)
Regd. Office:- Galaxy, Wing B, 16th Floor, Plot No.1, Sy No 83/1, Hyderabad Knowledge City, TSIIC, Raidurg Panmaktha, Hyderabad-500081, Telangana, India.
Phone No.: 040-48126666, Website: www.spandanasphoorty.com

31, మార్చి,2024తో ముగిసిన త్రైమాసికం మరియు వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూపాయలు కోట్లలో ఒకవేళ పేర్కొనకపోయినట్లయితే)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం		ముగిసిన వార్షికం	
		31 మార్చి,2024 ఆడిట్‌చేసినవి	31 మార్చి,2023 ఆడిట్‌చేసినవి	31 మార్చి,2024 ఆడిట్‌చేసినవి	31 మార్చి,2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	675.80	498.13	2,423.71	1,400.75
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల ముందు)	172.17	138.56	670.57	17.82
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	172.17	138.56	670.57	17.82
4	పన్ను తరువాత కాల్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	128.66	105.55	500.72	12.39
5	(కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	133.73	131.54	505.13	(28.07)
6	ఈక్విటీ వాటా మూలధనం	71.30	70.98	71.30	70.98
7	రిజర్వులు (గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)			3,573.30	3,028.04
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)- (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)				
	బేసిక్ (రూ.)	18.06	14.87	70.42	1.74
	డైల్యూటెడ్ (రూ.)	17.71	14.83	69.38	1.74

గమనిక: 1. పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29,ఏప్రిల్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. సదరు సంవత్సరంలో కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక నివేదికలు రెండింటిపై మార్పులేని అభిప్రాయాన్ని చట్టబద్ధ ఆడిటర్లు వ్యక్తం చేశారు.
2. కీ స్టాండ్‌అలోన్ ఆర్థిక సమాచారం. (రూ. కోట్లల్లో ఒకవేళ పేర్కొనక పోయినట్లయితే)

వివరాలు	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం	
	31 మార్చి,2024 ఆడిట్‌చేసినవి	31 మార్చి,2023 ఆడిట్‌చేసినవి	31 మార్చి,2024 ఆడిట్‌చేసినవి	31 మార్చి,2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	637.41	475.34	2,299.76	1,328.66
పన్నుకు ముందు లాభం	163.55	153.43	626.02	18.25
పన్ను తరువాత నికర లాభం	122.20	116.21	467.88	12.34

3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్‌డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్స్: www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా: www.spandanaspoorty.com పై అందుబాటులో ఉంటాయి.
4. అవసరమైనచోట పరిగణించుటకు గత సంవత్సరపు/కాలవ్యవధి యొక్క అంకెలు రీగ్రూప్ మరియు/ లేదా రిక్లాసిఫైడ్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
SPANDANA SPHOORTY FINANCIAL LIMITED
సం/-
శలభ్ సక్సేనా
మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
DIN: 08908237

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29,ఏప్రిల్, 2024

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవెల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూ పార్క్, వెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

[illegible]

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవెల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూ పార్క్, వెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ అయ్యారు. దీని తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది. రుణ సదుపాయాన్ని పొందినప్పటికీ రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌ను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్, ఛార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుండి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

క్ర.సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల యొక్క పేర్లు	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది
1	1) మలేకా సుల్తానా అలియాస్ మాలికా సుల్తానా, తండ్రి: మొహమ్మద్ మజారుద్దీన్, భర్త: అబ్దుల్ లా బిన్ సలీమ్, వయస్సు:74 ఏండ్లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం.13-5-404(బి), రామయ్యవాడి, హైదరాబాద్-50001, చిరునామా-2: ఇంటి నెం.13-5-404& 405, కార్వాన్ ఏరియా, తాల్లగడ్డ, మిని మార్ట్ సూపర్ మార్కెట్ దగ్గర, హైదరాబాద్-500067. బి/కు: మిని మార్ట్ సూపర్ మార్కెట్, నెం.13--406, తాళ్లగడ్డ, మెహిదీపట్నం రోడ్డు, సనా హోటల్ దగ్గర, హైదరాబాద్. 2) అజీజ్ బిన్ అబ్దుల్లా బా మక్బూస్ అలీ దియాని అలియాస్ అజీజ్ బిన్ అబ్దుల్లా, తండ్రి: అబ్దుల్లా బిన్ సలామ్ బా మక్బూస్ అల్ దయాని అలియాస్ అబ్దుల్లా బిన్ సలీమ్, వయస్సు:49 ఏండ్లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం.13-5-404& 405, కార్వాన్ ఏరియా, తాల్లగడ్డ, మిని మార్ట్ సూపర్ మార్కెట్ దగ్గర, హైదరాబాద్-500067. 3) అబ్దుల్ వకీల్, తండ్రి: హాజి షరీఫ్ అహ్మద్ అలియాస్ షరీఫ్ అహ్మద్, వయస్సు:48 ఏండ్లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం.16-3-237, అబ్దార్ ఖానా, గ్రౌండ్ ఫ్లోర్, చంచల్‌గూడ, హైదరాబాద్-500024, చిరునామా-2: ఇంటి నెం.16-3-241, చంచల్‌గూడ, హైదరాబాద్-500024, బి/కు: "తవక్కల్ ఎంటర్‌ప్రైజెస్" యొక్క యజమాని, 16-3-237, అబ్దార్ ఖాన్, చంచల్‌గూడ, హైదరాబాద్. 4) ఫయాజ్ ఖాన్, తండ్రి: ఇక్బాల్ ఖాన్, వయస్సు: 38 ఏండ్లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇంటి నెం.13-5-393/2, తాల్లగడ్డ, హుమాయూన్ నగర్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500028. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధమైన వారసులు	16-05-2017 రుణం మొత్తం రూ. 22,00,000/-	23-02-2024 బకాయి ఉన్న మొత్తం రూ. 87,53,446/-

బిఎస్ఆర్‌బిజిటిఎఫ్1411290002: స్థిరాస్తి యొక్క వివరాలు: షెడ్యూల్-ఎ: ఆస్తికి సంబంధించి మున్సిపల్ నెం.13-5-404 మరియు 405, విస్తీర్ణం 168.4చ.గ. లేదా 140.47చ.మీ. తాలీమ్ అమ్లాపూర్, కర్వాన్‌సాహు, హైదరాబాద్ మరియు హద్దులు: తూర్పు: వీధి, పడమర: ఇంటి నెం.13-5-406, ఉత్తరం: పొరుగువారి నివాసం, దక్షిణం: రోడ్డు. బిఎస్ఆర్‌బిజిటిఎఫ్1411290002: స్థిరాస్తి యొక్క వివరాలు: షెడ్యూల్-బి: ఆస్తికి సంబంధించి మున్సిపల్ నెం.13-5-406, విస్తీర్ణం 157 చ.గ. లేదా 131.26 చ.మీ. తాలీమ్ అమ్లాపూర్, కర్వాన్‌సాహు, హైదరాబాద్ మరియు హద్దులు: తూర్పు: ఇంటి నెం.13-5-404 నుండి 405, పడమర: రోడ్డు, ఉత్తరం: ఇంటి నెం.13-5-403, దక్షిణం: రోడ్డు.

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (ఎక్కడైతే వర్తింపదగినట్లయితే) తెలియజేయునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వర్తింపదగిన ఛార్జీలతో కలుపుకొని నోటీసు ప్రచురణ తేదీ నుండి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బకాయిలను రాబట్టుకునేందుకు రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి యొక్క సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు చేపట్టబడునని తెలియజేయనైనది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, రుణగ్రహీత ఎవ్వరూ కూడా ఆతడి యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అనగా నోటీసులో పేర్కొనబడినవి విక్రయం ద్వారా బదలాయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించకూడదు, ఎలాంటి చర్యలు చేపట్టాలని భావించినా కచ్చితంగా సెక్యూర్డ్ క్రెడిటార్ నుండి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

తేది:29-04-2024, ప్రదేశం: చంచల్‌గూడ — సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

This advertisement is for information purposes only and does not constitute an offer or an invitation or a recommendation to purchase, to hold or sell securities. This is not an announcement for the offer document. All capitalized terms used herein and not defined herein shall have the meaning assigned to them in the Letter of offer dated March 13, 2024 the "Letter of Offer" or ("LOF") filed with the BSE Limited ("BSE") and the Securities and Exchange Board of India ("SEBI").

ARUNJYOTI BIO VENTURES LIMITED
(Corporate Identification Number: L01400TG1986PLC062463)

Our Company was Incorporated as Century 21st Portfolio Limited ("Company") as a public limited company under the Companies Act, 1956 vide Certificate of Incorporation dated February 27, 1986 with Registrar of Companies ("RoC") Delhi & Haryana, New Delhi bearing registration number 23476 of 1985-86 and received a Certificate for Commencement of Business on March 17, 1986 by RoC Delhi & Haryana. Thereafter, our Company's place of Registered Office was changed from Delhi to Andhra Pradesh on December 13,2008 which was certified by RoC Andhra Pradesh on January 15, 2009 and was shifted to 8-2-682/3/A&B, Suite No.404, Mayfair Gardens, Road No.12, Banjara Hills, Hyderabad, Andhra Pradesh - 500034.". Subsequently, the name of the Company was changed from 'Century 21st Portfolio Limited to 'Arunjyoti Bio Ventures Limited 'vide certificate dated January 12, 2015, issued by Registrar of Companies, Hyderabad, Telangana upon grant of fresh Certificate bearing Corporate Identification Number 'L01400TG1986PLC062463'.The registered office of the Company was changed from 8-2-682/3/A&B, Suite No.404, Mayfair Gardens, Road No.12, Banjara Hills, Hyderabad, Andhra Pradesh-500034 to Plot No. 45, P & T Colony, Karkhana, Secunderabad-500009, Telangana, India with effect from May 26,2014. Subsequently, the registered office of our Company was changed to Door No.1-98/1/JSIC/6F/604-B6th Floor, Jain Sadhguru Capital Park, Beside Image Gardens, Madhapur, Shaikpet, Hyderabad – 500081 Telangana, India with effect from March 21, 2023. For further information, please refert the chapter "General Information" on page 38 of the Letter of Offer.

Registered Office: Door No.1-98/1/JSIC/6F/604-B6th Floor, Jain Sadhguru Capital Park, Beside Image Gardens, Madhapur, Shaikpet, Hyderabad– 500081 Telangana, India;
Contact Number: + 91 40-66684220, Facsimile: +91: NA, E-mail Address: cenport@gmail.com;
Website: https://www.abvl.co.in/;
Contact Person: Swati Jain, Company Secretary and Compliance Officer

PROMOTERS OF OUR COMPANY: PABBATHI BADARI NARAYANA MURTHY, P S R MAHALAKSHMI PRASANNA AND DATHVIK PABBATHI

BASIS OF ALLOTMENT

THE ISSUE

ISSUE OF UPTO 1,65,67,200 FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE ₹ 10 EACH ("RIGHTS EQUITY SHARES") OF OUR COMPANY FOR CASH AT A PRICE OF ₹ 20/- PER RIGHTS EQUITY SHARE (INCLUDING A PREMIUM OF ₹ 10/- PER RIGHTS EQUITY SHARE) AGGREGATING UPTO ₹ 3313.44 LAKHS ON A RIGHTS BASIS TO THE EXISTING EQUITY SHAREHOLDERS OF OUR COMPANY IN THE RATIO OF 8 RIGHTS EQUITY SHARES FOR EVERY 1 FULLY PAID-UP EQUITY SHARE HELD BY THE EXISTING EQUITY SHAREHOLDERS ON THE RECORD DATE THAT IS MARCH 12, 2024. PLEASE REFER TO THE CHAPTER TITLED "TERMS OF THE ISSUE" ON PAGE 135 OF THE LETTER OF OFFER.

Assuming full subscription. Subject to finalisation of the Basis of Allotment

BASIS OF ALLOTMENT

The Board of Directors of our Company thanks all Investors for their response to the Issue, which-opened for subscription on Tuesday, March 26, 2024, and closed on Friday, April 12, 2024, and the last date for On Market Renunciation of Rights Entitlements was Tuesday, April 02, 2024. Out of the total 1005 Applications for 2,62,27,953 Rights Equity Shares, 581 Applications for 2,63,741 Rights Equity Shares were rejected due to technical reasons as disclosed in the Letter of Offer. The total number of valid Applications received was 424 for 2,59,64,212 Rights Equity Shares, which was 156.721% of the number of Rights Equity Shares Allotted under the Issue. In accordance with the Letter of Offer and the Basis of Allotment submitted to BSE Limited on April 18, 2024 and finalized in consultation with BSE Limited ("BSE"). the Designated Stock Exchange, the Lead Manager to the Issue and the Registrar to the issue on April 19, 2024. The Rights Issue Committee of the Company, pursuant to the delegation of authority to the Rights issue Committee by the Board of Directors at their meeting held on April 20, 2024, have, approved the allotment of 1,65,67,200 Rights Equity Shares to the successful Applicants. In the Issue, no Rights Equity Shares have been kept in abeyance. All valid Applications after the rejection of bids received from non-Eligible Shareholders and technical rejections have been considered for Allotment.

1. The breakup of valid applications received (after the rejection of bids received from non-Eligible Shareholders technical rejections) is given below:

Category	No. Of applications received	No. Of Rights Equity shares accepted and allotted against Entitlements(A)	No. Of Rights Equity shares accepted and allotted against Additional Rights Equity shares applied (B)	Total Rights Equity shares accepted and allotted (A+B)
Shareholders	338	1,25,27,043	39,15,899	1,64,42,942
Renounces	86	1,24,258	0	1,24,258
Total	**424**	**1,26,51,301**	**39,15,899**	**1,65,67,200**

2. Information regarding total applications received (valid):

Category	Applications Received		Equity shares applied for			Equity Shares allotted		
	Number	%	Number	Value (in ₹)	%	Number	Value (in ₹)	%
Shareholders	338	79.72	2,55,95,029	51,19,00,580	98.58	1,64,42,942	32,88,58,840	99.25
Renounces	86	20.28	3,69,183	73,83,660	1.42	1,24,258	24,85,160	0.75
Total	**424**	**100.00**	**2,59,64,212**	**51,92,84,240**	**100.00**	**1,65,67,200**	**33,13,44,000**	**100.00**

Information for Allotment/refund/rejected cases: The dispatch of Allotment Advice cum Unblocked Amount intimation to the investors, as applicable, has been completed on April 22, 2024, The Instructions for unblocking funds in case of ASBA Applications were issued to SCSBs on April 20, 2024. The listing application was executed with BSE Limited ("BSE") (referred to as "Stock Exchange") on April 21, 2024, The credit of Rights Equity Shares to the respective demat accounts of the Allottees in respect of Allotment in dematerialised form has been completed on April 25, 2024. For further details, see "Terms of the Issue - Allotment Advice or Refund/ Unblocking of ASBA Accounts" on page 160 of the Letter of Offer. The company has received the trading approval from BSE on April 26, 2024 and the trading commenced on April 29, 2024. Further, in accordance with the SEBI master circular bearing reference SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/00094 dated June 21, 2023, the request for extinguishment of Rights Entitlements has been sent to CDSL & NSDL on April 23, 2024.

INVESTORS MAY PLEASE NOTE THAT THE EQUITY SHARES CAN BE TRADED ON THE STOCK EXCHANGE ONLY IN DEMATERIALIZED FORM.

DISCLAIMER CLAUSE OF SEBI: The Letter of Offer will not be filed with SEBI in terms of SEBI ICDR Regulations as the size of issue is below ₹ 5000.00 lakhs. However, the Letter of Offer will be filed with SEBI for information and dissemination. For further information refer the heading "Other Regulatory and Statutory Disclosures - Disclaimer Clause of SEBI" on page 130 of the Letter of Offer.

DISCLAIMER CLAUSE OF BSE: It is to be distinctly understood that the permission given by BSE Limited should not for any reason be deemed or construed that this letter of offer has been cleared or approved by the Exchange. Every person who desires to apply for or otherwise acquires any securities of this Company may do so pursuant to independent inquiry, investigation and analysis and shall not have any claim against the Exchange whatsoever by reason of any loss which may be suffered by such person consequent to or in connection with such subscription/acquisition whether by reason of anything stated or omitted to be stated herein or for any other reason whatsoever. The investors are advised to refer to the Letter of Offer for the full text of disclaimer clause of the BSE under the heading the "Other Regulatory and Statutory Disclosures - Disclaimer Clause of BSE" beginning on page 131 of the Letter of Offer.

Unless otherwise specified, all capitalised terms used herein shall have the same meaning ascribed to such terms in the Letter of Offer.

THE LEVEL OF SUBSCRIPTION SHOULD NOT BE TAKEN TO BE INDICATIVE OF EITHER THE MARKET PRICE OF THE EQUITY SHARES OR THE COMPANY'S BUSINESS PROSPECTUS.

LEAD MANAGER TO THE ISSUE	REGISTRAR TO THE ISSUE	COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER
BajajCapital **BAJAJ CAPITAL LIMITED** Mezzanine Floor, Bajaj House, 97, Nehru Place, New Delhi-110019, India. **Telephone:** +91 11 - 41693000, **E-mail:** info@bajajacapital.com, **Investor grievance:** info@bajajcapital.com, **Website:** www.bajajcapital.com. **SEBI Registration Number:** INM000010544, **Validity of Registration:** Permanent	**VENTURE CAPITAL AND CORPORATE INVESTMENTS PRIVATE LIMITED** AURUM, 5th Floor, Plot No. 57, Jayabheri Enclave, Phase II, Gachibowli, Hyderabad, Serilingampally, Telangana, India, 500032 **Telephone:** +91 23818475/76, **E-mail:** rights@vccipl.com, **SEBI Registration Number:** INR000001203, **Website:** https://www.vccipl.com/, **Contact Person:** P V Srinivasa Rao, **Validity of Registration:** Permanent	**ARUNJYOTI BIO VENTURES LIMITED** **Swati Jain** **Address:** Door No.1-98/1/JSIC/6F/604-B 6th Floor, Jain Sadhguru Capital Park, Beside Image Gardens, Madhapur, Shaikpet, Hyderabad – 500081 Telangana, India **Telephone:** +91 93938 77777 **E-mail:** cenport@gmail.com

Investors may contact the Registrar to the Issue or our Company Secretary and compliance officer for any pre-Issue or post-Issue related matters. All grievances relating to the ASBA process may be addressed to the Registrar, with a copy to the SCSBs (in case of ASBA process), giving full details such as name, address of the Applicant, contact number(s), e mail address of the sole/ first holder, folio number or demat account number, number of Rights Equity Shares applied for, amount blocked (in case of ASBA process), ASBA Account number and the Designated Branch of the SCSBs where the Application Form or the plain paper application, as the case may be, was submitted by the Investors along with a photocopy of the acknowledgement slip (in case of ASBA process).For details on the ASBA process, see "Terms of the Issue" beginning at page no. 145 of the Letter of Offer.

For **Arunjyoti Bio Ventures Limited**
sd/-
Swati Jain
Company Secretary and Compliance Officer

Date: April 29, 2024
Place: Hyderabad

Disclaimer: *Our Company is proposing, subject to receipt of requisite approvals, market conditions and other considerations, to issue Equity Shares on a rights basis and has filed a Letter of Offer with the Securities and Exchange Board of India and Stock Exchange. The Letter of Offer is available on the website of SEBI at www.sebi.gov.in, website of Stock Exchange where the Equity Shares are listed i.e. BSE at www.bseindia.com and the website of the Lead Manager at www.bajajcapital.com. Investors should note that investment in equity shares involves a high degree of risk and are requested to refer to the Letter of Offer including the section "Risk Factors" beginning on page 20 of the Letter of Offer. This announcement has been prepared for publication in India and may not be released in the United States. This announcement does not constitute an offer of Rights Equity Shares for sale in any jurisdiction, including the United States, and any Rights Equity Shares described in this announcement may not be offered or sold in the United States absent registration under the US Securities Act of 1933, as amended, or an exemption from registration. There will be no public offering of Rights Equity Shares in the United States.*

SAHASRA CROP SCIENCE PVT. LTD.
2-171/1/A, EAST PART SURVEY NO. 247, MANGALPALLY VILLAGE, IBRAHIMPATNAM, Hyderabad, Telangana - 501 510.

NOTIFICATION

In pursuance to the Order No-S 0 2900(E) dated 24-10-2015, and its amendment dated 30-12-2017 issued by Department of Agriculture and Co-operation and Farmers Welfare, Ministry of Agriculture and Farmers Welfare, Govt. of India M/s. **SAHASRA CROP SCIENCE PVT. LTD.** here by Notifies that it intends to sell 100% water soluble NPK Mixture Fertilizers as per specification given below:

1. NPK 24-24-16
2. NPK 19-19-19
3. NPK. 13-40-13
4. NPK 15-8-35
5. NPK 15-5-10
6. NPK 10-5-30

In above all grades the detailed specifications are **1. NPK 24-24-16** (Total Nitrogen-24.00% min, Water soluble P205-24.00% min, Water soluble K20-16.00% min) **2. NPK 19-19-19** (Total Nitrogen-19.0% min, Water soluble Phosphate as P205-19.0% min, Water soluble Potash as K20-19.0% min) **3. NPK 13-40-13** (Total Nitrogen-13.0% min, Water soluble Phosphate as P205-40.0% min, Water soluble Potash as K20-13.0% min) **4. NPK 15-8-35** (Total Nitrogen N-15%, Total Phosphorus P-8%, Total Potassium K-35%) **5. NPK 15-5-10** (Nitrogen -15%, Phosphorus-5%, Potassium-10%) **6. NPK 10-5-30** (Total Nitrogen percent by weight-10.0% min, Water soluble Phosphates as P205-5.0%min, Water soluble Potash as K20- 30.0%min)

We assure that all procedures as laid out in the notification shall be followed and adhered to :

Thanking You,
Yours Truly,
S. Chandra Mohan
Managing Director
SAHASRA CROP SCIENCE PVT. LTD.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
సైనిక్‌పురి బ్రాంచ్
Email id:Sainikpuri.Telangana@bankofindia.co.in Cell: 9000222026

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా దిగువ సంతకందారైన **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి తెలియజేయునది ఏమనగా,సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన రూల్ 8 ద్వారా సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా రుణగ్రహీత మెసర్స్ స్టైల్ మంత్రా బ్రైడల్ స్టూడియోస్, దీనికి ప్రొప్రైటర్‌గా వ్యవహరిస్తున్న **శ్రీమతి జోయితాసేన్ పన్నాల** (రుణగ్రహీతలు) మరియు **శ్రీమతి జోయితాసేన్ పన్నాల భర్త శ్రీ చంద్రశేఖర్ పన్నాల మరియు శ్రీ చంద్రశేఖర్ పన్నాల తండ్రి శ్రీ పి.రామకృష్ణ** (హామీదారులు) తేది : 15-11-2023న జారీ అయిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ.8,29,618.05/-** (ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల,ఆరు వందల పద్దెనిమిది రూపాయలు మరియు ఐదు పైసలు), **11.35 శాతం వడ్డీతోపాటు** (నోటీసు జారీ నుండి కాంట్రాక్చువల్ బకాయిలు),మెసర్స్ స్టైల్ మంత్రా బ్రైడల్ స్టూడియోస్, దీనికి ప్రొప్రైటర్‌గా వ్యవహరిస్తున్న **శ్రీమతి జోయితాశేఖర్ పన్నాల** పేరు మీద 22-06-2021 నుండి ఓవర్ డ్రాఫ్ట్ పరిమితి కొరకు, మంజూరైన సౌకర్యాలకు నెలవారీగా వర్తించే వడ్డీ రేట్‌పై వడ్డీలతోపాటు చెప్పబడిన నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాలి. బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత యాక్ట్‌లోని రూల్ 8తో చదవదగిన ప్రకారం సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని **23, ఏప్రిల్ 2024**న తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. ఒకవేళ లావాదేవీలను [illegible]

స్థిరాస్తి యొక్క వివరణ : [illegible]

తేది: 23-04-2024
ప్రదేశం: హైదరాబాద్
బ్యాంక్ ఆఫ్ ఇండియా,అధీకృత అధికారి
సైనిక్‌పురి బ్రాంచ్.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
సైనిక్‌పురి బ్రాంచ్
Email id:Sainikpuri.Telangana@bankofindia.co.in Cell: 9000222026

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible] **రూ.60,04,017.55/-** [illegible]

స్థిరాస్తి యొక్క వివరణ : [illegible]

తేది: 23-04-2024
ప్రదేశం: హైదరాబాద్
బ్యాంక్ ఆఫ్ ఇండియా,అధీకృత అధికారి,
సైనిక్‌పురి బ్రాంచ్.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

[illegible]

తేది:29-04-2024
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



హస్తిన హాట్ ఫైట్

కేజ్రీవాల్ అరెస్టుతో వేడెక్కిన రాజకీయాలు


- ఆప్, కాంగ్రెస్ మధ్య సీట్ల అవగాహన
- గతానికి భిన్నంగా ఢిల్లీలో ద్విముఖ పోటీ
- బెడిసికొట్టిన బీజేపీ కక్ష సాధింపు చర్యలు
- 2019 ఎన్నికల్లో వచ్చినన్ని సీట్లు అసాధ్యం

నవతెలంగాణ- న్యూఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీ జాతీయ రాజకీయాలకు కేంద్ర బిందువు. జాతీయ పార్టీలతోపాటు స్థానిక ప్రాంతీయ పార్టీలు సైతం ఇక్కడ పట్టు సాధించాయి. అసెంబ్లీతో కూడిన కేంద్ర పాలిత ప్రాంతం ఢిల్లీలో ఏడు లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ ఆరో విడతలో మే 25న ఎన్నికలు జరగనున్నాయి. మద్యం కుంభకోణం ఆరోపణలపై ఆప్ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఇ.డి. అరెస్ట్ చేసి జైలులో పెట్టింది. మోడీ సర్కారు రాజకీయ కక్షతో కేజ్రీవాల్‌ను సరిగా లోక్‌సభ ఎన్నికల ముందు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయించిందని ఆప్‌తో పాటు ఇండియా బ్లాక్ పార్టీలు నిరసన తెలుపుతున్నాయి. కేజ్రీవాల్, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ అక్రమ అరెస్టులకు నిరసనగా ఇటీవల ఇండియా బ్లాక్ పార్టీలు ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ ర్యాలీ నిర్వహించాయి. మరోవైపు ఆప్ ఆందోళనలకు దిగింది. ఈ పరిణామాలతో మే 25న ఎన్నికలున్నప్పటికీ ముందుగానే ఢిల్లీలో రాజకీయ వేడి రాజుకుంది. కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ ఆప్ అభ్యర్థుల గెలుపు కోసం శనివారం ఢిల్లీలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈస్ట్ ఢిల్లీలోని కళ్యాణ్‌పురిలో ఆమె రోడ్‌షో నిర్వహించడంతో ఒక్కసారిగా హస్తినలో ఎన్నికల కాక రెట్టింపైంది. కాగా ఇక్కడ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రజాక్షేత్రంలో లేకుండా ఎన్నికలు జరుగుతున్నాయి. ఆయనను అరెస్టు చేసి జైలులో పెట్టిన తరువాత రాజకీయాలు మలుపు తీసుకున్నాయి. బీజేపీకి ఎదురుగాలి వీస్తోంది. ఇండియా ఫోరంలో భాగంగా కాంగ్రెస్, ఆప్ కలిసి ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయి. బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తోంది. ఇక్కడ ద్విముఖ పోరు నెలకొంది. గత రెండు ఎన్నికల్లో ఏడుకు ఏడు స్థానాలను గెలిచిన బీజేపీ, మూడోసారి కూడా క్లీన్ స్వీప్ చేయడానికి సర్వశక్తులూ ఒడ్డుతుండగగా, మరోవైపు బీజేపీకి అడ్డుకట్ట వేసి ఏడింటిలోనూ విజయకేతనం ఎగురువేయాలని ఇండియా ఫోరం గట్టిగా పయత్నిస్తుంది.

గత ప్రాభవం బీజేపీకి అసాధ్యం

ఢిల్లీలో న్యూఢిల్లీ, తూర్పు ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, ఈశాన్య ఢిల్లీ, చాందినీ చౌక్, దక్షిణ ఢిల్లీ, వాయువ్య ఢిల్లీ లోక్‌సభ నియోజకవర్గాలున్నాయి. 2019 ఎన్నికల్లో మొత్తం ఏడు సీట్లనూ బీజేపీ గెలుచుకుంది. ఆ ఎన్నికల్లో బీజేపీ 56.6 శాతం ఓట్లు సాధించింది. కాంగ్రెస్ పార్టీ 22.5 శాతం, ఆప్ 18.1 శాతం, బీఎస్పీ 1.1 శాతం ఓట్లు పొందాయి. అంతకు ముందు 2014 లోక్‌సభ ఎన్నికలలో కూడా బీజేపీ ఏడు స్థానాలను కైవసం చేసుకుంది. ప్రస్తుత ఎన్నికల్లో ఇండియా ఫోరంగా రంగంలోకి దిగిన ఆప్, కాంగ్రెస్ ప్రజాదరణను చూరగొంటున్నాయి. గత ఫలితాలు రావడం సాధ్యం కాదని సందేహిస్తున్న బీజేపీ ప్రతీకార చర్యలకు పాల్పడింది. సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చేస్తూ అరెస్టు చేసి జైలులో పెట్టిందని అర్థమవుతోంది.



ఆప్, కాంగ్రెస్ అవగాహన

ఈ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్‌తో సీట్ల పంపకం ఒప్పందం చేసుకుంది. ప్రతిపక్ష ఇండియా ఫోరంలో భాగమైన ఈ రెండు పార్టీలు దేశ రాజధానిలో 4:3 సీట్ల షేరింగ్ ఫార్ములాకు అంగీకరించాయి. ఇందులో ఆప్ నాలుగు స్థానాల్లో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టనుంది. న్యూఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ, తూర్పు ఢిల్లీ స్థానాల్లో ఆప్, చాందినీ చౌక్, ఈశాన్య ఢిల్లీ, వాయువ్య ఢిల్లీ స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తున్నాయి. ఆప్ తూర్పు ఢిల్లీకి కుల్దీప్ కుమార్, న్యూఢిల్లీకి సోమనాథ్ భారతి, దక్షిణ ఢిల్లీకి సహిరామ్ పెహల్వాన్, పశ్చి మ ఢిల్లీకి మహాబల్ మిశ్రాను బరిలో దింపింది. కాంగ్రెస్ పార్టీ చాందినీ చౌక్ నుండి జె.పి. అగర్వా ల్, ఈశాన్య ఢిల్లీ నుండి కన్హయ్య కుమార్, వాయు వ్య ఢిల్లీ నుంచి ఉదిత్ రాజ్ పోటీ చేస్తున్నారు.

ఐదుగురు బీజేపీ అభ్యర్థులు ఖరారు

ఢిల్లీలోని మొత్తం ఏడు లోక్‌సభ స్థానాల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేయనుంది. ఐదుగురి పేర్లను ప్రకటించింది. న్యూఢిల్లీ నుంచి బన్సూరి స్వరాజ్, చాందినీ చౌక్ నుంచి ప్రవీణ్ ఖండేల్వాల్, దక్షిణ ఢిల్లీ నుంచి రాంవీర్ సింగ్ బిధూరి, ఈశాన్య ఢిల్లీ నుంచి మనోజ్ తివారీ, పశ్చిమ ఢిల్లీ నుంచి కమల్ జీత్ సెహ్రావత్, తూర్పు ఢిల్లీ నుంచి హర్ష్ మల్హోత్రా, వాయువ్య ఢిల్లీ నుంచి యోగేంద్ర చందోలియాలను బీజేపీ పోటీకి దింపింది. కాగా బీజేపీ పలువురు సిట్టింగ్‌లను తొలగించింది. ఏడుగురు ఎంపిల్లో ఆరుగురుకి టిక్కెట్లు నిరాకరించింది. ఒక్క సిట్టింగ్ ఎంపి మనోజ్ తివారీకి మాత్రమే మరోసారి టికెట్ దక్కింది. తూర్పు ఢిల్లీ ఎంపి గౌతమ్ గంభీర్, నార్త్ వెస్ట్ ఎంపి హన్స్ రాజ్ హన్స్, మాజీ మంత్రి, చాందినీ చౌక్ ఎంపి హర్షవర్ధన్, కేంద్ర మంత్రి, న్యూఢిల్లీ ఎంపి మీనాక్షి లేఖి, వెస్ట్ ఢిల్లీ ఎంపి ప్రవేశ్ సాహిబ్ సింగ్, సౌత్ ఢిల్లీ ఎంపి రమేష్ బిధూరిలకు ఈసారి బీజేపీ టిక్కెట్లు నిరాకరించింది.

ఎల్‌జీ ఆధిపత్యంపైనే...


ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వంపై లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) అజమాయిషీ చెలాయించడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ప్రతి చిన్న అంశంలో ఎల్‌జి జోక్యం సమాఖ్య సూత్రాలకే నష్టం చేస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నిక విషయంలో కూడా ఎల్‌జి జోక్యం చేసుకోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎల్‌జి నామినేట్ చేసిన కౌన్సిలర్స్ ను సుప్రీం తొలగించింది. ఇలా సుప్రీం కోర్టు అక్షింతలు వేసిన ఘటనలు అనేకం ఉన్నా యి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలపై ఎల్‌జికి నిర్ణయాత్మక అధికారం కట్టబెడుతూ కేంద్రం తెచ్చిన వివాదాస్పద చట్టం ఎన్నికల ప్రచారంలో ఇండియా ఫోరంకు అస్త్రంగా మారింది.



ఆరో దశ పోలింగ్‌కు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో ఆరో దశలో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ దశలో బీహార్, హర్యానా, జార్ఖండ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలోని స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలోని మొత్తం 57 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరగబోతుంది. బీహార్ లో 8, హర్యానాలో 10, జార్ఖండ్‌లో4, ఒరిస్సాలో 6, ఉత్తరప్రదేశ్‌లో 14, పశ్చిమ బెంగాల్‌లో 8, ఢిల్లీలో 7 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. దేశంలో మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక, ఏడో దశ ఎన్నికలకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. ఏడో దశలోనూ దేశంలోని 57 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 1న ఈ చివరి దశ ఎన్నికలు జరగనున్నాయి. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. ఇప్పటికే దేశంలో తొలి రెండు దశల్లో ఎన్నికలు ముగిశాయి. తొలి దశలో 102, రెండో దశలో 89 స్థానాలకు పోలింగ్ ముగిసింది.



ప్రజ్వల్ రేవణ్ణపై కఠిన చర్యలు తీసుకోండి

ఐద్వా డిమాండ్

రేవణ్ణ దురాగతాల గురించి బీజేపీకి ముందే తెలుసని విమర్శ

న్యూఢిల్లీ : కర్నాటకలోని హస్సన్ నియోజకవర్గ లోక్‌సభ ఎంపీ, ప్రస్తుత ఎన్నికల్లో జేడీ(ఎస్) అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణ చేసిన దుశ్చర్యలపై ఐద్వా ఆగ్రహం, అసహ్యం వ్యక్తం చేసింది. రెవన్న మాజీ ప్రధానమంత్రి హెచ్‌డి దేవగౌడ మనవడు కాగా, జేడీ(ఎస్) బీజేపీ మిత్రపక్షం. తీవ్రమైన లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న రేవణ్ణపై కర్నాటక ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణ కోసం సిట్ ఏర్పాటు చేసింది. గతంలోనే రేవణ్ణ దుశ్చర్యలు వెలుగులోకి వచ్చాయి. అయితే హైకోర్టు అతనికి ఊరట కలిగించింది. రేవణ్ణ పెన్ డ్రైవ్‌లో అనేక అభ్యంతకర వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తన లైంగిక డిమాండ్లు తీర్చుకోవడానిక ఈ వీడియోలను, ఫోటోలను రేవణ్ణ ఉపయోగించుకునేవాడు. రెవన్న, అతని తండ్రి హెచ్‌డి రెవన్నపై అనేక మంది బాధితుల్లో ఒకరైన ఒక మహిళ చేసిన ఫిర్యాదు ప్రకారం వారు పదేపదే లైంగిక వేధింపులకు పాల్పడే వారు. ఈ మహిళ మరో ఐదుగురు మహిళలతో కలిసి వారి ఇంట్లో పనిమనిషిగా పనిచేసేవారు. ఆమె ఫిర్యాదు ప్రకారం వారంతా లైంగిక వేధింపుల బాధితులే. కర్నాటక ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిసి ఈ నెల 28న ఉదయం ప్రజ్వల రెవన్న దేశం విడిచి జర్మనీ పారిపోయాడు.

కాగా, మరొక దిగ్భ్రాంతికరమైన విషయం ఏమిటంటే రెవన్న చేసే దుశ్చర్యల గురించి బీజేపీ పెద్దలకు ముందే తెలుసు. రేవణ్ణ పెన్‌డ్రైవ్‌లో 3 వేలకు పైగా అభ్యంతరకర వీడియోలు ఉన్నాయని, జేడీ(ఎస్)తో పొత్తు పెట్టుకుంటే బీజేపీకి నష్టమని పార్టీ రాష్ట్ర అధ్యక్షులకు సీనియర్ నాయుకులు దేవరాజ గౌడ డిసెంబరు 23నే లేఖరాసారు. అయినా బిజెపి నాయకులు పెదవి విప్పలేదు. ఇది రేవణ్ణ దుశ్యర్యలకు మద్దతు ఇచ్చేదిగా ఉందని ఐద్వా విమర్శించింది. అలాగే ఇది బీజేపీలోనే లైంగిక నేరస్థులకు పార్టీ ఇచ్చే మద్దతుకు అనుగుణంగా ఉందని ఆరోపించింది. జాతీయ మహిళా కమిషన్ కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఐద్వా ఆవేదన వ్యక్తం చేసింది. ప్రధాన మీడియా కూడా రేవణ్ణ దురాగతాల విషయంలో మౌనంగా ఉంటుందని ఐద్వా తెలిపింది.రెవన్నను వెంటనే స్వదేశానికి తీసుకునిరావాలని, అతనికి, అతని తండ్రికి సాధ్యమైనంత తక్కువ సమయంలో అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఐద్వా డిమాండ్ చేసింది. లైంగిక నేరస్థులకు ప్రధాన పార్టీలు ప్రాధాన్యత ఇవ్వ వద్దని ఐద్వా ఈ సందర్భంగా కోరింది.

జేడీ(ఎస్) నుంచి సస్పెండ్ చేస్తాం : కుమారస్వామి

అనేక మంది మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజ్వల్ రేవణ్ణను జేడీ(ఎస్)ను సస్పెండ్ చేస్తామని ఆ పార్టీ నాయకులు నాయకులు, మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సోమవారం తెలిపారు. 'ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాం. రేపు హుబ్బళ్లిలో జరిగే కోర్ కమిటీ సమావేశంలో సిఫారసు చేయాల్సి ఉంది. అయితే ప్రజ్వల్ ఎంపి కాబట్టి ఇది ఢిల్లీ నుంచి జరగాలి. కాబట్టి ఈ విషయంపై జేడీ(ఎస్) జాతీయ అధ్యక్షులు, మాజీ ప్రధానమంత్రి దేవగౌడకు విజ్ఞప్తి చేశాను' అని చెప్పారు. అయితే ప్రజ్వల్ అఘాత్యాల విషయం తనకు కాని, దేవగౌడకు కాని తెలియదని చెప్పారు. ప్రజ్వల్ ఆచూకీ విషయం తనకు తెలియదని అన్నారు.



ఏఐతో నా మాటలు వక్రీకరిస్తున్నారు

అమిత్ షా, నడ్డా వ్యాఖ్యలను కూడా..
ప్రత్యర్థుల చర్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
ఫేక్ వీడియో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
ఈసీని కోరిన ప్రధాని మోడీ

ముంబయి : కృత్రిమ మేధ(ఏఐ) టెక్నాలజీ సహాయంతో ప్రత్యర్థులు తన మాటలను, అమిత్ షా చేసే వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని ప్రధాని మోడీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని కరాద్‌లో పర్యటించిన ఆయన.. సోషల్ మీడియా, టెక్నాలజీ దుర్వినియోగంపై ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఎదుర్కోలేని రాజకీయ ప్రత్యర్థులు ఇప్పుడు టెక్నాలజీని దుర్వినియోగం చేసి సోషల్ మీడియాలో నకిలీ వీడియోలను ప్రచారం చేస్తున్నారని మోడీ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, నకిలీ వీడియోల గురించి అధికారులకు తెలియజేయాలని కోరారు. "సామాజిక వైషమ్యాలు సృష్టించటానికి నా, అమిత్ షా, జె.పి నడ్డా వంటి నాయకుల మాటలనును వక్రీకరించటానికి ప్రత్యర్థులు ఏఐను ఉపయోగిస్తున్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని ఇంతమంది నా వాయిస్‌లో ఫేక్ వీడియోలు తీస్తున్నారు. దీనితో ప్రమాదం ఏర్పడుతున్నది. ఏదైనా ఫేక్ వీడియో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి" అని మోడీ ప్రజలను కోరారు. "వచ్చే నెలలో పెద్ద ఘటనను సృష్టించే యోచన ఉన్నదన్నారు. " ఇలాంటి ఫేక్ వీడియోల నుంచి సమాజాన్ని రక్షించటం మన బాధ్యత. ఇలాంటి ఫేక్ వీడియోల వెనుక ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీని నేను కోరుతున్నాను" అని ఆయన అన్నారు. 40 ఏండ్లుగా 'వన్ ర్యాంక్-వన్ పెన్షన్ పథకం అందకుండా ఉన్న సైనికుల కుటుంబాలను కాంగ్రెస్ వంచించిందని మోడీ తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులకు రిజర్వేషన్లు లభిస్తుండగా, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాశ్మీర్‌లో కాంగ్రెస్ దళితులకు కోటా రాకుండా చేసిందన్నారు. తాను జీవించి ఉన్నంత వరకు రాజ్యాంగం, మత ఆధారిత రిజర్వేషన్ల మార్పును అనుమతించబోనని మోడీ చెప్పారు.





ఈడీకి సహకరించకపోవడమే అరెస్టుకు కారణం కాదు

సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ వాదనలు

న్యూఢిల్లీ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సహకరించకపోవడమే తన అరెస్టుకు కారణం కాదని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తరపు న్యాయవాది సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. లిక్కర్ పాలసీ కేసులో తన అరెస్టుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో సోమవారం వాదనలు జరిగాయి. "ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రకటించిన తర్వాత కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. ఆయన అరెస్టుకు కారణం ఏమిటి? ఆయన కరడుగట్టిన నేరస్తుడా లేక ఉగ్రవాదా? పారిపోయేవాడా? లేదా దోషి అయిన ముఖ్యమంత్రిని ఇన్నాళ్లూ స్వేచ్ఛగా తిరిగేందుకు వదిలేశారా?" అని కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ కేసులో బెయిల్ కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారా? అని సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అక్రమమని, అందుకే తాము ఎలాంటి పిటిషన్లు వేయలేదని సింఘ్వీ చెప్పారు. సమన్లు ఇచ్చినా హాజరుకాకుండా ఉండే హక్కు కేజ్రీవాల్‌కు ఉందని, ఆ కారణంతో అరెస్టు చేయడం సరికాదని తెలిపారు. ఆయన అరెస్టుకు వేరే కారణాలున్నాయని పేర్కొన్నారు. వాదనల అనంతరం తదుపరి విచారణను ధర్మాసనం మంగళవారానికి వాయిదా వేసింది.

కేజ్రీవాల్‌ను కలిసిన ఆయన భార్య సునీత

కేజ్రీవాల్‌ను కలిసేందుకు ఆయన భార్య సునీతను అనుమతించడం లేదని ఆప్ సోమవారం ఉదయం విమర్శించింది. అనంతరం జైలు అధికారులు అనుమతించడంతో సోమవారం మధ్యాహ్నం ఆమె తీహార్ జైలులో కేజ్రీవాల్‌ను కలిశారు.అనంతరం రాష్ట్ర మంత్రి అతిషి మీడియాతో మాట్లాడుతూ 'పనులు ఎలా జరుగుతున్నాయి? పిల్లలకు పుస్తకాలు అందుతున్నాయా? మొహల్లా క్లినిక్‌లలో మందులు సరిపడా ఉన్నాయా?' అని కేజ్రీవాల్ ప్రశ్నించారని చెప్పారు. తాను కచ్చితంగా బయటకు వస్తానని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని ప్రజలకు చెప్పాలని సీఎం కోరారని తెలిపారు.

ఎంత ఘాటు ప్రేమయో..!

నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో దేశంలో ఎక్కడ చూసినా అవినీతి విలయతాండవం చేస్తోంది. అవినీతి మరక అంటని స్వచ్ఛమైన పాలనను అందిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాషాయ ప్రభుత్వం అవినీతిపరులకు పెద్ద పీట వేస్తోంది. దేశ సంపదను విచ్చలవిడిగా దోచుకునేందుకు వారికి దారులు చూపుతోంది. అవినీతి రహిత పార్టీగా ముద్ర వేయించుకునేందుకు బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అది ఇప్పటికే కుంభకోణాల ఊబిలో పూర్తిగా కూరుకుపోయింది.యడ్యూరప్ప మొదలు బీజేపీ సీఎంలు అందరూ అవినీతి మరక అంటిన వారే.

అవినీతిపరులకు అందలం
విచారణలు, చర్యల ఊసే ఉండదు

పారిపోతుంటే చూస్తుంటారు... స్వదేశానికి రప్పించరు

దోపిడీదారులకు స్వాగతం
బాండ్ల పథకమే అతి పెద్ద స్కామ్ అన్న మేధావులు

చెప్పిందేమిటి?

న్యూఢిల్లీ : అవినీతిని అంతం చేస్తానని 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ హామీ ఇచ్చింది. నల్లధనాన్ని వెలికితీస్తానని బీరాలు పలికింది. స్విస్ బ్యాంకులో కుబేరులు దాచుకున్న సొమ్మును బయటికి తీసుకొస్తానని, ఆ డబ్బును భారతీయులందరికీ పంచుతానని చెప్పింది. ప్రతి భారతీయుడి బ్యాంక్ ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు జమ చేస్తానని ఆశ పెట్టింది. అయితే వీటిలో ఏ ఒక్క హామీనీ బీజేపీ నెరవేర్చలేకపోయింది.

'40శాతం ప్రభుత్వం'

బీజేపీ అధికారంలోకి వచ్చిన అన్ని రాష్ట్రాలలోనూ అవినీతి హద్దులు దాటింది. కర్నాటకలో '40% బీజేపీ ప్రభుత్వం'పై కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టర్ల సంఘం నేతలే స్వయంగా బీజేపీ సర్కారుపై అవినీతి ఆరోపణలు చేశారు. తన మరణానికి ప్రభుత్వమే కారణమని లేఖ రాసి ఓ కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. అవినీతి ఆరోపణల కారణంగా అప్రదిష్టపాలైన బీజేపీ శాసనసభ ఎన్నికల్లో పరాజయాన్ని చవిచూసిన విషయం విదితమే.

బ్యాంకులకు టోకరా... విదేశాలకు పలాయనం

విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ, మెహుల్ చోక్సీతో పాటు 46 మంది పెద్దలు బ్యాంకులను మోసం చేసి ప్రజాధనంతో విదేశాలకు పలాయనం చిత్తగించారు. వీరిలో ఏ ఒక్క సంపన్నుడు కూడా ఇప్పటి వరకూ విచారణను ఎదుర్కోలేదు. ఏ ఒక్కరినీ నేటి వరకూ అరెస్టు చేసి స్వదేశానికి తీసుకురాలేదు. స్విస్ బ్యాంక్‌లో డబ్బు దాచుకున్న బడా బాబుల విషయాన్ని అలా ఉంచితే ఎన్నికల బాండ్ల కొనుగోలు ద్వారా రాజకీయ పార్టీలకు విరాళాలు అందించిన వారి జాబితాను ఎస్‌బీఐ బయటపెట్టకుండా చివరి వరకూ బీజేపీ ప్రయత్నించింది. అందుకోసం తన అధికారాన్ని ఉపయోగించింది.

నోట్ల రద్దుతో ఇక్కట్లు

పెద్ద నోట్ల రద్దు కారణంగా సామాన్య ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో మనందరికీ తెలిసిందే. చిరు వ్యాపారులు వీధులపాలయ్యారు. ఇంత చేసినా ఒక్క రూపాయి నల్లధనాన్ని కూడా ప్రభుత్వం వెలుగులోకి తేలేకపోయింది. కరెన్సీ నోట్ల మార్పిడి కోసం బ్యాంకుల ముందు బారులు తీరిన 170 మంది వృద్ధులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైపోయారు.


వారిపై చర్యలేవి?

పలువురు భారతీయులు సహా అనేక మంది అంతర్జాతీయ నేరగాళ్ల జాబితాను పనామా పత్రాలు బహిర్గతం చేసినప్పటికీ ఒక్కరిపై కూడా చర్య తీసుకున్న పాపాన పోలేదు. రఫేల్, 2జీ, బొగ్గు, వ్యాపమ్, కృష్ణ-గోదావరి బేసిన్, బిట్‌కాయిన్ సహా వేల కోట్ల రూపాయలకు సంబంధించిన అనేక కుంభకోణాలు వెలుగులోకి వచ్చినప్పటికీ ఏ ఒక్క దానిపైన చిత్తశుద్ధితో విచారణ జరిపించలేదు. ఎవరినీ బాధ్యులను చేయలేదు. ఈ ఉదంతాలన్నింటినీ గమనిస్తే భారీ స్థాయిలో అవినీతి రాకెట్ జరిగినట్లు అర్థమవుతుంది.

స్వయం ప్రకటిత చట్టంతో...

గో సంరక్షణ ముసుగులో మోడీ ప్రభుత్వం గొడ్డు మాంసం ఎగుమతులను ప్రోత్సహించింది. మాంసం ఎగుమతిదారుల నుండి ఎన్నికల బాండ్ల రూపంలో కమీషన్లు దుండుకుంది. 'పీఎం కేర్స్' నిధి ద్వారా కూడా మోడీ ప్రభుత్వం పెద్ద ఎత్తున చట్టవిరుద్ధంగా సొమ్ము పోగేసుకుంది. అయితే డబ్బు ఎవరు ఇచ్చారు, దానిని ఎలా వినియోగించారు అనే విషయాలను ప్రజలకు బహిర్గతం చేయలేదు. ఎన్నికల బాండ్లు, పీఎం కేర్స్ ఫండ్‌కు సంబంధించిన సమాచారాన్ని బహిర్గతం చేయాల్సిన అవసరం లేదంటూ ప్రభుత్వం ఓ స్వయం ప్రకటిత చట్టాన్ని తీసుకొచ్చింది. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఆదేశాలు జారీ చేసిన తర్వాత అనేక కుంభకోణాలు వెలుగు చూశాయి.

ఎన్‌టీపీసీ, ఎన్‌హెచ్‌పీసీ, హెచ్‌పీసీఎల్ ఇంకా ప్రయివేటీకరించలేదు. ఆ దిశలో వాటి ప్రయాణముంది. అనువాదంలో జరిగిన లోపానికి చింతిస్తున్నాం. - ఎడిటర్



అతి పెద్ద స్కామ్ అదే

వీటన్నింటి కంటే దారుణమైన కుంభకోణం ఎన్నికల బాండ్లు. వీటి ద్వారా బీజేపీ పెద్ద ఎత్తున అవినీతి సొమ్మును తన ఖాతాలో వేసుకుంది. 33 కంపెనీలు అందజేసిన విరాళాల ద్వారా మోడీ ప్రభుత్వానికి రూ.1,751 కోట్లు అందాయి. దీనికి ప్రతిఫలంగా మోడీ ప్రభుత్వం ఆయా కంపెనీలకు రూ.2.7 లక్షల కోట్ల విలువైన సర్కారు కాంట్రాక్టులు కట్టబెట్టింది. కాంట్రాక్టులు పొందిన 192 కంపెనీలు బీజేపీ ఖాతాల్లో రూ.551 కోట్ల కమిషన్‌ను జమ చేశాయి. ఈ విరాళాలు, కమిషన్లు అన్నీ ఎన్నికల బాండ్ల రూపంలో ఇచ్చినవే. మరోవైపు ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసి, బీజేపీకి విరాళాలు ముట్టజెప్పని కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. సీబీఐ, ఈడీతో దాడులు చేయించి విచారణ జరిపిస్తామని బెదిరించారు. వీటికి భయపడిపోయిన ఆ కంపెనీలు బాండ్ల రూపంలో బీజేపీకి రూ.2,471 కోట్లు సమర్పించుకున్నాయి. అంతే...విచారణల కథ కంచికి పోయింది.కోవిడ్ వ్యాక్సిన్, కోవిడ్ ట్యాబ్లెట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినందుకు ప్రతిఫలంగా ఔషధ కంపెనీలు వందల కోట్ల రూపాయల విలువైన ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసి బీజేపీ ఖాతాకు చేర్చాయి. అసలు ఎన్నికల బాండ్ల పథకమే అతి పెద్ద కుంభకోణమని మేధావులు వ్యాఖ్యానించారు.

శాతాల శరగోపం

సంపాదకీయం

112 శాతం...109.09 శాతం...105.30 శాతం...100.15 శాతం... ఇవి ఇటీవల విడుదలైన పరీక్షల్లో కార్పొరేట్ కళాశాలలు సాధించిన మార్కుల శాతాలు అనుకుంటే పప్పులో కాలేసినట్టే. అవి త్రిపుర రాష్ట్రంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోల్ అయిన ఓట్ల శాతాలు. ఈ ఓట్ల శాతాలను చూస్తుంటే ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పేరొందిన దేశానికి ఈ ఎన్నికలు ఒక మచ్చగా మిగిలిపోతాయన్న భయం కలుగుతోంది. ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న జుగుప్సాకర పరిణామాల వల్ల కూడా ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం సన్నగిల్లే పరిస్థితి నెలకొంటోంది.

సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి, వారి డమ్మీ అభ్యర్థి నామినేషన్లను ఏ విధంగా డిస్‌క్వాలిఫై చేశారో, అసలు ఒక్కరు కూడా మిగలకుండా అందరు ఇండిపెండెంట్లూ ఎందుకు ఉపసంహరించుకున్నారో అన్న చిదంబర రహస్యమూ తెలియాలి. కొద్దికాలం క్రితమే చండీగఢ్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో కమలనాథుల మోసం సాక్షాత్తూ భారత సర్వోన్నత న్యాయస్థానంలోనే బట్టబయలయ్యింది. దాంతో ఆ మేయర్ ఎన్నికను రద్దుచేసి తిరిగి ఎన్నిక జరపాలని సుప్రీంకోర్టే ఆదేశించింది. 'చార్ సౌ పార్' అంటున్న బీజేపీ సూరత్‌లో ఏ ఎత్తుగడలు వేసిందో మరి!

రెండు విడతలుగా జరిగిన త్రిపుర రాష్ట్రంలో రెండు లోక్ సభ స్థానాలకు, ఒక అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికలలో వంద శాతానిపైగా పోలింగ్ నమోదుకావడం విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, మళ్లీ పోలింగ్ నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. స్వేచ్ఛగా, న్యాయంగా ఈ ఎన్నికలు జరగలేదని సీపీఐ(ఎం) త్రిపుర కార్యదర్శి జితేంద్ర చౌదరి విమర్శించారు. అంబాసోల్ లో 112 శాతం, మజ్లీస్‌పూర్ సెగ్మెంట్‌లో 105.30 శాతం, ఖాయర్‌పూర్‌లో 100.15 శాతం, మోహన్‌పూర్ సెగ్మెంట్‌లో 109.09 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా, సాధారణ పద్ధతిలో జరగలేదని ఫైరికార్డులు రుజువు చేస్తున్నాయి. బూత్‌లను స్వాధీనం చేసుకున్నప్పుడు, వ్యవస్థీకృత పద్ధతిలో పూర్తిగా రిగ్గింగ్ చేసినప్పుడే ఇటువంటి సరిపోలని పోలింగ్ శాతం జరుగుతుందన్న విమర్శలను కేవలం విమర్శలుగానే చూడకూడదు. ఈ అంకెలనీ కూడా స్వయంగా ఎన్నికల సంఘం బయటపెట్టిన వాస్తవాలు. నాగాలాండ్‌లోనైతే ప్రజాప్రతినిధులే ఓటింగుకు దూరంగా ఉన్నారు.

మరోవైపు గుజరాత్ రాష్ట్రం సూరత్ లోక్‌సభా స్థానంలో బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక సైతం



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నది. సాధారణంగా సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలు పెద్ద సంఖ్యలోనే ఏకగ్రీవమవుతుంటాయి. జడ్పీటీసీలు కూడా అత్యల్పమే! అలాంటిది అంతకు పదింతలుండే లోక్‌సభ స్థానంలో ఏకగ్రీవం ఎలా సాధ్యమైందో! ఎన్నికలే జరగకుండా బీజేపీ అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించడం వల్ల తమ ప్రజాస్వామిక హక్కును కోల్పోయిన ఆ నియోజకవర్గ ఓటర్లకు 'ఏకగ్రీవం' వెనకనున్న నిజాలు తెలియాల్సి ఉంది. అలా తెలుసుకోవడం వారి హక్కు కూడా. అదే తరహాలో దేశమంతా కొల్లగొట్టుకోవాలన్నది అధికార బీజేపీ ఆకాంక్ష. ప్రజాస్వామిక దేశంలో ఇది చాలా తీవ్రమైన విషయం!

సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి, వారి డమ్మీ అభ్యర్థి నామినేషన్లను ఏ విధంగా డిస్‌క్వాలిఫై చేశారో, అసలు ఒక్కరు కూడా మిగలకుండా అందరు ఇండిపెండెంట్లూ ఎందుకు ఉపసంహరించుకున్నారో అన్న చిదంబర రహస్యమూ తెలియాలి. కొద్దికాలం క్రితమే చండీగఢ్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో కమలనాథుల మోసం సాక్షాత్తూ భారత సర్వోన్నత న్యాయస్థానంలోనే బట్టబయలయ్యింది. దాంతో ఆ మేయర్ ఎన్నికను రద్దుచేసి తిరిగి ఎన్నిక జరపాలని సుప్రీంకోర్టే ఆదేశించింది. 'చార్ సౌ పార్' అంటున్న బీజేపీ సూరత్‌లో ఏ ఎత్తుగడలు వేసిందో మరి! కాబట్టి అందులో ఉన్నతాధికారుల పాత్ర ఏమిటన్నది వెలికి రావలసివుంది.

రాజకీయ పక్షాల సంకుచిత విధానాల వల్ల భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రస్తుతం బలహీనపడుతున్న మాట వాస్తవం. అయినా భారతీయ ప్రజాస్వామ్యం ఇప్పటికీ ప్రపంచంలోని అనేక దేశాలకు స్ఫూర్తిదాయకమే. అయినా కేవలం ఎన్నికలలో విజయం సాధించడం ద్వారా అధికార పీఠం దక్కించుకుని ప్రత్యర్థులను అణచి అస్మదీయులను అందలం ఎక్కించే మాధ్యమంగా భారతీయ ప్రజాస్వామ్యం మారుతుండడం ఆందోళన కలిగిస్తోంది. జిమ్మిక్కులు, బూటకపు వాగ్దానాలు, భావజాల భావోద్వేగాల వాతావరణంలో ఎన్నికలలో విజయం సాధించడమే అధికార పార్టీ అంతిమ ధ్యేయమైపోయింది. ఫలితంగా ఇప్పుడు అవినీతి, అరాచకం, అక్రమాలు, అబద్ధాలు, నగదు అనే అంశాల ప్రాతిపదికన దేశం "వర్ధిల్లుతోంది". ఈ రుగ్మత దేశ భవితకు అత్యంత ప్రమాదకరం.

లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు తమ ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం కోల్పోవడం బాధాకరం.నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన ప్పటినుంచీ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడం, వాటిని పరివార్ శక్తులతో నింపేయడం జరుగుతోంది. రాజ్యాంగ మౌలికాంశాలైన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, సార్వభౌమత్వం, ఫెడరలిజాన్ని ధ్వంసం చేయడానికి బీజేపీ-ఆరెస్సెస్ నిరంతరాయంగా ప్రయత్నిస్తోంది. ఒకే దేశం- ఒకే ఎన్నిక, అధ్యక్ష తరహా పాలనను తీసుకురావాలనీ చూస్తోంది. ఎన్నికలను ఓ ప్రహసనంగా మార్చడమూ అందులో భాగమే! ఈ కుట్రలను ప్రతిఘటించడం ప్రజల ముందున్న ప్రధాన కర్తవ్యం.

శ్రీశ్రీ రెండక్షరాల శిఖరం
ఈ శతాబ్దపు సాహితీ
వినీలాకాశంలో
నూతన తేజస్సును
ప్రసరించిన
క్రాంతి పుంజం

అలంకారాల,
ఆధిపత్యాల మధ్య
బంధీ అయిన తెలుగు
సరిహద్దుల
చెరసాలను బద్దలు కొట్టి
సామాన్య జన జీవనంలో
"జీవం"గా మార్చాడు

నిజమే నా ఇజం అని
అక్షరమే నా యజమానని

విప్లవ అక్షర క్షిపణి



కామన్ మ్యాన్‌కు
కవిత్వం రాసే హక్కుందని
"కేక" వేసి పెద్ద
గొడవే చేశాడు.

దారి మార్చాడు
"నవ కవిత" కోసం
హైవే వేశాడు
వర్ణనల నుంచి వాస్తవ
కవిత్వం సృష్టించాడు

వినిపిస్తూనే ఉన్నాయి ఇంకా..
మహాప్రస్థానపు మహా
విస్ఫోటనపు
అక్షర రవ్వల శబ్దాలు..!


కనిపిస్తూనే ఉన్నాయి ఇంకా..
అనంతపు అభ్యుదయపు
విప్లవ క్షిపణుల కిరణాలు..!
ఆ ప్రయాణం ఓ
అనితరసాధ్యం
ఆ ప్రభావం ఓ తీరని
దాహం.

(నేడు శ్రీ శ్రీ జయంతి)

- అరుణ్ కుమార్
9394749536

శ్రామికవర్గ చైతన్యానికి ప్రతిరూపం "మేడే"





పాలడుగు భాస్కర్
9490098033

"నేను ఉరి తీయబడినంత మాత్రాన ఈ పోరాట అగ్నిజ్వాల అంతరించదు" అని "ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అంటూ మార్క్స్ ఇచ్చిన నినాదాన్ని ఉరికంబమెక్కిన కార్మిక నాయకుడు అగస్ట్ స్పైస్ పునరుద్ఘాటించాడు. ఆయన మరణం పీడిత, తాడిత జన శంఖారావమై విశ్వవ్యాప్తంగా మార్మోగింది. 'పోరాడితే పోయేదేమీ లేదు..బానిస సంకెళ్ల తప్ప' అన్న కారల్‌మార్క్స్ పోరు నినాదం శ్రామికుల చైతన్యాన్ని రగుల్కొలిపింది. రోజుకి 16 గంటలు, 18 గంటలు పనిచేయలేమనే ఉద్యమానికి ఊపిరులూదింది. అఖరికి పాలకవర్గాల మెడలు వంచేలా చేసింది. శ్రమదోపిడీ, బానిసత్వం, వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేసింది. ఇది పోరాటంగానే కాదు చికాగో అమరవీరుల సంస్మరణ దినంగా మే1 ప్రపంచ చరిత్రకెక్కింది.

ప్రపంచ కార్మికుల ఐక్యతకు స్ఫూర్తినిచ్చే ఈ మహోజ్వలిత పోరాట ఘట్టం. లక్షలాది మంది శ్రామికుల్ని ఒక్కటిగా చేసిన గళం. అవంతరాలు ఎదురైనా పట్టుసడలని ధీరత్వం. ఎనిమిది గంటల పని దినం కోసం ప్రాణత్యాగాలకు వెరవని చైతన్యం. ఎన్ని దశాబ్దాలు, శతా బ్దాలు గడిచినా చెరగనిది అమరుల రక్త తర్పణం. అసలు 1886 మే 1న ఏం జరిగింది? అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ లక్షలాది మంది కార్మికులు సమ్మె చేశారు. ఆ సమ్మె సందర్భంగా మే 3న శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరిపి ఆరుగురు ప్రాణాలను బలిగొన్నారు. ఈ దారుణ హత్యకాండను నిరసిస్తూ మే 4వ తేదీ చికాగో నగరంలోని హే-మార్కెట్ వద్ద పెద్ద సభ జరిపారు. ప్రశాతంగా జరు గుతున్న ఆ సభపై పోలీసులు విరుచుకుపడ్డారు. అందులో పాల్గొన్న వారిపైనా కాల్పులు జరిపారు. ఆ ప్రాంతమంతా రక్తసిక్తమై కార్మికుల హాహాకారాలతో దద్దరిల్లింది. ఒక పోలీసు సార్జెంట్‌ను హత్య చేశారనే నిరాధార అభియోగంతో కార్మిక నాయకులైన ఆగస్ట్ స్పైస్, ఆల్బర్ట్ పార్సన్స్, అడాల్ఫ్ ఫిషర్, జార్జ్

నేడు దేశంలో కార్మికుల దుస్థితి, పాలక వర్గాల నియంతృత్వ పోకడలను గమనిస్తే మళ్ళీ "మేడే" ఆవిర్భావం నాటి నిరంకుశ ధోరణులు పునరావృతమవుతున్నాయా? అంటే అవును అనే సమాధానం వస్తున్నది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నింటినీ కేంద్రంలోని బీజేపీ (మోడీ) సర్కార్ ఈ పదేండ్ల తమ పాలనలో హరించింది. తగుదునమ్మా అంటూ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నది. బూటకపు వాగ్దానాలతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేందుకు నానాతంటాలు పడుతున్నది.

ఎంగెల్‌లను ఆనాటి పాలక వర్గం ఉరితీసింది.

1864లో అవిర్భవించిన ఇంటర్నెషనల్ వర్కింగ్‌మెన్స్ అసోషియేషన్ (ఐడబ్ల్యుఎ) 1890లో మేడే జరపాలని కార్మికవర్గం పిలుపునిచ్చింది. నాటి నుంచి నేటి వరకు మేడే విశ్వవ్యాప్తంగా ఆజేయంగా, అప్రతిహసంగా కొనసాగుతున్నది.భారత దేశంలో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్దిష్ట పనిగంటల కోసం హౌరా రైల్వే వేగన్ వర్క్‌షాపులో 1862లో సమ్మె చేశారు. 'పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పని చేస్తారో మేము కూడా అన్ని గంటలే పని చేస్తామని' డిమాండ్ చేశారు. ఆ తరువాత అది అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మేడేగా నిలిచిపోయింది. ఈ ఉద్యమం ప్రపంచంలోని అన్ని దేశాలకు విస్తరించి చివరకు శ్రామిక విజయానికి చిహ్నంగా రోజుకు 8 గంటల పని చట్టబద్ధం చేయబడింది. అదే మేడేకు అంకురార్పణ. రోజుకి 8 గంటల పని హక్కును కార్మికులు పోరాడి సాధించుకున్న రోజే మేడే.

భారతదేశంలో 1920లో మొదటి ట్రేడ్ యూనియన్ (ఏఐటియుసి) ఏర్పడటంతో కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. ఆ చైతన్య స్ఫూర్తితోనే 'మేడే'ను పాటిస్తు న్నారు. తొలిసారిగా భారత్‌లో 1923 సంవత్సరంలో మే 1వ తేదీ మద్రాసులో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం జరుపుకున్నారు. మద్రాస్ మెరినా బీచ్‌లో కామ్రేడ్ సింగారవేలు ఎర్రజెండాను ఎగరవేశారు. మే 1న కార్మిక దినంగా పరిగణిస్తూ అమెరికాలో మాత్రం మేడేని లాయల్టీడేగా నిర్వహిస్తున్నారు. 1900 నుంచి 1920 వరకు యూరప్ పాలక పెట్టుబడిదారీ దోపిడీని ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే 1న నిరసన ప్రదర్శనలు జరిగేవి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మేడే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు. తరవాత దశకంలో మే 1ని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపే వారు. హిట్లర్ పాలనలో మే1ని జాతీయ కార్మికుల దినోత్సవంగా జరుపుకునే వారు. ఇటలీలో ముసోలిని, స్పెయిన్‌లో జనరల్ ఫ్రాంకోలు మేడే పైన అనేక ఆంక్షలు విధించారు.

నేడు దేశంలో కార్మికుల దుస్థితి, పాలక వర్గాల నియంతృత్వ పోకడలను గమనిస్తే మళ్ళీ "మేడే" ఆవిర్భావం నాటి నిరంకుశ ధోరణులు పునరావృతమవుతున్నాయా? అంటే అవును అనే సమాధానం వస్తున్నది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నింటినీ కేంద్రంలోని బీజేపీ (మోడీ) సర్కార్ ఈ పదేండ్ల తమ పాలనలో హరించింది. తగుదునమ్మా అంటూ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నది. బూటకపు వాగ్దానాలతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేందుకు నానాతంటాలు పడుతున్నది. కేంద్రం 8 గంటల పనిదినాన్ని రద్దుచేసి, 12 గంటలు ప్రవేశపెట్టి యజమానులకు మేలుచేయ జూసింది. పనిభారం, పనిగంటల పెరుగుదల, స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్లకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కార్మిక చట్టాలను సవరించింది. స్వాతంత్రోద్యమ కాలంలోనే కార్మిక వర్గం తెల్ల దొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టి బేరసారల హక్కును, సమ్మె హక్కును, ప్రాతినిధ్యపు హక్కులను నాలుగు లేబర్‌కోడ్స్ పేరుతో రద్దు చేసింది. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడం, విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు దేశ ఆర్థిక వ్యవస్థను అప్పగించడం, కార్మికులు కుక్కిన పేనుల్లా పడుండేలా మోడీ పాలన సాగుతున్నది. దేశ ఆర్థిక సార్వభౌమత్వ పరిరక్షణలో కీలక పాత్ర వహించే ప్రభుత్వ రంగం అంతకంతకు ధ్వంసం చేయబడుతున్నది. విచక్షణా రహితంగా విదేశీ పెట్టుబడులు అనుమతించబడుతున్నాయి.

మతోన్మాద కార్పొరేట్ బీజేపీ విధానాల వల్ల దేశంలో కుల, మత, ప్రాంతీయ వైషమ్యాలు, దురహంకార ధోరణులు పెరుగుతున్నాయి. ఇవి కార్మికవర్గ ఐక్యతకు, విశాల కార్మికోద్యమ ప్రయోజనాలకు అత్యంత ప్రమాదకరంగా మారాయి. కానీ బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం కార్మిక వర్గంలో కుల, మత, విద్వేషాలను, మతోన్మాద, జాతీయోన్మాదాన్ని రెచ్చగొడు తున్నది. ప్రజలు, కార్మికుల మధ్య చీలికలు సృష్టిస్తున్నది.కార్మికులు తమ సమస్యలకు కారణం ప్రభుత్వ విధానాల్లో ఉందని గుర్తించకుండా గందరగోళపర్చి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి పోరాట చైతన్యాన్ని మొద్దు బరిచే ప్రయత్నం చేస్తున్నది. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మికవర్గం సంఘటితం కావడం హిందూత్వ శక్తులకు గిట్టడం లేదు. బీజేపీ దాని అనుబంధ సంఘాలైన ఆర్‌ఎస్ఎస్, భజరంగదళ్, విశ్వహిందూ పరిషత్ లాంటి అభివృద్ధి నిరోధక సంస్థలు, అభ్యుదయ, ప్రగతిశీల శక్తులపై, మైనారిటీ, దళిత, గిరిజన, సామాజిక వర్గాల పైన దాడులు చేసి అనేకమందిని జైళ్లల్లో నిర్బంధించింది. కొందరిని బీజేపీ హతమారుస్తున్నది. లౌకిక, ప్రజాతంత్ర మౌలిక విలువలనే మట్టుపెట్టే కార్యచరణకు ఆరెస్సెస్-బీజేపీ పూనుకున్నది. ఇది మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవడమే తప్ప వేరే కాదనేది స్పష్టం.

ప్రపంచంలో అసమానతలు తీవ్రస్థాయికి చేరాయి. సంపద ఒక వైపున గుట్టలుగా పోగు పడుతుంటే, పేదరికం మరొకవైపున పేరుకుపోతున్నది. తాజా వివరాల ప్రకారం.. ముఖేష్ అంబానికి రూ.11 లక్షల 60 వేల కోట్ల సంపద ఉందని అంచనా. గౌతమ్ ఆదానీ మొత్తం ఆస్తుల విలువ రూ.7 లక్షల 4 వేల కోట్లు. దేశ జనాభాలో దాదాపుగా 21.20 శాతం మంది రోజుకి రూ.160ల కన్న తక్కువ సంపదనతో జీవితాలను వెళ్లదీస్తున్నారు. మరోవైపు దేశంలో 19 కోట్ల మంది ప్రజలు ఆకలితో అల్లాడుతున్నారు.125 దేశాలతో రూపొందించిన ఆకలి సూచికలో మన దేశానిది 111 స్థానం. దేశంలో 16 శాతం మంది పౌష్టికహారం లోపంతో బాధపడుతున్నారు. మహిళల్లో 53 శాతం మంది రక్తహీనతతో అవస్త పడుతున్నారు.

మేడే రోజు ఎగుర వేయాల్సిన జెండా ఎర్ర జెండా. మేడే పోరాటంలో పాల్గొన్న కార్మికుల్ని పాలక వర్గ దుర్మార్గులు పోలీసులను ఉసిగొల్పి కాల్పులు జరిపితే ఆ కాల్పుల్లో కార్మికుల శరీరం ఛిద్రమై కారిన రక్తంలో తడిసి పూనీతమైన జెండా ఎర్రజెండా. ఎవ్వరైనా మేడే రోజు ఎర్ర జెండానే ఎగురవేయాల్సిందే. కాని నేడు బూర్జువా ట్రేడు యూనియన్లు ఎర్రజెంగాను కాకుండా (పంచ రంగులు) వారి పార్టీ జెండాలను ఎగురవేస్తున్నారు. ఇది ద్రోహపు చర్య. మేడే ఉత్సవాల్లో భావవాదాన్ని చొప్పిస్తున్నారు. మేడే జెండా దిమ్మలకు కొబ్బరికాయలు కొట్టడం, అగర్‌బత్తులు వెలిగించటం, కుంకుమబొట్లు పెట్టడం లాంటివి పాటిస్తున్నారు. మేడే జెండాలు ఎగురవేసే సందర్భంలో పురుషాధ్యిక భావజాలం కూడా వ్యక్తమవుతుంది. మహిళ నాయకురాళ్లు, మహిళ కార్మికులచే జెండాలు ఎగురవేయించే సమయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు.

చరిత్రకు మసిపూసి మారేడుకాయ చేయడంలో బీజేపీది అందేవేసిన చేయి. పెట్టుబడిదారీ యాజమాన్యాలు, వారికి జీ-హూజూర్ అనే పాలకులు "మేడే" ప్రాధ్యాన్యతను తగ్గించడానికి పడరాని పాట్లు పడుతున్నారు. "మేడే"ను 1894లో అంటే హేమార్కెట్ స్క్వేర్ ఘటన జరిగిన 8 ఏండ్లకు ఆనాటి అమెరికా అధ్యక్షుడు గ్రోవర్ క్లీవ్‌ల్యాండ్ ప్రతి ఏడాది సెప్టెంబర్ మొదటి సోమవారాన్ని "లేబర్ డే" గాను, ఆ రోజును జాతీయ సెలవుదినంగా ప్రకటించాడు. ఇప్పుడు కూడా (2024)లో మన దేశంలో ఆర్ఎస్ఎస్, బిఎంఎస్‌లు "మేడే"ని భగవాన్ విశ్వకర్మ జయంతి రోజు సెప్టెంబర్ 17న జరపాలంటున్నది. బిఎంఎస్ మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం "మేడే" జరపటానికి నిరాకరిస్తున్నది. 2023 "మేడే" సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ "మేడే" భారతీయ విశ్వాసాలను ప్రతిభింబించేది కాదని, "మేడే"లో భారతీయులకు స్ఫూర్తినిచ్చే అంశాలే లేవన్నారు."మేడే" వేడుకలకు భారతీయ బావనలకు సంబంధం లేదని, సకల వృత్తులకు, కళలకు, సర్వమానవాళి అవసరాలు తీర్చిన విరాట్ స్వరూపుడు విశ్వకర్మ భగవానుడేనని, అతనిని అరాధిస్తే ఈ ప్రపంచ చలనానికి తోడ్పడుతుందన్నారు. ఇదంతా "మేడే" ప్రాధ్యాన్యతను తగ్గించడానికే. మోడీ సర్కార్ పని గంటల తగ్గింపునకు జరిగిన అతిపెద్ద వర్గపోరాటాన్ని మేడే పోరాట చరిత్రను కనుమరుగు చేసే ఈ దుర్మార్గ ప్రయత్నాన్ని కార్మికవర్గం అప్రమత్తంగా ఎదుర్కోవాలి.

కేంద్రం 8 గంటల పనిదినాన్ని రద్దుచేసి, 12 గంటలు ప్రవేశపెట్టి యజమానులకు మేలుచేయ జూసింది. పనిభారం, పనిగంటల పెరుగుదల, స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్లకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కార్మిక చట్టాలను సవరించింది. స్వాతంత్రోద్యమ కాలంలోనే కార్మిక వర్గం తెల్ల దొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టి బేరసారల హక్కును, సమ్మె హక్కును, ప్రాతినిధ్యపు హక్కులను నాలుగు లేబర్‌కోడ్స్ పేరుతో రద్దు చేసింది.

పాలక వర్గాలతో పాటు బూర్జువా పార్టీల కనుసన్నల్లో నడిచే కొన్ని ట్రేడ్ యూనియన్లు కూడా మేడే పోరాట స్ఫూర్తిని, దాని వన్నెను తగ్గిస్తున్నాయి. మేడే రోజు ఎగుర వేయాల్సిన జెండా ఎర్ర జెండా. మేడే పోరాటంలో పాల్గొన్న కార్మికుల్ని పాలక వర్గ దుర్మార్గులు పోలీసులను ఉసిగొల్పి కాల్పులు జరిపితే ఆ కాల్పుల్లో కార్మికుల శరీరం ఛిద్రమై కారిన రక్తంలో తడిసి పూనీతమైన జెండా ఎర్రజెండా. ఎవ్వరైనా మేడే రోజు ఎర్ర జెండానే ఎగురవేయాల్సిందే. కాని నేడు బూర్జువా ట్రేడు యూనియన్లు ఎర్రజెంగాను కాకుండా (పంచరంగులు) వారి పార్టీ జెండాలను ఎగురవేస్తున్నారు. ఇది ద్రోహపు చర్య. మేడే ఉత్సవాల్లో భావవాదాన్ని చొప్పిస్తున్నారు. మేడే జెండా దిమ్మలకు కొబ్బరికాయలు కొట్టడం, అగర్‌బత్తులు వెలిగించటం, కుంకుమబొట్లు పెట్టడం లాంటివి పాటిస్తున్నారు. మేడే జెండాలు ఎగురవేసే సందర్భంలో పురుషాధ్యిక భావజాలం కూడా వ్యక్తమవుతుంది. మహిళ నాయకురాళ్ళు, మహిళ కార్మికులచే జెండాలు ఎగురవేయించే సమయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. మేడే పోరాటానికి అసలు సిసలైన వారసులుగా నిలిచే ఉద్యమకారులు వీటిన్నంటిని అతిక్రమించాలి. మేడేలో ప్రత్యామ్నాయ సంస్కృతి ప్రతిబింబించే విధంగా నిర్వహణకు పూనుకోవాలి.

"మేడే" స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినం, కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకోవాలి. కార్మిక వర్గం ఐక్యతను మరింత బలపర్చాలి. మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్, మతోన్మాద బీజేపీని 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాల్సిన బాధ్యత కూడా కార్మికవర్గానిదే, కార్మికవర్గం ఇతర శ్రామికులను కలుపుకొని ఈ కర్తవ్యాన్ని నెరవేర్చాలి. ఈ పరిస్థితిలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మేడేకి మరింత ప్రాధాన్యత సంతరించుకున్నది. "మేడే" స్ఫూర్తితో పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చడానికి కార్మికులు ఒక్కరే కాకుండా రైతాంగం, వ్యవసాయ కార్మికుల్ని, ఉపాధ్యాయ, ఉద్యోగుల్ని కూడా ఉద్యమాలకు కదిలించాలి. ఈ ఏడాది పార్లమెంట్ ఎన్నికల సాకుతో పాలక వర్గాలు, అధికార యంత్రాంగం మేడేకి ఎన్ని అవంతరాలు కల్పించినా 138వ "మేడే"ను పోరాట స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో వాడవాడల్లో, ప్రారిశ్రామిక కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలి. ఈ సందర్భంగా **'నాలో కదిలే నవ్య కవిత్వం, కార్మిక లోకపు కల్యాణానికి, శ్రామిక లోకపు సౌభ్యాగానికి,సమర్పణగా, సమర్చనగా, త్రిలోకాలలో, త్రికాలలో, శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు'** అని చాటిన మహాకవి శ్రీశ్రీ కవితా సందేశాన్ని గుర్తుచేసుకుంటూ కార్మికవర్గం చైతన్యాన్ని ప్రదర్శించాలి.

(రేపు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం)

నిరూపించబడిన గతమే చరిత్ర



కె.ఎల్. కాంతారావు

"మతాన్ని చరిత్ర అంగీకరించదు" అంటూ ప్రారంభమైన చర్చలో పాల్గొంటూ కొండా సుమంత్ రెడ్డి గారు" "హిందూ మతాన్ని మాత్రమే చరిత్ర అంగీకరించదా?" అని ప్రశ్నించి చర్చను కొనసాగించారు. అసలు చరిత్ర అంటే ఏమిటి? "నిరూపించబడిన గతమే చరిత్ర". నిరూపించబడని అనేక అంశాల సమూహారాన్ని పుక్కిటి పురాణం అంటారు. అవి ఏ మతానికి సంబంధించినవైనా, అవి పుక్కిటి పురాణాలే. మతానికి సంబంధించిన గతాంశాలలో, రుజువులు ఉన్న వాటిని చరిత్ర అంగీకరించింది. అది చరిత్ర గొప్పదనం. చరిత్రకారుల నిష్పక్షపాత బుద్ధికి నిదర్శనం.

"ఈ దేశ చరిత్రను వ్రాసింది బ్రిటిష్ వాళ్లు" అని రాశారు సుమంత్ రెడ్డి గారు. అది భారతీయులు చాలా బాధతో అంగీకరించవలసిన విషయం. వందలాదిమంది మత నాయకులు, వేలాదిమంది పండితులు, అనేక దశాబ్దాలుగా టన్నుల కొద్దీ మతసాహిత్యాన్ని సృష్టించారు. కానీ ప్రత్యేకంగా చరిత్రకు సంబంధించి ఒక్క గ్రంథాన్నీ రచించకపోవడానికి కారణం వారికి చారిత్రక స్పృహ లేకపోవడమే అని అంగీకరించవలసి వస్తోంది. భారతదేశ చరిత్ర రచనను బ్రిటిష్ వారు ప్రారంభించినా, ఆ తరువాత ఆర్.సి.మజుందార్, డి.డి కొశాంబి, రోమిల్లా థాపర్ వంటి అనేకమంది చరిత్ర ఆచార్యులు తీవ్రమైన పరిశోధనల తరువాత మాత్రమే చారిత్రక అంశాలను సాధికారికంగా ప్రకటించారు. పురాతత్వశాస్త్ర, భాషా శాస్త్ర, మానవ శాస్త్ర రుజువులున్న అంశాలనే వారు అంగీకరించారు. లేని అంశాలను వారు తిరస్కరించారు. కానీ కొందరు "వాట్సాప్ యూనివర్సిటీ పండితులు" ఆ పరిశోధనా అంశాలను తిరస్కరించి, ఆ రచనలు "వామపక్షవాదుల రచనలు" అనే సాకుతో వ్యతిరేకిస్తున్నారు. వాట్సాప్ పండితులు, తమ రచనలకు ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు చూపకుండానే, తమ రచనలకు ముందు " వీటిని ఇటీవలి శాస్త్రీయ పరిశోధనలు నిరూపిస్తున్నాయి" అనే ఒకే ఒక ముక్తాయింపు వాక్యాన్ని జోడించి ఆ అంశాన్ని అంగీకరించమని ప్రజలను కోరుతున్నారు.

మరో ముఖ్య విషయం. చరిత్రకారులు నిరంతర పరిశోధనలతో చరిత్రను మరింతగా పరిపుష్టం చేశారు, చేస్తున్నారు. కొత్త రుజువులు దొరికినప్పుడు ఏ మాత్రం తటపటాయింపులు లేకుండా, పాత చరిత్రను తిరస్కరించి నూతన ఆధారాలతో కూడిన చరిత్రను అంగీకరిస్తున్నారు. ఉదాహరణకు ఒక మరుగుజ్జు వ్యక్తిని దూరం నుండి చూసినప్పుడు అతను పిల్లవాడు అనుకుంటాము. ఆ వ్యక్తి దగ్గరగా వచ్చినప్పుడు, అతని గడ్డాలు, మీసాలు చూసి అతను వయస్సులో పెద్దవాడేననీ, అయితే మరగుజ్జు వ్యక్తి అనీ నిర్ధారిస్తాము. గతంలో అతని పిల్లవాడు అని చెప్పిన వ్యక్తి అసత్యం చెప్పాడని అతనిని నిందిస్తామా? అది ఎంత వరకు సబబు? అలాగే 1922లో హరప్పా, మొహంజొదారో శిథిలాలు బయటపడేంతవరకు భారతీ యులకు పురాతన చరిత్ర లేదని రాసినవారే, భారతదేశ చరిత్రలో సింధూ నాగరికతకు సముచిత స్థానాన్ని కల్పించి, దేశ చరిత్రను తిరగరాయడం జరిగితే, అంతకుముందు చరిత్ర రాసిన వారు అసత్యాలు చెప్పారని అనడం ఎంతవరకు సమంజసం?

అలాగే రుగ్వేద రచన సా. శ. కంటే ముందు 2000-1500 మధ్యలో జరిగిందని చెప్పడం అనేది భాషా శాస్త్రం, ఆ కాలంనాటి చారిత్రక వ్యక్తుల పేర్ల ఉటంకింపు, ఆ గ్రంథంలో పేర్కొన్న జంతువుల పేర్లు, పేర్కొనబడని జంతువుల పేర్లు వీటన్నిటి ఆధారంగా రుస్వేద రచనా కాలాన్ని నిర్ధారించడం జరిగింది. ఈ విషయాన్ని అంగీకరించకపోవడం రచయిత అమాయకత్వాన్నే సూచిస్తోంది. హిందువులు, ముస్లింలు వేర్వేరు జాతులనే ద్విజాతి సిద్ధాంతాన్ని సర్ సయ్యద్ అహ్మద్



ఖాన్ చేత ఆంగ్లేయులు చెప్పించారనీ, ముస్లిం లీగ్, ద్రవిడ పార్టీలు బ్రిటిష్ వాళ్లకు అనుకూలంగా, స్వాతంత్ర్య ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేశారనీ, సుమంత్ రెడ్డి గారు రాశారు. విచిత్రం ఏమిటంటే ముస్లిం లీగ్ కంటే ముందే ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రవచించి, భారతీయులను విభజించి, బ్రిటిష్ వారికి అనుకూలంగా తీవ్రంగా శ్రమించిన వీ.డి .సావర్కర్ పేరును గానీ, స్వాతంత్రోద్యమంలో ఏనాడు పాల్గొనని ఆరెస్సెస్‌ను గూర్చి గానీ ఆయన తన వ్యాసంలో ప్రస్తావించలేదు. సావర్కర్ ఈ విషయంలో ఏమని ప్రవచించాడు? తెలుసుకుందాం.

" ది రైజ్,ఫాల్ అండ్ డిస్ట్రక్షన్ ఆఫ్ ది ముస్లిం థియాలజీ" అనే వ్యాసంలో సావర్కర్ "ముస్లింలు, వారి మతం పుట్టినరోజు నుంచీ కూడా అనాగరికమైన మతతత్వాన్నీ, అసహనంతో కూడుకున్న క్రౌర్యాన్నీ గుణాలుగా అలవరుచుకుంటూ వచ్చారు". అని రాశారు. 1937లోనే సావర్కర్ ద్విజాతి సిద్ధాంతాన్ని మరింత స్పష్టంగా ప్రకటించారు. అదే ఏడాది అహ్మదాబాదులో జరిగిన హిందూ మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ సావర్కర్ "భారత దేశం ఈనాడు ఒకే జాతి తో కూడిన దేశంగా లేదు. హిందువులు, ముస్లింలు రెండు ప్రధానమైన జాతులుగా ఉన్నారు. ఈ రెండు శత్రుజాతులు ప్రక్క పక్కనే మనుగడ కొనసాగిస్తున్నాయి" అన్నారు. ఈ విషయం "సమగ్ర సావర్కర్ వాద్ మే" అనే గ్రంథం, ఆరవ వాల్యూమ్, 296 వ పేజీలో ఉన్నది. ఎంత దుర్మార్గం? హిందువులు, ముస్లింలు శత్రుజాతులట! ఇంతకంటే ఘోరమైన ద్విజాతి సిద్ధాంత ప్రవచనం ఉంటుందా? విశేషమేమిటంటే, మహమ్మద్ అలీ జిన్నా ఆ తర్వాత మూడేండ్లకు, అంటే 1940 మార్చి 22న లాహోర్ లో జరిగిన ఆలిండియా ముస్లిం లీగ్ మహాసభలో ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

అంతేకాదు ముస్లిం లీగ్, ద్రవిడ పార్టీల లాగా సావర్కర్ హిందూ మహాసభ అధ్యక్షుడుగా, స్వాతంత్ర ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేశాడు.1942లో కాంగ్రెస్ పార్టీ "క్విట్ ఇండియా" ఉద్యమానికి పిలుపునిచ్చినప్పుడు సావర్కర్ దానిని తీవ్రంగా వ్యతిరేకించాడు. హిందూ మహాసభ నాయకుడుగా, తన పార్టీకి చెందిన మునిసిపాలిటీలలోని, స్థానిక సంస్థలలోని, అసెంబ్లీలలోని ప్రజా ప్రతినిధులకు "మీ స్థానాలలోనే ఉండండి. రాజీనామాలు చేయవద్దు" అని ఆదేశం ఇచ్చాడు.(ఫ్రంట్ లైన్, 1995 డిసెంబర్ 1 నాటి సంచిక). హిందూ మహాసభ, ముస్లిం లీగ్‌ల బ్రిటిష్ అనుకూల వైఖరిని స్వాతంత్రోద్యమ నాయకులు గుర్తించి తీవ్రంగా విమర్శించారు. ఉదాహరణకు వీరిని గూర్చి నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన ఆత్మ కథ" ది ఇండియన్ స్ట్రగుల్" లో ఇలా రాశారు. "ఈ మతతత్వ పార్టీలు పాలకులు విసిరిన రొట్టెముక్కలాంటి వాటిని తమలో తాము పంచుకోవడంలోనే నిమగ్నమై ఉండేవి. కాంగ్రెస్ పార్టీని వేధించడానికీ, దాని పలుకుబడిని తగ్గించడానికీ, ఈ పార్టీలను ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహించింది. రాజకీయ స్వాతంత్ర్య పోరాటం మీద వీటికి ఎలాంటి ఆసక్తి లేదు."

దీనిని బట్టి ముస్లిం లీగ్, ద్రవిడ పార్టీల లాగే సావర్కర్, హిందూ మహాసభలు కూడా బ్రిటిష్ వారికి అనుకూలంగానూ, స్వాతంత్ర ఉద్యమానికి వ్యతిరేకంగానూ పనిచేశాయని రూఢి

" ది రైజ్,ఫాల్ అండ్ డిస్ట్రక్షన్ ఆఫ్ ది ముస్లిం థియాలజీ" అనే వ్యాసంలో సావర్కర్ "ముస్లింలు, వారి మతం పుట్టినరోజు నుంచీ కూడా అనాగరికమైన మతతత్వాన్నీ, అసహనంతో కూడుకున్న క్రౌర్యాన్నీ గుణాలుగా అలవరుచుకుంటూ వచ్చారు". అని రాశారు. 1937 లోనే సావర్కర్ ద్విజాతి సిద్ధాంతాన్ని మరింత స్పష్టంగా ప్రకటించారు. అదే ఏడాది అహ్మదాబాదులో జరిగిన హిందూ మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ సావర్కర్ "భారత దేశం ఈనాడు ఒకే జాతి తో కూడిన దేశంగా లేదు. హిందువులు, ముస్లింలు రెండు ప్రధానమైన జాతులుగా ఉన్నారు. ఈ రెండు శత్రుజాతులు ప్రక్క పక్కనే మనుగడ కొనసాగిస్తున్నాయి" అన్నారు. ఈ విషయం "సమగ్ర సావర్కర్ వాద్ మే" అనే గ్రంథం, ఆరవ వాల్యూమ్, 296 వ పేజీలో ఉన్నది. ఎంత దుర్మార్గం? హిందువులు, ముస్లింలు శత్రుజాతులట! ఇంతకంటే ఘోరమైన ద్విజాతి సిద్ధాంత ప్రవచనం ఉంటుందా?

అవుతోంది. అయినా పై వ్యాసకర్త ఆ వ్యాసంలో వారిని గూర్చి పల్లెత్తు మాట మాట్లాడకపోవడం దేనిని సూచిస్తోంది? కాబట్టి దేశభక్తులందరూ నాటి నుండి నేటి వరకు, చరిత్ర ఏదో, పుక్కిటి పురాణం ఏదో, సామ్రాజ్యవాదులకు అనుకూలురైన వారెవరో, వ్యతిరేకులెవరో అర్థం చేసుకొని, విభజన వాదుల నుండి దేశాన్ని కాపాడటంలో తమ వంతు పాత్రను నిర్వర్తించడమే నేటి కర్తవ్యం.

సెల్ :94903 00449



ప్రజాప్రయోజనాల కోసం సీపీఐ(ఎం) పోరాటం

పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

- ప్రజాస్వామ్య విలువలు ఉండాలంటే కమ్యూనిస్టులు గెలవాలి

నవతెలంగాణ-హయత్ నగర్

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు గెలిస్తే వ్యాపారాలు చేస్తారని, అదే సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపిస్తే 4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పార్లమెంటులో పోరాటం చేస్తాడని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. సెటిలర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎం ఈ రెడ్డి గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో బీజేపీ పప్పులు ఉడుకుతాయి కానీ తెలంగాణలో మాత్రం దాని ఆటలు సాగవని అన్నారు. ఇండియా కూటమిని గెలిపిస్తేనే బీజేపీ అహంకారం తగ్గుతుందని, సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. రాముడి పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజా సమస్యలు పరిష్కారం కావని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిని గెలిపించాలని, అందుకు జనం పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. మోడీ గురించి సామాన్య ప్రజలు మాట్లాడితే ఒక గొప్ప కానీ, చిన జీయర్ స్వామి లాంటి వ్యక్తులు మాట్లాడితే హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. మోడీ పాలనలో నిరుద్యోగుల సమస్య ధరల పెరుగుదల, చమురు పెరుగుదల, పేదలపై దాడులు పెరిగాయని అన్నారు. సీపీఐ(ఎం)అభ్యర్థి ఎండీ జంగీర్ మాట్లాడుతూ.. తాను ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చానన్నారు. మిగతా పార్టీ అభ్యర్థుల లాగా తాను వ్యాపారాలు చేయడం లేదని, తనను గెలిపిస్తే ప్రజా సేవకు అంకితం అవుతానన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయటానికి వచ్చానని, ఒక్క అవకాశం కమ్యూనిస్టులకు ఇచ్చి పార్లమెంట్‌కు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగాళ్ల భాస్కర్, నాయకులు బొందల చంద్రారెడ్డి, స్త్రైలాబ్‌బాబు, కీసరి నర్సిరెడ్డి, వెంకట్ రమణ, కట్ట నర్సింహ, విజయ్, ఆనంద్ పాల్గొన్నారు.

బీజేపీకి 200 సీట్లు దాటవు

(మొదటిపేజీ తరువాయి)

అయితేనే పేగులు తెగే దాక కొట్లాడతదని అన్నారు.

ఎన్టీఆర్ వచ్చాకే సంక్షేమం..

రాష్ట్రంలో సంక్షేమం అమల్లోకి వచ్చింది ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అయ్యాకనే అని కేసీఆర్ అన్నారు. పేదలకు బుక్కెడంత బువ్వ దొరికి రూ.2కు కిలో బియ్యం పథకం, భూమిశిస్తు రద్దు, నిజమైన సంక్షేమం అప్పుడే ప్రారంభమైందని తెలిపారు. ఎన్టీఆర్‌కు మించి కార్యక్రమాలు బీఆర్ఎస్ హయాంలో చేసుకున్నామన్నారు. గుంట భూమున్న రైతు చనిపోయినా వారం రోజుల్లో రైతుబీమా ఇంటికి పంపించామని చెప్పారు. ఇప్పుడు ఈ ప్రభుత్వాన్ని రైతుబంధు గురించి అడిగితే చెప్పు తెగ్గుద్దంటున్న మంత్రికి.. రైతుల చెప్పులు నీకంటే గట్టిగా ఉంటాయని చెప్పానన్నారు. తొమ్మిదేండ్లు రెప్పపాటు పోకుండా ఉన్న కరెంట్ ఇప్పుడు ఎక్కడికి పోయిందన్నారు. ఉస్మానియా యూనివర్శిటీకే నీళ్లు ఇచ్చే దిక్కు లేదని తాను భట్టి విక్రమార్కకు ట్వీట్ చేశానన్నారు. చీఫ్ వార్డెన్‌కు సస్పెన్షన్ లెటర్ ఇస్తే.. కరెంట్ కోతలు నిజం కాకుండా పోతాయా అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పాలనలో వరి కోతలు.. ఇప్పుడు కరెంట్ కోతలు..

బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ చూసినా వరి కోతలుంటే.. ఇప్పుడు రాష్ట్రంలో కరెంట్ కోతలున్నాయన్నారు. సాగర్‌లో నీళ్లున్నా పంటలు ఎండిపోతున్నాయన్నారు. పాలేరు, భక్తరామదాసు ప్రాజెక్టును కూడా ఎండగట్టారన్నారు. రూ.2 లక్షల రుణమాఫీపై ముఖ్యమంత్రి ఎన్ని ఒట్లు పెట్టుకుంటాడని ప్రశ్నించారు.

ఆగస్టు 15లోపు రుణమాఫీపై హరీశ్‌రావు రాజీనామా పత్రం ఇస్తే.. ముఖ్యమంత్రి తోక ముడిచాడని విమర్శించారు. బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని మహిళలకు నెలకు ఇస్తామన్న రూ.2,500 సంగతేంటని అడిగారు. బురిడీ కొట్టించే హామీలపై ప్రశ్నిస్తే నేను జానారెడ్డిని కాదు.. కేసీఆర్ గుడ్లు పీకి గోళీలు ఆడుతా.. పండబెట్టి తొక్కుతా.. చర్లపల్లి జైళ్లో వేస్తా.. ఇదీ ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషేనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఓ భయంకరమైన రాజకీయ అనిశ్చితి నెలకొందన్నారు. బీజేపీ రేవంత్‌రెడ్డిని తమ పార్టీలోకి జంప్ చేస్తాడన్నా ఒక్కమాట కూడా ఆయన ఖండించడం లేదన్నారు.


కనీసం పదెకరాలకైనా రైతుబంధు ఇవ్వాలి..

ఐదు ఎకరాలకు మించి రైతుబంధు ఇవ్వమనటం కాంగ్రెస్‌కు తగదని కేసీఆర్ అన్నారు. 20, 25 ఎకరాలకు ఇవ్వమంటే అర్థముంటది కానీ పదెకరాలకు కూడా ఎగబెడతమంటే కుదరదన్నారు. ఖమ్మంలో మూడురోజులకోసారి తాగునీళ్లు వస్తున్నాయన్నారు.

ఖమ్మం, కొత్తగూడెంకు మెడికల్ కాలేజీ, కేంద్ర ప్రభుత్వం జిల్లాకో నవోదయ ఇవ్వాల్సి ఉండగా కొత్తగూడెంకు ఇచ్చిందా అని ప్రశ్నించారు. వివాదరహితుడైన నామ నాగేశ్వరరావుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిందిగా కోరారు. ఈ రోడ్‌షోలో ఖమ్మం, మహబూబాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థులు నామ నాగేశ్వరరావు, మాలోత్ కవిత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, బాణోత్ మదన్‌లాల్ తదితరులు పాల్గన్నారు.

బీజేపీ ఇచ్చింది...'గాడిద గుడ్డు'

- ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రానికి చేసిన అన్యాయాలపై కాంగ్రెస్ వినూత్నంగా ప్రచారం చేయనున్నది. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బీజేపీ ఇచ్చింది 'గాడిద గుడ్డు' అనే ప్రచారాన్ని ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరి, నాయకులు అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రచారంలో భాగంగా పలు బ్యానర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం నుంచి ఒక రూపాయి తీసుకుని .43 పైసలు భిక్షం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు, మేడారం సమ్మక్క, సారాలమ్మ జాతరకు జాతీయ హోదా ఇవ్వకపోవడం, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన హామీలను నెరవేర్చకపోవడం తదితర బీజేపీ వైఫల్యాలను ఎండగట్టనున్నట్టు తెలిపారు. ఆ పార్టీ నాయకులు వీటికి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మూడు నెలల తర్వాత

బీఆర్ఎస్ దుకాణం బంద్

- అవినీతిలో కూరుకుపోయిన కేసీఆర్ కుటుంబం
- తెలంగాణ ప్రజలను మోసం చేసింది కేసీఆరే : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కడియం శ్రీహరి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మూడు నెలల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, తీన్మార్ మల్లన్నతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. భారత రాజ్యాంగం మనందరికీ భావప్రకటన స్వేచ్ఛను ఇచ్చిందని బీఆర్ఎస్, బీజేపీకు ఓటు వేస్తే అలాంటి స్వేచ్ఛ మనకు దొరకదన్నారు. ఈ పదేండ్ల కాలంలో రాజ్యాంగ, పాలన వ్యవస్థను బీజేపీ తన గుప్పిట్లో పెట్టుకొని దేశంలో నిరంకుశ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. మోడీ నిరంకుశ పాలనను సాగానంపాలంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమన్నారు. కేసీఆర్ రోడ్ షోలో తనను టార్గెట్ చేసి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. తెలంగాణా ప్రజలను మోసం చేసింది తాను కాదని, కేసీఆరేనని తెలిపారు. కేసీఆర్ పాలనలో వారి కుటుంబం చేసిన అవినీతి కుంభకోణాలు వెలుగుచూస్తున్నాయన్నారు. సీఎం హోదాలో కేసీఆర్ వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేసి నాశనం చేసిండని దుయ్యబట్టారు. ఇంతవరకు వరంగల్‌కు మాస్టర్ ప్లాన్ అమలు చేయలేదని, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ లేదని తెలిపారు.

పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమని చెప్పిన కేసీఆర్.. అధికారంలోకి రాగానే వారిని ఎన్నో అవమానాలకు గురి చేసి పార్టీ నుంచి మెడలు పట్టి గెంటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతి త్వరలోనే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని, ఉద్యమ పార్టీగా ఎక్కడ ప్రారంభమైందో అక్కడే ఆ పార్టీ భూస్థాపితమవుతుందని జోస్యం చెప్పారు. హైదరాబాద్‌ను తలదన్నేలా వరంగల్‌ను మారుస్తానన్న కేసీఆర్.. ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. డాక్టర్ కడియం కావ్యకు ఓటేస్తే.. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే జనాభా ప్రాతిపదికన బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థిగా తీన్మార్ మల్లను భారీ మెజారిటీతో గెలుపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అతని అనుచరులు సుమారు 500 మంది నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, ఈవీ శ్రీనివాసరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల చర్యలకు భయపడేది లేదు

- వరంగల్‌లో రచయితలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం డిమాండ్



నవతెలంగాణ-బంజారా హిల్స్

మతోన్మాదుల చర్యలకు భయపడేది లేదని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు పాటుపడుతున్న రచయితలపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం డిమాండ్ చేసింది. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రచయితలు డాక్టర్ ఏకే ప్రభాకర్, స్త్రైబాబా, పసునూరి రవీందర్, భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాజకీయాల్లోకి మతాన్ని జొప్పిస్తున్న అంశంపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సాహిత్య రచయితలు కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో "లౌకిక విలువలు-సాహిత్యం" అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ సదస్సులో తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది రచయితలు, కవులు పాల్గొన్నారన్నారు. సమావేశం కొనసాగుతుండగా కొందరు యువకులు అక్రమంగా ప్రవేశించి ప్రగతిశీల అభ్యుదయ రచయితలను, మేధావులను అశ్లీల పదజాలంతో దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశ అనంతరం పసునూరి రవీందర్, నరేష్ కుమార్, సూఫీ, భూపతి వెంకటేశ్వర్లుపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాక మెర్సీ మార్గరెట్ అనే మహిళారచయితను అసభ్య పదజాలంతో దూషించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగంగా పేరొందిన భారత రాజ్యాంగ విశిష్టత తెలియని మూర్ఖులకు తగిన విధంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. రచయితలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రిజర్వేషన్లపై ప్రధాని స్పష్టతనివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

కోరాయి. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు నీల వెంకటేశ్, విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్, ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కృష్ణయాదవ్, రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మెన్ గోరిగె మల్లేష్ యాదవ్, రాష్ట్ర బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షులు కూనేరు నర్సింహాగౌడ్, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, రాష్ట్ర బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ, రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముత్యం వెంకన్నగౌడ్, రాష్ట్ర బీసీ ప్రజాసమితి అధ్యక్షులు మధుసూదన్, రాష్ట్ర బీసీ జనసమితి అధ్యక్షులు వెంకన్న, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు టిఆర్ చంద్ర సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

- గత పదేండ్లుగా బీజేపీ తిరుగులేని మెజార్టీతో ఈ దేశాన్ని పాలిస్తున్నది. కానీ ఈ పదేండ్ల కాలంలో బీసీల అభివృద్ధికి, బీసీలకు చిన్న పథకం మేలు చేయడం లేదు.
- కులాల వారి లెక్కలు తీయమంటే బీజేపీ ఒప్పుకోవడం లేదు. అన్నీ పార్టీలూ కోరుతున్నా కానీ ఎందుకు చేయడంలేదు
- ఈ పదేండ్ల కాలంలో బీసీల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్లు 50 శాతానికి పెంచడం లేదు.
- చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు పెట్టడం లేదు. బీసీ బిల్లు పార్లమెంటులో పెడితే బీజేపీ వ్యతిరేకించింది. అన్ని పార్టీల మద్దతు ఇస్తే బీజేపీ ఎందుకు వ్యతిరేకించింది.
- కేంద్ర బడ్జెట్లో బీసీలకు విద్యా, ఆర్థిక, అభివృద్ధి కోసం రూ.రెండు లక్షల బడ్జెట్, కేటాయించి బీసీ విద్యార్థులు చదువుకోవడానికి ఆర్థికంగా ఆదుకోవడానికి స్కాలర్‌షిప్ స్కీం, ఫీజురీయింబర్స్‌మెంట్ స్కీం హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు పెట్టాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, ఉద్యమాలు చేసిన పట్టించుకోలేదు.
- కేంద్ర స్థాయిలో జాతీయ బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఎందుకివ్వడం లేదు.
- కేంద్ర ప్రభుత్వంలో 16 లక్షల ఉద్యోగ ఖాళీలున్నాయి. వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదు. భర్తీ చేస్తే బీసీ ఉద్యోగుల సంఖ్య పెరుగుతుందని భర్తీ చేయడం లేదా?.
- కేంద్రంలో 100 ప్రిన్సిపల్ సెక్రెటరీ పోస్టులు ఉంటే కేవలం ముగ్గురు మాత్రమే ఓబీసీలు ఉన్నారు.
- ఒకవైపు 1674 ఐఏఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నా ఎందుకు భర్తీ చేయడం లేదు. భర్తీ చేస్తే బీసీలు ఎక్కువ అవుతారని భయమా?
- ఇక బీసీలలో ఒక్కరైనా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ కంపెనీ దిగ్గజాలు ఉన్నారా?
- ఒక 100 మంది కార్పొరేట్ దిగ్గజాలు ఉంటే వారికి రూ.16 లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేశారు. ఇందులో ఒక్కరైనా బీసీలు ఉన్నారా?
- అగ్ర కులాల వారిలో మూడు శాతం పేదవారు ఉంటే 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. అగ్ర కులాల వారు ఏనాడు తమకు రిజర్వేషన్లు కావాలని అడగలేదు. ఉద్యమాలు చేయలేదు. ఎందుకు పెట్టారు. ఇది అగ్రకులాల పక్షపాత ధోరణి అని స్పష్టంగా కనిపిస్తుంది.
- 1990లో మండల్ కమిషన్ ఉద్యమంలో అన్ని పార్టీలు మండల్ అనుకూల ఉద్యమంలో పాల్గొన్నాయి. బీజేపీ దాని అనుబంధ సంస్థలు ఎవరి పక్షాన నిలబడ్డారో దేశానికి తెలుసు. ఈ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి.

ఇలా బీసీ వ్యతిరేక చర్యలు అనేకం ఉన్నాయని బీసీ సంఘాలు నాయకులు విమర్శించారు. కనీసం ఇప్పుడైనా బీసీల అనుకూల వైఖరికి మారాలని కోరారు. పైగా బీసీల అభివృద్ధి గురించి ఏ పార్టీ మాట్లాడటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీల పక్షాన మాట్లాడుతున్నారని తెలిపారు. జనగణనలో కులగణన చేసి విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు 25 నుంచి 50 శాతం శాతానికి పెంచుతామని ప్రకటించారని పేర్కొన్నారు. అలాగే చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారని తెలిపారు.

భయపడం

(మొదటిపేజీ తరువాయి)

హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొన్నట్టు సమాచారం. టీపీసీసీ పేరుతో నిర్వహిస్తున్న ట్విట్టర్ హ్యాండిల్‌లో ఏప్రిల్ 27న ఈ వీడియోను పోస్ట్ చేయడంతో అధ్యక్షుని హోదాలో ఉన్న రేవంత్‌కు సమన్లు జారీ చేసినట్టు తెలిసింది. ఎడిట్ చేసిన వీడియో ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరెవరికి దాన్ని షేర్ చేశారో తెలపాలంటూ ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో కోరినట్టు సమాచారం.

అమిత్ షా పేరిట వైరలవుతున్న కొన్ని నకిలీ వీడియోలపై ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వారు దర్యాప్తును చేపట్టారు. షా ఈనెల 23న తెలంగాణలో జరిగిన విజయ సంకల్ప సభలో పాల్గొన్నారు. అక్కడ మాట్లాడుతూ 'భాజపా అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తాం. వాటిని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇచ్చేస్తాం' అని వ్యాఖ్యానించారు. దీన్ని కొంతమంది వక్రీకరించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని షా చెబుతున్నట్టుగా ఎడిట్ చేశారని బీజేపీ ఆరోపిస్తోంది.

15 రోజుల గడువు అడిగాం-టీపీసీసీ లీగల్ సెల్

నోటీసులు స్వీకరించిన అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డితో కలిసి లీగల్ సెల్ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు. నలుగురి పేరిట ఇచ్చిన నోటీసులను స్వీకరించినట్టు తెలిపారు. అయితే సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఒక కంటెంట్ మార్ఫిడికి సంబంధించి తమ వద్ద ఉన్న సమాచారాన్ని పోలీసులు కోరారని తెలిపారు. దానికి సంబంధించిన ఫిర్యాదు కాపీని అందజేసి 15 రోజుల గడువిస్తే బదులిస్తామంటూ ఢిల్లీ పోలీసులతో చెప్పినట్టు వారు వెల్లడించారు. టీపీసీసీ సోషల్ మీడియా తమ పార్టీ ప్రచారాన్ని ప్రజాస్వామ్యయుతంగా నిర్వహిస్తున్నదని స్పష్టం చేశారు.

వారు గతంలో అన్న మాటలే కదా...?-జగ్గారెడ్డి

'రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం.. ఎస్సీ, ఎస్టీ, బీసీలు అభివద్ధి చెందారు. వారికి రిజర్వేషన్లు అవసరమా..?' అంటూ బీజేపీ నేతలు గతంలో చర్చ లేవనెత్తారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి గుర్తుచేశారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరముందంటూ తమ నేత రాహుల్ గాంధీ అనడంతో బీజేపీలో ఉలికిపాటు మొదలైందని తెలిపారు. సమానత్వం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్‌ను గెలిపించాలనే నిర్ణయానికి ప్రజలు రావటంతో బీజేపీలో ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. ప్రజా పోరాటంలో ఓటమి తప్పదనే భయంతోనే బీజేపీ ఇలాంటి నోటీసులను పంపిస్తున్నదనీ, దీనిపై న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ దెబ్బకు...ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ రోడ్డు మీదికొచ్చి, అసమానతలు ఉన్నంత వరకూ రిజర్వేషన్లు ఉండాల్సిందేనంటూ ప్రకటించాల్సి వచ్చిందని తెలిపారు. అదే రాహుల్ ప్రధాని అయితే ... ఆయా వర్గాలకు మరింత అండగా ఉంటారని చెప్పారు. కేంద్రంలో సంకీర్ణ సర్కారు వచ్చే పరిస్థితి లేదన్నారు.

డ్రామా రాజకీయాలు-చనగాని దయాకర్

ఉత్తర భారతదేశంలో ప్రజలు బీజేపీని తిరస్కరించడంతో ఆ పార్టీ దక్షిణాదిలో డ్రామా రాజకీయాలు, మత రాజకీయాలు చేస్తున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ విమర్శించారు. ఓటమి భయంతో ఇచ్చే నోటీసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించి బుద్ధి చెబుతామన్నారు.

ఇంతకాలం ఈడీ,సీబీఐ,ఐటీ ఇప్పుడు ఢిల్లీ పోలీసులా?

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు ఢిల్లీ పోలీసు లనుప్రయోగిస్తున్నదని విమర్శించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరూ ఏదో పోస్ట్ చేస్తే దానికి టీపీసీసీ అధ్యక్షుడినీ, తెలంగాణ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేస్తామంటూ నోటీసులు ఇచ్చేందుకు వచ్చారంటూ ఎద్దేవా చేశారు. బీజేపీని 400 సీట్ల లో గెలిపిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తుందని మరోసారి హెచ్చరించారు.

అదే కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆయా రిజర్వేషన్లు కొనసాగుతాయని తెలిపారు.

గుజరాత్‌లో అన్ని ఎంపీ సీట్లలో బీజేపీని గెలిపించిన అక్కడి ప్రజలు ప్రధాని మోడీకి అండగా నిలిచారని గుర్తుచేశారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా కర్నాటక నుంచి మల్లికార్జున ఖర్గే ఉన్నారనీ, అందువల్ల కన్నడి గులంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. గుజరాత్‌లో 26 ఎంపీ సీట్లు ఉండగా, కర్నాటక లో 28 సీట్లు ఉన్నాయని చెప్పారు. గుజరాత్ వర్సెస్ కర్ణాటకలో కర్నాటక గెలవాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అధికారమిచ్చారనీ, కర్నాటక ప్రజలకు ఎలాంటి కష్టమొ చ్చినా అండగా నిలబడతామని హామీ ఇచ్చారు.



సోషల్ మీడియా వారియర్స్ అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని చూస్తున్నారు :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సోమవారం రాత్రి బోయిన్‌పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో మల్కాజిగిరి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు బీజేపీ, కాంగ్రెస్ పోటీనే కావని, గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మూడో స్థానంలో నిలిచిందని, నగరంలో కాంగ్రెస్ పార్టీ రెండో స్థానంలో నిలిచిందని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో ఇతర పార్టీలు దుష్ప్రచారం చేయటం వల్ల మనం అధికారం కోల్పోయామన్నారు. కావునా బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ఈసారి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌ను బీజేపీకి మలచాలని చూస్తున్నారని ఆరోపించారు. మల్కాజిగిరిలో 2018లో మర్రి రాజశేఖరరెడ్డి అత్యల్ప తేడాతో ఓడిపోయారని, ఇప్పుడు అలాంటి తప్పులు చేయకుండా ఉండాలన్నారు. మల్కాజిగిరి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే ఆయన రుణమాఫీ, పెన్షన్‌పై మాట మార్చారని విమర్శించారు. బీజేపీ నాయకులు ప్రతి ఏడాదీ 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామ న్నారని.. మరి ఇచ్చారా అని ప్రశ్నించారు. దేవుడు అంటే అందరికీ గౌరవమని.. రామాలయ నిర్మాణానికి అందరికీ సహకారం ఉందన్నారు. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని, రిజర్వేషన్లు తీసెయ్యాలని చూస్తున్నారని.. వాటిని అడ్డుకోవాలంటే బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావా లన్నా, పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించాలన్నా తప్పనిసరిగా బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సెగ్మెంట్లకు సంబంధించిన ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనస్తాపంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య


(ఫైల్)

నవతెలంగాణ-దంతాలపల్లి

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఓ విద్యార్థిని ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని రూప్లాతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రచక్రు తండాలో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రసక్రు తండాకు చెందిన గుగులోతు భీమ-పద్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె గుగులోతు స్వాతి (17) తొర్రూర్ పట్టణంలోని ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పూర్తి చేసింది. ఇటీవల వెలువడిన పరీక్షా ఫలితాల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై ఇంటి వద్దనే ఆదివారం సాయంత్రం పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు.. వెంటనే జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి సోమవారం తెల్లవారుజామున మృతిచెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సతీష్ తెలిపారు. కాగా, స్వాతి ఆత్మహత్య విషయం తెలుసుకున్న మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణీ అలీ, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మురళీధరన్ సోమవారం సాయంత్రం 3.30 గంటల ప్రాంతంలో న్యూఢిల్లీలోని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధానకార్యాలయానికి వెళ్లి ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లతో సమావేశమయ్యారు. బీజేపీ అధ్యక్షులు, ఆ పార్టీకి చెందిన ఇరత ప్రచారకర్తలపై సిపిఎం ఫిర్యాదులపై ఎన్నికల సంఘానికి వివరించారు. ముఖ్యంగా మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా బీజేపీ నేతలు పదేపదే విద్వేష ప్రసంగాలు చేస్తుండటంపైనా, అవాస్తవాలను చెబుతూ ప్రజలను చీల్చి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బీజేపీ పన్నుతున్న కుయుక్తులపైనా ఎన్నికల కమిషనర్ల వద్ద సీపీఐ(ఎం) ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు వాస్తవాలను తొక్కిపెట్టి అవాస్తవాలను ప్రచారం చేస్తూ బీజేపీ విద్వేష పూరిత కుట్రలకు వంత పాడుతున్న కొన్ని టీవీ వార్తా ఛానెళ్లు, మీడియా సంస్థల పాత్రపైన కూడా సీపీఐ(ఎం) నేతలు ఎన్నికల సంఘం ఆందోళన వెలిబుచ్చారు. ఇలాంటి నేతలపైనా, సంస్థలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించింది. ఈ ఫిర్యాదుల పట్ల ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించిందని, ఉల్లంఘనలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటామన్న హామీ ఇచ్చిందని ఈసీలతో సమావేశం అనంతరం సీపీఐ(ఎం) నేతలు పేర్కొన్నారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సహా ఆ పార్టీకి చెందిన ప్రధాన ప్రచారకర్తలు ఎన్నికల ప్రచార సభల్లో విద్వేష ప్రసంగాలు చేయడం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలు వంటి అణగారిన తరగతులకు చెందిన ప్రజలకు అందుతున్న రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించడం, తొలి, మలి విడత పోలింగ్ జరిగిన త్రిపుర వంటి చోట్ల బీజేపీ అక్రమాలకు పాల్పడటం వంటి ఘటనలపై సీపీఐ(ఎం) ఎన్నికల సంఘానికి పలుమార్లు ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే.

ఎన్నికల బరిలో 525 మంది అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

అదే రోజు ఫలితాలను ప్రకటిస్తారు.

క్ర, సం	నియోజకవర్గం	పరిశీలన తర్వాత మిగిలిన అభ్యర్థులు	విత్‌డ్రా అయిన అభ్యర్థుల సంఖ్య	పోటీలో మిగిలిన అభ్యర్థులు
1	2	3	4	5
1).	అదిలాబాద్	13	1	12
2).	మహబూబాబాద్	25	2	23
3).	వరంగల్	48	6	42
4).	నాగర్ కర్నూల్	21	2	19
5).	పెద్దపల్లి	49	7	42
6).	కరీంనగర్	33	5	28
7).	మెదక్	53	9	44
8).	మల్కాజిగిరి	37	15	22
9).	సికింద్రాబాద్	46	1	45
10).	నిజామాబాద్	32	3	29
11).	జహీరాబాద్	26	7	19
12).	హైదరాబాద్	38	8	30
13).	నల్లగొండ	31	9	22
14).	భువనగిరి	51	12	39
15).	ఖమ్మం	41	6	35
16).	మహబూబ్‌నగర్	35	4	31
17).	చేవెళ్ల	46	3	43
మొత్తం		625	100	525

బిజినెస్

సమ్మిళిత వృద్ధిపై దృష్టి పెట్టాలి

● రఘురాం రాజన్



న్యూఢిల్లీ : సంపన్నులపై పన్ను విధించడం ద్వారా మాత్రమే వృద్ధి వేగాన్ని పెంచలేమని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. కెల్లాగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నార్త్‌వెస్టర్న్ యూనివర్శిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజన్ మాట్లాడుతూ.. సమ్మిళిత వృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా మాత్రమే జిడిపిని వేగంగా పెంచగలమన్నారు. విజయంతమైన వారిని కిందికి లాగడం కంటే క్రింది వారిని ఉన్నత స్థానానికి తీసుకెళ్లడానికి ప్రయత్నించాలన్నారు. అమెరికాలో వారసత్వపు పన్ను అంశంపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఛైర్మన్ శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాజన్ మాట్లాడారు. మణిపూర్‌లో జాతి కలహాల గురించి మాట్లాడుతూ.. భారతదేశంలో జరుగుతున్నది ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు రెండు వర్గాల మధ్య పోరాటం కాదని రాజన్ పేర్కొన్నారు. ఉద్యోగాలు, రిజర్వేషన్‌ల కోసం ఒక వర్గానికి చెందిన వారి కంటే మరో సామాజికవర్గం ఎక్కువ పొందుతున్నట్లు భావించడం వల్లే ఆందోళనలు నెలకొన్నాయన్నారు.

ఎండిహెచ్ 31 శాతం ఉత్పత్తులు తిరస్కరణ

● ఆరు నెలల్లో వెనక్కి పంపిన అమెరికా



న్యూఢిల్లీ : గడిచిన ఆరు నెలల్లో 31 శాతం ఎండిహెచ్ మసాల ఉత్పత్తులను అమెరికా తిరస్కరించింది. యునైటెడ్ స్టేట్స్ కస్టమ్స్ అధికారులు 2023 అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు 11 షిప్‌మెంట్లను వెనక్కి పంపారు. ఇటీవల ఎండిహెచ్ ఉత్పత్తులను హాంకాంగ్, సింగపూర్ ప్రభుత్వాలు నిషేధించడంతో తాజాగా అమెరికా చర్యలు కూడా బయటికి వచ్చాయని ఓ ఆంగ్ల పత్రిక రిపోర్ట్ చేసింది. ఎండిహెచ్ ఉత్పత్తుల తిరస్కరణ రేటు రెండింతలు పెరిగిందని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ గణంకాల్లో తేలింది. అక్టోబర్ 2022–సెప్టెంబర్ 2023 మధ్య కాలంలో తిరస్కరణ రేటు 15 శాతంగా ఉండగా.. గడిచిన ఆరు నెలల్లో ఇది 31 శాతానికి చేరడం గమనార్హం.

బిఎండబ్ల్యు ఐ5 ఎం60 ఎలక్ట్రిక్ సెడాన్ ఆవిష్కరణ



ముంబయి : ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ బిఎండబ్ల్యు తన బిఎండబ్ల్యు ఐ5 ఎం60 ఎలక్ట్రిక్ సెడాన్‌ను ఆవిష్కరిం చింది. తొలిసారి 5 సీరిస్‌లో వి ద్యుత్ కారును విడుదల చేసినట్లు సోమవారం తెలిపింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.1.20 కోట్లుగా నిర్ణయించింది. ఒక్క సారి ఛార్జింగ్ చేస్తే 516 కిలోమీటర్లు ప్రయా ణించవచ్చని తెలిపింది. 3.8 సెకండ్లలోనే గంటకు 100 కిలోమీటర్ల వేగాన్ని పుంజుకోగలదని వెల్లడించింది. గంటకు 230 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదని తెలిపింది.

నేడు స్టాండర్డ్ క్యాపిటల్ బోర్డు భేటీ

హైదరాబాద్ : ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉన్న స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ బోర్డు ఏప్రిల్ 30న భేటీ కానున్నట్లు తెలిపింది. ఈ సమావేశంలో ప్రత్యేక డివిడెండ్ ప్రకటనను పరిశీలించే అవకాశం ఉందని పేర్కొంది. అదే విధంగా ప్రిఫరెన్షియల్ ఇష్యూ, రైట్స్ ఇష్యూ ఏదైనా ఇతర మోడ్ ద్వారా ఈక్విటీ షేర్లు, కన్వర్టబుల్ సెక్యూరిటీల జారీని కూడా బోర్డు పరిశీలిస్తుందని ఆ వర్గాల సమాచారం. స్టాండర్డ్ కాపిటల్ విభిన్న శ్రేణి వ్యక్తిగత రుణాలను అందిస్తుంది. ఆర్థిక సహాయాన్ని కోరుకునే వ్యాపారాల కోసం కంపెనీ సౌకర్యవంతమైన ఓవర్‌డ్రాఫ్ట్ ఎంపికలతో వ్యాపార రుణాలను పొడిగిస్తుందని పేర్కొంది.

టొయోటా ఉంచి కొత్త రుమియోన్



న్యూఢిల్లీ : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) తన కొత్త గ్రేడ్ జి-ఎటి టొయోటా రుమియన్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.13 లక్షలుగా నిర్ణయించింది. ముందస్తుగా రూ.11,000తో బుకింగ్స్‌ను తెరిచినట్లు తెలిపింది. కాగా మే 5 నుంచి డెలివరీలను ప్రారంభించినట్లు వెల్లడించింది. 1.5 లీటర్ల కె సీరిస్ పెట్రోల్ ఇంజిన్‌తో ఆవిష్కరించింది.

స్టార్టప్‌ల కోసం వైఇఎ రూ.50 కోట్ల ఫండ్

ముంబయి: భారతీయ స్టార్టప‌లలో రూ.50 కోట్ల వరకు పెట్టు బడి పెట్టడానికి యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ (వైఇఎ), మాగ్నిఫిక్ క్యాపిటల్ ట్రస్ట్‌లు ముం దుకు వచ్చాయి. ఇందుకోసం ఇరు సంస్థలు భాగస్వామ్యం కుదుర్చు కున్నా యి. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వైఇఎ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నామని యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాకర్ అలపాటి పేర్కొన్నారు. భారత స్టార్టప్ లకు మద్దతును అందించనున్నామన్నారు.

హైసియా కొత్త అధ్యక్షుడిగా ప్రశాంత్ నందెళ్ల



హైదరాబాద్ : హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) 32వ వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షుడిగా ప్రశాంత్ నందెళ్లను ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఆయన ఫస్ట్‌సోర్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఉన్నారు. 2024–26 కాలానికి హైసియా అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. ఇంతక్రితం ఆయన అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ హైదరాబాద్ (సెజ్) అండ్ ఇండోర్ క్యాంపస్ హెడ్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ హెడ్ మనీషా సాబూ నుంచి కొత్త బాధ్యతలను స్వీకరించారు. నూతన వైస్ ప్రెసిడెంట్‌గా బిపిన్ పెండ్యాల, ట్రెజరర్‌గా ఐజాక్ రాజ్ కుమార్, జనరల్ సెక్రటరీగా రామకృష్ణ లింగిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా వినయ్ అగర్వాల్ నియమతులయ్యారు.

చైనా నుంచి పెరిగిన భారత దిగుమతులు

న్యూఢిల్లీ : చైనా దిగుమతులపై ప్రేలాపణలు చేసే బిజెపి సర్కార్ ఆ దేశం ఉత్పత్తుల కొనుగోళ్లను మరింత పెంచింది. విదేశీ వస్తువులను భారీగా అడ్డుకుంటామని.. స్వదేశీ భజనా చేసే పాలకులు ఆచరణలో మరో విధంగా వ్యవహరిస్తున్నారు. పొరుగు దేశం చైనా నుంచి భారత్ దిగుమతులు అమాంతం పెరగడమే ఇందుకు నిదర్శనం. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023–24)లో చైనా నుంచి భారత్ 101.75 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.50 లక్షల కోట్లు) విలువ చేసే దిగుమతులు చేసుకుందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాలు చెబుతున్నాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 3.29 శాతం పెరిగాయి. చైనా నుంచి ఇతర ప్రపంచ దేశాల దిగుమతులు క్షీణించగా.. భారత దిగుమతులు పెరగడం గమ నార్హం. ఆ దేశానికి భారత ఎగుమతులు 8.07 శాతం పెరిగి కేవలం 16.67 బిలియన్ డాలర్లు (రూ.1.38 లక్షల కోట్లు)గా నమోదయ్యాయి. ఎగుమతులు తక్కువగా ఉండి.. దిగుమతులు పెరగడంతో భారత్‌కు 85 బిలియన్ డాలర్ల(రూ.7 లక్షల కోట్లు) పైగా వాణిజ్య లోటు నమోదయ్యింది. కాగా.. మరోవైపు 2023 క్యాలెండర్ సంవత్సరంలో చైనా దిగుమతులు 5.5 శాతం తగ్గాయి. భారత ఎగుమతులు 7.1 శాతం పెరిగాయి. ముడి ఇనుప ఖనిజం, పత్తి నూలు, క్వార్జ్, ముడి అల్యూమినియం ఉత్పత్తులు చైనాకు అధికంగా ఎగుమతి చేయబడ్డాయి. చైనా నుంచి దిగుమతి చేసుకున్న వాటిల్లో అన్ని రకాల మెషనరీలు ఉండగా.. వీటి వాటా 50 శాతంగా ఉంది. ప్లాస్టిక్, రసాయనాలు, స్టీల్, స్టీల్ ఉత్పత్తులు, ఎరువులు అధికంగా దిగుమతి అయ్యాయి.

విప్లవాత్మకమైన మార్పులకు సాధనాలు లలిత కళలు

శ్రమలోనే కళల మూలాలు : సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ



నవ తెలంగాణ - ముషీరాబాద్

సామాజికంగా విప్లవాత్మకమైన మార్పులకు బలమైన సాధనాలుగా లలిత కళలు దోహదం చేస్తాయని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కళా నిలయంలో సోమవారం తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో 9 రకాల భారతీయ నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ.. భారతీయ నృత్యాలు ఆధ్యాత్మిక ఆవరణలోనే కాదు ప్రజల అరుగుల మీద కూడా ప్రదర్శించినప్పుడే పలువురి ప్రశంసలు పొందుతాయని, దిన దినం అభివృద్ధి చెందుతాయని అన్నారు. కళలు ఎప్పుడూ ప్రజల ఆలోచన యజ్ఞంలోనే పాలుపంచుకోవాలని చెప్పారు. భారతదేశం ఎప్పుడూ ఏకశిలాఖండం కాదని, అది వైవిధ్యమైనదని తెలిపారు. భరతనాట్యం, కూచిపూడి మాత్రమే కాదు ఈ గడ్డ మీద తొమ్మిది రకాల భారతీయ నృత్యాలను తన సంస్కృతిలో ఇముడ్చుకుందని చెప్పారు. బహుళ సంస్కృతులు, బహుళ మతాలు సమిష్టి జీవనానికి ఘన చరిత్ర కలిగిన మన నృత్యాలు ప్రగతి పుష్పాలుగా పుయ్యాలన్నారు. కళల గురించి ఎవరికి ఏ అభిప్రాయాలున్నా కళలు ప్రజలకు చెందినవేనని, వాటి మూలాలు శ్రమలోనే ఉన్నాయని, అవి శ్రమజీవులకే చెందాలని అన్నారు. ఆ ప్రయత్నమే తెలంగాణ బాలోత్సవం అద్భుతంగా చేస్తున్నదని ప్రశంసించారు.

నటరాజ రామకృష్ణ శిష్యులు, అభినవ సత్యభామ నాట్య గురువు డా.కళా కృష్ణ మాట్లాడుతూ.. మన భారతీయ నృత్యాలన్నీ కాలానుగుణంగా పాటలకు శాస్త్రీయతను జోడించి అంతర్జాతీయ ఖ్యాతిని అందుకోవాలని, ప్రపంచ స్థాయికి ఒక చక్కటి సందేశాన్ని ఇవ్వాలని చెప్పారు. పిల్లల ప్రతిభాపాటవాలను వెలికి తీసే వేదికలను అందిస్తున్న తెలంగాణ బాలోత్సవానికి పిల్లలు రుణ పడి ఉంటారన్నారు. ఏనాడూ ఆది శివుడు ఢమరుకం ఆడించాడో.. నాట్యపు అడుగులు వేశాడో మనకు తెలియదు కానీ.. ప్రజల ఆలోచనలకు కొత్త దృష్టి కోణాన్ని చూపిన సుద్దాల అశోక్ రాసిన పాటకు నృత్యరూపం ఇచ్చిన నృత్యగురువు ఇందిర భారతీయతకే ఒక కొత్త కానుక ఇచ్చారన్నారు.

కల్చరల్ అంబాసిడర్ నృత్య గురువులు దీపికా రెడ్డి మాట్లాడుతూ.. ఊపిరి సలపని పోటీ చదువుల ఫ్యాక్టరీలలో ఉక్కిరి బిక్కిరవుతున్న పిల్లలకు తెలంగాణ బాలోత్సవం కాస్త ఊరటలా చక్కటి వేదికలు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షులు కె.సుజావతి అధ్యక్షత వహించారు. బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు వేదికపైకి ఆహ్వానించగా, బాలోత్సవం కార్యదర్శి ఎన్.సోమయ్య, నృత్య గురువులు రమణి సిద్ధి, ఇందిరా పరాశరం వీరభద్రం, జి.బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు మమత పాల్గొన్నారు.

ఏబీవీపీ దాడి దుర్మార్గం

● అది భావ ప్రకటనా స్వేచ్ఛకు ప్రమాదం :

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రచయితలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులపై ఏబీవీపీ మూకల భౌతిక దాడి దుర్మార్గమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటన విడుదల చేశారు. కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో సెక్యులర్ రైటర్స్ ఫోరం (సమూహ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సులోకి ఏబీవీపీ కార్యకర్తలు దూసుకొచ్చి కార్యక్రమంలో పాల్గొంటున్న రచయితలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదుల ప్రసంగాలను అడ్డుకోవడంతో పాటు, భౌతికదాడులకు పాల్పడ్డారని తెలిపారు. సదస్సు జరుగుతుండగా అక్కడి బ్యానర్‌ను చించడంతో పాటు, అసభ్య పదజాలంతో దూషిస్తూ వారి వద్ద ఉన్న పుస్తకాలు గుంజుకుని దౌర్జన్యానికి దిగారని పేర్కొన్నారు. ఈ దాడుల్లో కొంతమంది రచయితలు గాయపడ్డారని తెలిపారు. ఈ దుశ్చర్యలకు పాల్పడటం మానుకోవాలని హెచ్చరించారు. ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడిగా పరిగణించాలన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రజాస్వామ్యంలో పౌరులందరికీ వారివారి అభిప్రాయాలను వెల్లడించే హక్కు ఉంటుందని తెలిపారు. భిన్నాభిప్రాయాలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో చర్చలు జరపాలి తప్ప, ఈ విధమైన భౌతిక దాడులకు పాల్పడడం సరైందికాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు

● కురుమల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికార కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో తమకు రెండు సీట్లు ఇవ్వటంతో పాటు అన్నింటిలోనూ సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కురుమల ఆత్మీయ సమ్మేళనం తెలిపింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన సమ్మేళనంలో కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో 17 స్థానాల్లో అధికార పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించారు. అనంతరం హైదరాబాద్ రాష్ట్ర మొట్టమొదటి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొల్లూరు మల్లప్ప ఫోటోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల జోలికొస్తే బీజేపీ తోడ్కెలు తీస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, గద్వాల జెడ్పీ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్, సీనియర్ నేత అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

హస్తం గూటికి గుత్తా అమిత్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ హస్తం గూటికి చేరారు. సోమవారం హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి గుత్తా అమిత్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు

"సమూహ" కవులు, రచయితలపై ఏబీవీపీ దాడి దుర్మార్గం

తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఆనందాచారి



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమూహ కవులు, రచయితలపై ఏబీవీపీ దాడి దుర్మార్గమని తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లభాపురం జనార్దన, కె ఆనందాచారి, సహాయ కార్యదర్శి సలీమ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ, సెనెట్ హాలులో "లౌకిక విలువలు - సాహిత్యం" అనే అంశం మీద సదస్సు నిర్వహిస్తుండగా అప్రజాస్వామికంగా ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ మూకలు సదస్సులోకి వచ్చి కవులు, రచయితలను దుర్భాషలాడుతూ దాడికి పూనుకున్నారని తెలిపారు. నిలువరించిన వారిపై చేయి చేసుకున్నారని పేర్కొన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించే మతతత్వ శక్తుల చర్యను పౌరులు, ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని కోరారు. పోలీసుల సమక్షంలోనే కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీతలు పసునూరి రవీందర్, మెర్సీ మార్గరెట్, కవి నరేష్‌మార్ సూఫీ, టీపీఎస్కే నాయకుడు భూపతి వెంకటేశ్వర్లుపై దాడి చేయడం దుర్మార్గమని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమూహ సదస్సుపై దాడి హక్కులను హరించటమే..

తెలంగాణ, ఏపీ రచయితల, ప్రజాసంఘాలు

సమూహ సదస్సుపై మతోన్మాదులు దాడి చేయటం భావ ప్రకటనా స్వేచ్ఛ, హక్కులను హరించటమేనని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రచయిత, ప్రజాసంఘాలు, కవులు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాల మేరకు భావప్రకటనా స్వేచ్ఛలో భాగంగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం ఉన్నదని తెలిపాయి. దీన్ని సహించలేని మతోన్మాదులు రచయితలపై దాడులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశాయి. వెంటనే నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశాయి.

నేడు కరీంనగర్, వరంగల్, చేవెళ్లలో సీఎం పర్యటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం కరీంనగర్, వరంగల్, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు హుజూరాబాద్ జనజాతర సభకు ఆయన హాజరవుతారు. సాయంత్రం నాలుగు గంటలకు భూపాలపల్లి జనజాతర సభలో పాల్గొంటారు. రాత్రి ఏడు గంటలకు బాలాపూర్, బడంగ్‌పేట్ కార్నర్ మీటింగ్‌కు ముఖ్యమంత్రి హాజరవుతారు. రాత్రి తొమ్మిది గంటలకు ఆర్కేపురం, సరూర్‌నగర్ కార్నర్ మీటింగ్‌లలో ఆయన పాల్గొంటారు.

అనతి కాలంలోనే రైతు రుణమాఫీ

● నర్సంపేట నియోజకవర్గానికి త్వరలో అభివృద్ధి ఫలాలు

● దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..:

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



నవతెలంగాణ-దుగ్గొండి

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకంలో భాగమైన రూ. 2 లక్షల రుణమాఫీని అనతి కాలంలోనే మాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు భరోసా ఇచ్చారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఓర్వలేక ఇటు బీఆర్ఎస్ పార్టీ, అటు బీజేపీ.. ప్రభుత్వంపై బురద చల్లుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నదని భరోసా కల్పించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.. యూపీఏ ప్రభుత్వ హయాంలో నర్సంపేట నియోజకవర్గాన్ని ప్రత్యేక నిధులు కేటాయించి జాతీయ రహదారులతో అభివృద్ధి చేశామని తెలిపారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే.. సేవకుడిలా పని చేస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఇందిరమ్మ ఫలాలను అందించే బాధ్యత తనదేనని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని భరోసా కల్పించారు. సమావేశంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రెల బాబు, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు, తాగునీటి కొరత అవాస్తవం

● 'ఉస్మానియా' ఘటనపై డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీలో విద్యుత్తు, తాగునీటి కొరత ఉందంటూ చీఫ్ వార్డెన్ తప్పుడు ప్రకటన చేశారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకు సంబంధించి కొంతమంది ప్రకటనలు ఇవ్వడం, సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో తాను విచారణకు ఆదేశించినట్టు తెలిపారు. విచారణ చేసిన అధికారులు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ప్రాథమిక నివేదికలో స్పష్టం చేశారని తెలిపారు. తాగునీరు, విద్యుత్తు కొరత మూలంగా మే ఒకటి నుంచి, 31 వరకు యూనివర్సిటీ హాస్టళ్లు, మెస్‌లు మూసి వేస్తున్నట్టు చీఫ్ వార్డెన్ ఒక ప్రకటన చేశారని, దీంతో విద్యా ర్థుల్లో ఆందోళన మొదలైనట్టు గమనించి తమ ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టిందని తెలిపారు. క్యాంపస్ లోని 33/11 కెవి సబ్ స్టేషన్ నుంచి రెండు ప్రత్యేక ఫీడర్ల ద్వారా నిరంతరం యూనివర్సిటీ మొత్తానికి విద్యుత్ సరఫరా జరిగిందన్న విషయం మీటర్ రీడింగ్ ల ద్వారా స్పష్టమైనట్టు అధికారులు వారి నివేదికలో పేర్కొన్నారని వివరించారు. వాస్తవాలు ధృవీకరించుకోకుండా తప్పుడు ప్రకటన చేసిన చీఫ్ వార్డెన్ కు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ద్వారా షోకాజ్ నోటీసు జారీ చేశామని తెలిపారు. యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. విద్యుత్తు, తాగునీటి సదుపాయాలను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ విద్యార్థులు ఏమాత్రం ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదనీ, నిశ్చింతగా ఉండి స్వేచ్ఛగా చదువుకోవాలని సూచించారు. హాస్టళ్లను ఖాళీ చేయాల్సిన అవసరం విద్యార్థులకు ఏమాత్రం లేదన్నారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది అధికారులు ప్రకటన చేసినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గతేడాది జారీ చేసిన ప్రకటన తమ వద్ద ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన బండ్లగూడ మాజీ మేయర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం, బండ్లగూడ మాజీ మేయర్ మహేందర్ గౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మహేందర్ గౌడ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

కాంగ్రెస్14 సీట్లు గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా..

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

● మాదిగలకు ఏ ముఖ్యమంత్రి చేయని అన్యాయం రేవంత్ రెడ్డి చేశారు

● మే 4న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు :ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ 14 సీట్లు గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగతో కలిసి ఆయన మాట్లాడారు. మాదిగ సామాజిక తరగతికి కాంగ్రెస్ తగిన ప్రాధాన్యత కల్పించకపోగా తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. మాదిగ జాతిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బొందపెట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఒకే కుటుంబంలో మాలలకు రెండు సీట్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో తాను 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తానని హెచ్చరించారు.మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. మాదిగలకు సీఎం రేవంత్ రెడ్డి చేసిన అన్యాయానికి వ్యతిరేకంగా మే 4న మోత్కుపల్లి నర్సింహులు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పెద్దఎత్తున నిరాహార దీక్ష, ధర్నా, 119 నియోజకవర్గాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. నాలుగు దశాబ్దాల కాలంలో ఏ ముఖ్యమంత్రి చేయని అన్యాయం రేవంత్‌రెడ్డి పాలనలోనే మాదిగలకు జరిగిందన్నారు. ఒకే కుటుంబానికి ఒకే టికెట్ అని చెబుతున్న కాంగ్రెస్ పార్టీలో వివేక్ కుటుంబానికి మూడు టికెట్లు ఎలా ఇచ్చారని, మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎంగా ఉండగా.. మల్లు రవికి టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వరంగల్‌లో ఎంతో మంది మాదిగ జాతి నాయకులు ఉండగా కడియం కావ్యకు టికెట్ ఎందుకు ఇచ్చారని.. సంపత్ కుమార్‌కి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. జగిత్యాలలో ఓడిపోయిన జీవన్ రెడ్డికి నిజామాబాద్ ఎంపీ టికెట్ ఇచ్చారని, అలంపూర్‌లో ఓడిపోయిన సంపత్‌కు నాగర్‌కర్నూల్ టికెట్ ఎందుకివ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి మాల సామాజిక తరగతితో కుమ్మక్కయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణ నాయకులు.. మాదిగ యువ నాయకులను ఎదగనీయకుండా అణచివేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎడవల్లి యాదయ్య, రాష్ట్ర అధ్యక్షులు నరేష్, నాయకులు సోమశేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ డీపీని వాడుకొని...

● ఫేక్ కాల్స్ చేస్తున్నారని సైబర్‌క్రైమ్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి డీపీని వాడుకొని ఫేక్ కాల్స్ చేస్తున్నారని నగర సైబర్ క్రైమ్ విభాగానికి సచివాలయం అధికారులు ఫిర్యాదు చేశారు. అక్రమంగా ఆమె డీపీని వాడుకొని సైబర్‌క్రైమ్ నేరస్థులు మోసాలకు పాల్పడే ప్రమాదమున్నదనీ, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో అధికారులు కోరారు. ఈ ఫిర్యాదుపై దర్యాప్తు జరుపుతున్నామని సైబర్‌క్రైమ్ పోలీసు అధికారులు తెలిపారు.

బాధితుడి కోటి రూపాయలు కాపాడిన సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం

ఒక వ్యక్తి బ్యాంకు అకౌంట్ నుంచి రూ. కోటి అక్రమంగా ట్రాన్స్‌ఫర్ అవుతుండగా.. రాష్ట్ర సీఐడీ సైబర్‌క్రైమ్ విభాగం వెంటనే అలర్ట్ అయ్యి కాపాడింది. సీఐడీ అదనపు డీజీ షికా గోయెల్ సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. నాచారానికి చెందిన హర్ష్ అనే వ్యక్తి ఫోన్‌కు అతని యాక్సిస్ బ్యాంక్ కరెంట్ అకౌంట్ నుంచి రూ.50 లక్షలు ట్రాన్స్‌ఫర్ అయినట్టు ఒక మెసేజ్ వచ్చింది. వెనువెంటనే ఒకదాని వెంట మరొకటిగా మరో రూ.50 లక్షలు, తర్వాత రూ.10 వేలు కూడా వేరే అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్టు మెసేజ్ వచ్చింది. తాను ఎలాంటి బ్యాంకు లావాదేవీలు నడపకుండానే తన అకౌంట్ నుంచి రూ.కోటి పది వేలు బదిలీ కావటం పట్ల హర్ష్ తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. వెంటనే అతను స్థానిక పోలీసులతో పాటు సైబర్‌క్రైమ్ విభాగానికి చెందిన సీఎఫ్‌సీఎఫ్ఏఆర్ఎం యాప్‌లో ఫిర్యాదు చేయటమేగాక 1930 ఎమర్జెన్సీ నెంబర్‌కు కూడా వెంటనే కాల్ చేసి తన అకౌంట్ నుంచి డబ్బు మాయమైన విషయాన్ని ఫిర్యాదు చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన సైబర్‌క్రైమ్ విభాగం పోలీసులు.. హర్ష్ అకౌంట్ నుంచి వేరే అకౌంట్‌కు తరలుతున్న డబ్బును సదరు బ్యాంకు అధికారులను అప్రమత్తం చేసి నిలిచిపోయేలా చర్యలు తీసుకున్నారు.

నాలుగు మాసాలకే ఓలా క్యాబ్స్ సీఈఓ రాజీనామా

● 10% మంది ఉద్యోగులకు ఎసరు..!

బెంగళూరు : ప్రముఖ క్యాబ్ సర్వీస్ సంస్థ ఓలా క్యాబ్స్‌లో బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలలకే ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) పదవికి హేమంత్ బక్షి రాజీనామా చేశారు. మరోవైపు సంస్థలో పని చేస్తున్న వారిలో 200 మంది ఉద్యోగుల్ని లేదా 10 శాతం మందిని తొలగించే ప్రక్రియ జరుగుతుందని సమాచారం.

సంస్థ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు వెళ్ళనుండున పొదుపు చర్యలకు పాల్పడుతోంది. ఐపిఒ కోసం మరో రెండు మూడు నెలల్లో సెబీకి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

వారంలో ఇంజినీరింగ్ కాలేజీల్లో తనిఖీలు పూర్తి

● అనుబంధ గుర్తింపు ప్రక్రియ వేగవంతం

● జేఎన్టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీల్లో నిజనిర్ధారణ కమిటీ (ఎఫ్ఎఫ్‌సీ)ల తనిఖీలు వారం రోజుల్లో పూర్తవుతాయని జేఎన్టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డి చెప్పారు. సోమవారం తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ జేఎన్టీయూ పరిధిలో 145 ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలున్నాయని అన్నారు. కాలేజీ లేదా కోర్సు మూసివేత కోసం దరఖాస్తులు రాలేదని వివరిం చారు. కోర్సుల కన్వర్షన్‌కు కొన్ని కాలేజీలు దరఖాస్తు చేశాయనీ, అవి పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. కొత్త కోర్సుల కోసం ఎనిమిది కాలేజీలు దరఖాస్తు చేశాయని అన్నారు. కాలేజీల్లో వసతులు, ల్యాబ్‌లు, అధ్యాపకులను పరిశీలించి వాటిపై నిర్ణయం తీసుకుంటామని వివరించారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. జినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ఆలస్యమైతే విద్యార్థులకు నష్టం కలుగుతుందన్నారు. కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడుకు వెళ్లిపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. లేదంటే రాష్ట్రంలోని ప్రయివేటు, డీమ్డ్ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు చేరతారని అన్నారు. ప్రయివేటు, ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీల్లో విద్యార్థులు చేరాలంటే తొందరగా అనుబంధ గుర్తింపు ఇవ్వాల్సి ఉంటుం దన్నారు. ఆ తర్వాతే ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | ఏప్రిల్ 30, 2024 | www.navatelangana.com

'హజ్ యాత్రికులకు వ్యాక్సిన్, స్క్రీనింగ్ టెస్ట్'



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ముస్లింలకు పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం కింగ్ కోఠిలోని హైదరాబాద్ జిల్లా ఆసుపత్రిలో వ్యాక్సిన్, స్క్రీనింగ్ టెస్ట్ క్యాంప్ ను ప్రారంభించినట్టు ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ జి.రాజేంద్రనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్ లో హజ్ యాత్రి కులకు వ్యాక్సీన్లు క్వాడివాలెంట్ మెనింగోకోకల్ మెనింజైటిస్ టీకా, ఓపీవీ టీకా, సీజనల్ టీకా వంటి తదితర వ్యాక్సీన్లను నేటి నుంచి మే 8వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.ఈ అవకాశాన్ని హజ్ యాత్రికులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ జి.సాధన, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలతో కాంగ్రెస్ మోసం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



నవతెలంగాణ-గండిపేట్

అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారును పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం గండిపేట్ మండలం మణికొండ మున్సిపాలిటీలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజును గెలిపించాలని సూచించారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేయని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ఏ విధంగా చేస్తారని ప్రశ్నించారు. గత పదేండ్లలో కేసీఆర్ సర్కార్ రాజేం ద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసిందని గుర్తు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.

ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

- ఎంసీసీ ఫిర్యాదులను సమీక్షించిన ఎండీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

బోర్డు దష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో జలమండలి ఓ అండ్ ఎం అధికారులతో ఎంసీసీ(మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజల కు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీరు సమస్యలపై వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మరోవైపు రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మ్యాన్ హెూళ్లు ఉప్పొంగితే వెంటనే పూడిక తీయాలని, తీసిన వ్యర్థాల్ని (సిల్ట్) వెంటనే అక్కడ్నుంచి తొలగించాలని ఆదేశించారు. ఎక్కడైనా మ్యాన్ హెూళ్లు ధ్వంసమైతే వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని, మ్యాన్ హెూళ్ల కవర్లు కనిపించని స్థితిలో ఉన్నా వెంటనే కొత్త మూతలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంసీసీలో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం వివరాలపై ఆరా తీశారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. అనం తరం ఎస్టీపీలపైనా ఎండీ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డాక్టర్ ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఈఎన్సీ, ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కష్ణ, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, ఓఅండ్ఎం, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

- పీవైఎల్,పీఓడబ్ల్యు ప్రతినిధి బృందం
- గాంధీ ఆస్పత్రి సూపరిండెంట్ కు వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీ ఆస్పత్రిల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని పీవైఎల్‌పీఓడబ్ల్యు ప్రతినిధి బృందం అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో పరిశీలనలో భాగంగా ప్రభుత్వ గాంధీ ఆస్పత్రి సూపరిండెంట్ డా. రాజారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవైఎల్‌పీఓడబ్ల్యు ప్రతినిధి బృందం సభ్యులు మాట్లాడుతూ అవుట్ పేషెంట్స్, ఇన్ పేషంట్స్ లను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఓ.పి రిజిస్ట్రేషన్ అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసినా, భారీగా లైన్ నిలబడాల్సిస్తుందని ఆస్పత్రిలో రోజూ వారీగా రోగుల రద్దీ పెరుగుతుందని మందులు చాలా వరకు ఉచితంగా ఇస్తున్నా. కొన్ని అందుబాటులో ఉండడం లేదన్నారు. కొన్ని విభాగాల్లో పోస్టులు ఉన్నా భర్తీ చేయకపోవడంతో సూపరిండెంట్ చొరవతో వైద్య సేవలు అందించాల్సిస్తుందని తెలిపారు. ప్రభుత్వం గాంధీ హాస్పిటల్‌కి అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్, పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, డి. స్వరూప, పి.ఓ.డబ్ల్యు, పీవైఎల్ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు లక్ష్మీ భాయి, ఎం. రవి కుమార్, పి.వై.ఎల్ గ్రేటర్ హైద్రాబాద్ కార్యదర్శి బి.ఎస్ కృష్ణ, నగర నాయకులు పుష్ప, బంగారి శ్రీనివాస్, భీమేష్, నర్సింహ పాల్గొన్నారు.

కవులు, రచయితలపై ఏబీవీపీ దాడి హేయమైన చర్య

- పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

కాకతీయ విశ్వవిద్యాలయంలో సెక్యూలర్ రైటర్స్ ఫోరం (సమూహ) ఆధ్వర్యంలో కవులు, రచయితలు నిర్వహించిన రాష్ట్ర సదస్సును మతోన్మాద ఏబీవీపీ మూకలు అడ్డుకోవడం అప్రజాస్వామికం. ఇంద్ర సాహిత్య అవార్డు గ్రహీతలైన పసునూరి రవీందర్, మెర్సీ మార్గరేట్, ప్రొ. కాత్యాయిని విద్మహే , రచయితలు నరేష్ కుమార్ సూఫీ, స్కైబాబ, భూపతి వెంకటేశ్వర్లు లను అసభ్య పదజాలంతో దూషిస్తూ వారి పై దాడి చేసిన మూకలను శిక్షించాలని పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీ పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్యయుతంగా వర్సిటీ అనుమతులు తీసుకొని కాకతీయ యూనివర్సిటీలో సభను నిర్వహిస్తుండగా యూనివర్సిటీకి సంబంధంలేని వ్యక్తులు, ఏబీవీపీ మూకలు సభ జరుగుతున్న హాల్‌లోకి చొరబడి మైక్ విసిరేసి, బ్యానర్ చింపి గందరగోళం సృష్టించారు. పోలీసుల ఎదుటే సమూహ రాష్ట్ర కో కన్వీనర్ నరేష్ కుమార్ సూఫీ పై దాడి చేశారు. గతంలో కూడా ఇదే యూనివర్సిటీలో పోలీసు వాహనంలో ఉన్న బైరి నరేష్‌పై ఇలాంటి వారు దాడి చేసిన ఘటనలు కూడా ఉన్నాయని కావున తక్షణమే దాడి చేసిన వారిని శిక్షించాలనీ, యూనివర్సిటీలలో అకడమిక్ వాతావరణాన్ని కాపాడాలని కోరారు.

నాంపల్లి ఏరియా ఆస్పత్రి ఆర్ఎంఓ డా.రమ ఉద్యోగ విరమణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి డాక్టర్ ఏ.రమా ఉద్యోగ విరమణ సందర్భంగా ఆమెకు పూల బొకే అందించి ఘనంగా సన్మానిస్తున్న డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జ్ కేశవ్, ప్రసన్న, షీరిన్, మహేష్, అశ్విత, సెంటర్ ఎగ్జిక్యూటివ్ సుభాషిణి తదితరులు



కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ కు ఓటు వేసి గెలిపించాలని మోండా మార్కెట్ లోని ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ గుప్తా, మమత సంతోష్ గుప్త తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అభ్యర్థులు ఫైనల్..గెలిచేదెవరో..!

- గ్రేటర్‌లోని నాలుగు స్థానాలకు 140 మంది పోటీ
- మొత్తం 292 నామినేషన్లు.. 125 తిరస్కరణ
- 27 మంది అభ్యర్థుల ఉపసంహరణ
- ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్యే పోటీ
- స్వతంత్రులకు గుర్తుల కేటాయింపు







నవతెలంగాణ-సిటీబ్యూరో

నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. దీంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ఫైనల్ అయ్యారు. గ్రేటర్ పరిధిలోని నాలుగు లోక్‌సభ స్థానాల నుంచి ఎన్నికల బరిలో 140 మంది అభ్యర్థులు నిలిచారు. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల పార్లమెంట్ స్థానాలకు మొత్తం 292 నామినేషన్లు దాఖలు కాగా, అందులో 125 తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 167 అభ్యర్థుల్లో సోమవారం సుమారు 27మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో మిగిలిన ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థులతో పా టు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థులు ఫైనల్ కాగానే స్వతంత్రులుగా ఎన్నికల బరిలో నిలిచిన వారి కి ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో 15 మంది పోటీ పడుతున్నారు. మొత్తం 24 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ముగ్గురి నామినేషలను పరిశీలన సందర్భంగా తిరస్కరిం చారు. మిగిలిన 21 మంది అభ్యర్థుల్లో ఆరుగులు తమ నామినేషన్లు ఉపసంహరించు కున్నారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ బరిలో 75 మంది అభ్యర్థులు

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ పీఐ శ్రీవిద్య, డీఆర్వో వెంకటాచారి సమక్షంలో సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో హైదరాబాద్ పార్లమెంట్‌కు సంబ ంధించి 38 మంది అభ్యర్థుల్లో 8 మంది అభ్యర్థులు తమ తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో పోటీలో 30 మంది అభ్యర్థులు నిలిచారు. ఇక సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో ఒకరు తమ నామినేషన్ ఉపసంహరించుకోగా..45 మంది ఎన్నికల బరిలో నిలిచారు. మొత్తం ఈ రెండు లోక్‌సభ స్థానాలకు కలిపి 75 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇదిలావుంటే ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సాధారణ పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో సింబల్‌లను కేటాయించారు.

నామినేషన్లు ఉపసంహరించుకున్నవారు వీరే..

1. కుంకుడుపాల రవీందర్	- ఇండిపెండెంట్ అభ్యర్థి
2. మహమ్మద్ అక్రమ్ అలీ ఖాన్	- ఇండిపెండెంట్ అభ్యర్థి
3. మహమ్మద్ వహీద్ అలీ	-ఇండిపెండెంట్
4. ఏ రజని	- ఇండిపెండెంట్
5. సంజయ్ కుమార్ శుక్ల	- ఇండిపెండెంట్
6. గంధం సత్యనారాయణ	- ఇండిపెండెంట్
7. జి సుభాష్ చందర్ జీ	- ఇండిపెండెంట్
8. ఎస్ సూర్య ప్రకాష్ బి	- ఇండిపెండెంట్
9. మహమ్మద్ సిద్ధిఖ్	- ఇండిపెండెంట్

అడ్డాలపై ఎర్రజెండాలు ఎగరవేయాలి

- ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

చికాగో అమరుల త్యాగాలకు గుర్తుగా అడ్డాలపై ఎర్రజెండాలు ఎగరవేయాలని ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి కార్మిక లోకానికి సూచించారు. ఈ మేరకు సోమవారం 138వ 'మే-డే' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో పని భద్రత, పని గంటలు తగ్గింపు కొరకై పోరాటాలు చేసి అసువులు బాసిన చికాగో అమరవీరుల ఆశయ సాధన కొరకై పోరాడాలని సూచించారు.కార్మిక చట్టాలు, కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని ఆయన సూచించారు.కనీస వేతనం, పని భద్రత, హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం, ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం హైదరాబాద్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ చెట్టుకింద శ్రీనివాస్, ఇస్మామియా బజార్ అడ్డ అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు ఐలయ్య, కార్యదర్శి ఎల్లయ్య, నాయకులు వెంకటేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'అంకుర హెూమ్స్ ఐకాన్ వెస్ట్ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు కొని మోసపోవద్దు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అంకుర హెూమ్స్ ఐకాన్ వెస్ట్ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు కొని ప్రజలు మోసపోవద్దని బాధితుడు అమర్నీవి సూచించారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివాదా స్పద భూములలో కడుతున్న ఇండ్లను కొని మోసపోవద్దని ఆయన కోరారు. చేవెళ్లలోని ఫతేపుర గ్రామం, శంకర్ పల్లిలో సర్వే నంబర్ 21, 23, 24లో గల భూమిలో అంకుర హెూమ్స్ ఐకాన్ వెస్ట్ ప్రాజెక్ట్ యజమానులు డెవలప్ మెంట్ పేరుతో మొత్తం 11 ఎకరాల రెండు గంటల భూమిలో అక్రమ కట్టడాలు కడుతున్నారని చెప్పారు. ఈ భూమికి సంబంధించి రంగారెడ్డి జిల్లా కోర్టులో కేసు నడుస్తుందని వివరించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర సీఎం ఎ. రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. తనను బిల్డర్ జైపాల్ రెడ్డి అనే వ్యక్తి చంపేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు.తనకు ఎలాంటి ప్రాణ నష్టం జరిగిన అది బిల్డర్లు జైపాల్ రెడ్డి, మాగంటి వెంకట రాఘవతో పాటు మా మామ బీరప్పలు పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ అక్రమ కట్టడాల విషయంలో సీబీఐ చేత దర్యాప్తు జరిపించాలని, ఈ కుంభకోణంలో సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

ఓటింగ్ శాతాన్ని పెంచాలి

- నోడల్ అధికారి శరత్‌చంద్ర
- నార్సింగ్‌లో అవగాహనా సదస్సు



నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతాన్ని మరింత పెంచాలని, ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని నియోజకవర్గ నోడల్ అధికారి బి.శరత్‌చంద్ర అన్నారు. సోమవారం నార్సింగ్ మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ పి.ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటుపై అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. ఓటు హక్కుపై యువతి యువకులు అవగాహన పెంచు కోవాలన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంతో పాటు మున్సి పల్ కార్యాలయంలో అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో శాని టేషన్ ఇన్స్‌స్పెక్టర్ నరేష్, మెంబర్స్ వెంకట్ నరేష్, లోకేశ్వర్, గిరిధర్, కొండల్‌రెడ్డి, దశరథ్, వినయ్, కుమార్, మధు, వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు, శానిటేషన్ జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీతో సికింద్రాబాద్ పార్లమెంటు కైవసం చేసుకుంటాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

సికింద్రాబాద్ పార్లమెంట్ సీటును అత్యధిక మెజారిటీతో కైవాసం చేసుకుంటామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్ లంబడి తాండ తదితర బస్తీలో, బోలక్ పూర్ డివిజన్‌లోని శివాలయం చౌరస్తాలో ఇంటింటి ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీ పథకాలను నమ్మేస్థితిలో ప్రజలు లేరని ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించుకుంటామని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని కేంద్ర మంత్రిగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో కనీస చొరవ చూపలేదని కేవలం పర్యటనకు మాత్రమే పరిమితమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి, యువ నాయకులు ముఠా జయసింహ, మహేశ్వర్, బోలక్ పూర్ డివిజన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, శంకర్ ముదిరాజ్, ముచ్చుకుర్తి ప్రభాకర్, ముదిగొండ మురళి కొండా శ్రీధర్ రెడ్డి, రేషం మల్లేష్, జనార్దన్ గౌడ్, సిరిగిరి శ్యామ్, కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వేసవి కాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

- మహారాజ్ గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.రామ్ చందర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

వేసవి కాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మహారాజ్ గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.రామ్ చందర్ అన్నారు. సోమవారం మహారాజ్ గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎండాకాలంలో పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలకు ఆశావర్కర్లతో ఇంటింటికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. వేడిని తట్టుకునేందుకు ఇంట్లో వాతావరణం చల్లగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్ల తాగడం ఆరోగ్యానికి మంచిదని సూచించారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలన్నారు. ఆహారంలో తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. పసి పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా చూసుకోవాలన్నారు. చిన్న పిల్లలకు తల్లి పాలు తప్పని సరిగా పట్టించాలని చెప్పారు. వృద్ధులు, గర్భిణులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల న్నారు. అలాగే అత్యవసర సమయాల్లోనే బయటకు వెళ్లాలన్నారు. ప్రజలు తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని, పోషకాలుండే పుచ్చకాయ, ద్రాక్ష, కర్బూజ లాంటి పండ్లరసాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవడం శరీరంలో వేడి తగ్గడంతోపాటు విలు వైన పోషకాలు లభిస్తాయన్నారు. కీరదోష, క్యారట్, బీట్రూట్ లాంటి పచ్చికూర గాయలను తీసుకో వాలని సూచించారు. తమ ఆస్పత్రిలో బీపీ, షుగర్, థైరాయిడ్ వ్యాధులకు మందులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వ హించి అవసరమైన వారికి మందులను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అనిత, సంజీవ, ఆశావర్కర్లు పద్మ ,రేఖ, జయసూర్య, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఏక్త పార్టీకు ప్రెషర్ కుక్కర్ సింబల్ కేటాయింపు

- ప్రజా ఏక్త పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వరుసగా రెండోసారి ప్రజా ఏక్తా పార్టీ ప్రెషర్ కుక్కర్ సింబల్ ను సాధించడం పట్ల ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థులకు ప్రెషర్ కుక్కర్ సింబల్ కేటాయించడం పట్ల హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం అభ్యర్థి తులసి గుప్తా సంతోషం వ్యక్తం చేస్తూ గౌలిగూడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సత్కరించి, మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా బోనాల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. తమ పార్టీ అధికారంలోకి వస్తే దేశంలో మౌర్య స్వర్ణ యుగాన్ని తిరిగి తీసుకువస్తామన్నారు. గతంలో మనం విడిచిపెట్టిన మౌర్య స్వర్ణ యుగాన్ని తిరిగి తీసుకువచ్చేందుకు ప్రజలంతా ఏకమై నిస్వార్థమైన సేవలకు ప్రతీకగా నిలిచిన ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటు ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో వరుసగా రెండోసారి ప్రెషర్ కుక్కర్ గుర్తు సాధించడమే ప్రజా ఏక్తా పార్టీ తొలి విజయమన్నారు. ఈ కార్యక్రమంలో హైదరా బాద్ లోక్ సభ అభ్యర్థి తులసి గుప్త, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆలయ నిర్మాణానికి కార్పొరేటర్ శంకుస్థాపన

నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట డివిజన్ పరిధిలోని క్రాంతినగర్ కాలనీలో వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు సోమవారం వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ శంకుస్థాపనలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ కుమ్మెర సత్యనారాయణ, సభ్యులు ఆనంద్, సత్య నరేందర్, జనార్ధన్, శ్రీనివాస్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు జ్యూస్ పంపిణీ

నవతెలంగాణ - సిటీబ్యూరో



మండుతున్న వేసవిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఎండ వేడికి ఇబ్బంది పడుతున్న పాదచారులు, వాహనదారులకు చల్లటి జ్యూస్ ను అందించినట్టు స్త్రై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్ తెలిపారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సామజిక సేవలను నిర్వహిస్తున్న స్త్రై ఫౌండేషన్ కు ఆర్టీసీ సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ, చల్లటి జ్యూస్ ను అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం, హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాకేశ్ భవానికి ఉగాది ప్రతిభా పురస్కారం

నవతెలంగాణ-హయత్ నగర్

సామాజిక సేవా విభాగంలో కవి, రచయిత, గాయకులు, హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ చింతల రాకేశ్ భవాని ఉగాది ప్రతిభా పురస్కారం అందుకున్నారు. బేగంపేటలోని ప్లాజా ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఉగాదిని పురస్కరించుకొని 2024 సంవత్సరానికి గాను ఉగాది ప్రతిభా పురస్కారాన్ని 'స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు ఆకెళ్ల రాఘవేంద్ర, ప్రముఖ టెన్నిస్ కోచ్ గణేశ్ రామన్, యువభారతి వ్యవస్థాపకులు ప్రొఫెసర్ విశ్వనాథం, వైద్యులు డా.హరికుమార్, డా.ప్రతిమా రెడ్డి, రామలింగారెడ్డి, అంజిరెడ్డి, శేఖర్ బాబులు రాకేశ్ భవానికి అందజేశారు. ఈ సందర్భంగా డా. చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ ఉగాది సేవా ప్రతిభా పురస్కారం -2024 నకు ఎంపిక చేసిన సెలెక్షన్ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా 'స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్' శామ్యూల్ రెడ్డి వ్యవహరించారు. అనంతరం రాకేశ్ భవానిని కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తాం

- విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- రాచకొండ సీపీ తరుణ్ జోషి



నవతెలంగాణ - సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. విధుల్లో అలసత్వం వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం సభ్యుల పనితీరు, కేసుల నమోదులో, సెక్షన్ల అమలుతీరులో తీసుకోవలసిన జాగ్రత్తలపై రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సమీక్షా సమావేశం నిర్వహించారు. నేరెడ్మెట్ సీపీ ఆఫీసులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో 29 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 25 స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీంల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది తమకు కేటాయించిన విధులను అలసత్వం లేకుండా నిర్వర్తించాలని ఆదేశించారు. సీ- విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను రిటర్నింగ్ అధికారికి పంపించాలని, పరిష్కారానికి వంద నిమిషాల సమయం మాత్రమే ఉంటుందని గుర్తు చేశారు. అన్ని రకాల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు, రాజకీయ పార్టీల ర్యాలీలు, బహిరంగ సభలు లేదా వారు చేసే ఇతర ప్రధాన ఖర్చులను వీడియో సర్వైలెన్స్ టీమ్ సహాయంతో వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. వీడియో సర్వేలెన్స్ బృందాలు కూడా విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, వారు అందుబాటులో లేని సమయంలో సిబ్బంది తమ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లను ఉపయోగించి కూడా వీడియోలు రికార్డు చేయవచ్చని తెలిపారు.

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం పంపిణీ, లంచం లేదా సంఘ వ్యతిరేక శక్తుల కదలికలు లేదా ఆయుధాలు, ప్రేలుడు పదార్థాల తరలింపు వంటి ఫిర్యాదులు వచ్చిన సమయంలో వెంటనే స్పందించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు వెంటనే నేరస్థలానికి చేరుకోవాలని, లేని పక్షంలో తక్షణమే స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్‌కు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల సమయంలో ప్రజలతో దురుసుగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. తమ రోజు వారీ పనితీరును ప్రతి రోజూ సంబంధిత ఉన్నతాధికారికి పంపించాలని ఆదేశించారు. వాహనాల తనిఖీ సమయంలో మహిళా సిబ్బంది మాత్రమే మహిళలను తనిఖీ చేయాలన్నారు. ఆర్టీసీ బస్సులతోపాటు కార్లు, బైకులు, ప్రైవేటు ప్రయాణికుల బస్సులు, ఇతర వాహనాలను అన్నిటినీ తనిఖీ చేయాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన వివరాలు లేకుండా యాభై వేల పరిమితికి మించి తరలిస్తున్న అక్రమ నగదును ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసి, సదరు వ్యక్తుల వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ఉద్దేశంతో తరలిస్తున్న పదివేల రూపాయల పరిమితికి మించిన బహుమతులు, చీరలు, క్రికెట్ కిట్ల వంటి ఆట వస్తువులను ఇతర నిషేధిత వస్తువులను సీజ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటామని, విధుల్లో అలసత్వం ప్రదర్శించే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాటిల్ సంగ్రామ్ సింగ్ గణపత్రావ్, ఎలక్షన్ సెల్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ నరేందర్ గౌడ్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి



- డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి అన్నారు. కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ సోమవారం ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆకర్షణీయమైన పథకాల పేర్లతో అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతుందన్నారు. కానీ పథకాలను అమలు చేయలేదని ఆరోపించారు. అందుకే కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, పంతంగి మాధవి, నాగరాజు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.





'కార్నర్ మీటింగ్'ను

విజయవంతం చేద్దాం

టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా.. మహేశ్వరం నియోజకవర్గ రామకృష్ణాపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్ సభకు విజయవంతం చేద్దామని టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆర్కే పురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్నర్ మీటింగ్ సభకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. ఈ సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, నాయకులు రమేష్ నేత, జ్ఞానేశ్వర్ యాదవ్, యాదవ రెడ్డి, కళ్యాణ్ యాదవ్, నబి, కిరణ్, శ్రీశైలం పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ యాకూత్‌పురా నియోజకవర్గం హబీబ్ నగర్‌కు చెందిన సికిందర్ కుమారుడు మహమ్మద్ ఆజాజ్ వృత్తి రీత్యా ఆటో డ్రైవర్‌గా పని చేసేవారు. ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికించారు. అయినా ఫలితం లేదు. వెంటనే అతని కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్‌లో ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రాష్ట్రంలో వ్యతిరేకత వెల్లువెత్తుతోందని పేర్కొన్నారు. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. బలహీనవర్గాలు, రైతులు, గ్రామీణ ప్రజల ప్రతినిధిగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ తిరుగులేని విజయం సాధించబోతున్నారని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలవబోయే మొదటి సీటు భువనగిరేనని అని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల వ్యవధిలోనే విపరీతమైన ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మరోసారి ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ చేస్తున్న కుటిల యత్నాలను ప్రజలు గమనించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన మంచి పనులనూ కొనసాగించలేని దుస్థితిలో కాంగ్రెస్ ఉందని విమర్శించారు.

భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ తనకు ఓటేసి గెలిపిస్తే.. ప్రజా సేవలో ముందు ఉంటానని హామీ ఇచ్చారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఎన్నికలప్పుడే దేవుళ్లు గుర్తుకు వస్తారని, మతం పేరుతో రాజకీయాలు చేసే అలాంటి పార్టీలను ప్రజలు నమ్మొద్దని కోరారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 12 నుంచి 14సీట్లు గెలవబోతున్నామని అన్నారు. ఈ రోడ్ షోలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కందాడ లక్ష్మారెడ్డి, సామ సంజీవ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, కాకుమాను చిన్నయ్య, సత్తు వెంకట రమణా రెడ్డి, చెవుల దశరథ, మేతరి అంజయ్య, మేతరి అశోక్, ఏనుగు ఆనంద్ రెడ్డి, రమావత్ కళ్యాణ్ నాయక్, కొంద్రు మల్లేష్, కొంద్రు శ్రీనివాస్, తాళ్లపల్లి మోహన్ గుప్తా, బొక్క గౌతమ్ రెడ్డి, గుండ్ల రాజిరెడ్డి, నిట్టు జగదీశ్, జెర్కోని రాజు, వట్నాల ధనుంజయ గౌడ్, బహుదూర్ నాయక్, బొడ్డు శ్రీనివాస్, తావుల శ్రీనాథ్, రాయబండి శ్రీకాంత్ చారి, గౌని వినోద్ గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బండి మధుసూదన్ రావు ప్రజలను అన్నారు. విజయపురి కాలనీలో సోమవారం అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గట్ల రవీంద్ర ఆధ్వర్యంలో గడప గడపకూ తిరుగుతూ ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ దశాబ్దాలుగా తాము కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పని చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. అందుకే రంజిత్ రెడ్డిని గెలిపించి.. రాహుల్ గాంధీకి చేవెళ్ల పార్లమెంట్‌ను బహుమతిగా ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ టీసీ నాయకుడు గట్ల రవీంద్ర, యాదవరెడ్డి, దుర్గ ప్రసాద్, ఏవి.రావు, ఆనంద్ కుమార్, గోపాల్ రావు, నాగేష్, సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రంజిత్ రెడ్డిని లక్షకు పైగా మెజార్టీతో గెలిపిస్తాం

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని లక్షకు పైగా మెజార్టీతో గెలిపిస్తామని రంగారెడ్డి జిల్లా సీనియర్ మైనార్టీ నాయకుడు ఎస్కే. మహమ్మద్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి సూచనల మేరకు ఆర్కేపురంలోని ఎన్టీఆర్ నగర్ ఫేజ్ -1లో సోమవారం గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. వందరోజుల పాలనలోనే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎండీ రఫిక్ బాబా, ఎస్కే అక్బర్, పాషా, ఇస్మాయిల్, జహంగీర్, హైమద్, పటేల్, షేక్ నబి, కిరణ్, శ్రీశైలం, కవిత, సంతోష, మాధవి, శిరీష, లావణ్య, మమత పాల్గొన్నారు.





నాగోల్‌లో

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - నాగోల్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం నాగోల్



డివిజన్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నాగోలు డివిజన్లోని జైపూర్ కాలనీ, ఫతుల్లా గూడ, నువ్వుల బండ, బ్లైండ్స్ కాలనీ, 58 సర్వే నంబర్ కాలనీలలో పర్యటిస్తూ, ఓటర్లను కలుస్తూ.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి, పట్నం సునీతా మహేందర్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ముద్రగౌని రామ్మోహన్ గౌడ్, నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మంజులా రెడ్డి, నాగోల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు చెరుకు భవాని గౌడ్, చిరంజీవి, జైపాల్ రెడ్డి, చెన్నా రెడ్డి, పుష్పలీల, అరవింద్, బ్రహ్మయ్య, రవి కుమార్, వినయ్, ప్రవీణ్, సీత, సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి : ఈటల రాజేందర్



నవతెలంగాణ - హయత్ నగర్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్, కొప్పుల నర్సింహా రెడ్డి నేతృత్వంలో మన్సూరాబాద్ డివిజన్, చంద్రపురి కాలనీ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ ఆవరణలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరును వివరించి.. మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పాలకమండలి ఎటువంటి మచ్చ లేకుండా పరిపాలిస్తుందని, దేశంలో ఎన్నో సంస్కరణలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మళ్లీ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కావాలని అందులో భాగస్వామిగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, వివిధ కాలనీల సంక్షేమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ- సంతోష్ నగర్

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బాల భాస్కర్ అన్నారు. హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు సోమవారం వీడ్కోలు పార్టీని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు బంగారు భవిష్యత్ విద్యతోనే అని అన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాదన్నారు. దృఢ సంకల్పంతో తమ లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. నవ సమాజం, దేశ పురోగతి అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని కోరారు. నేటి సమాజాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు శుక్ల, శంకర్, భాస్కర్, లతా రాణి, శ్రీనివాస్, తిరుపతి, సుజాత, శాంతి, సుధా, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలనలో అసంతృప్తితో ఉన్న ప్రజలు



- మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ మూసాపేట్ డివిజన్ యాదవ బస్తీ, జనతా నగర్‌లలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో, ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలను మోసం చేసిందని, పేదలకు 500 కే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామని మాట తప్పారని, ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలన పై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుందర్, తుకారాం, విష్ణు, రాజు, రవి సింగ్, వెంకటస్వామి, జైరాజ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రనగర్‌లో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బాలానగర్ డివిజన్‌లోని చిత్తారమ్మ బస్తీ, కోమటి బస్తీలలో డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. సోమవారం నిర్వహిం చిన పార్లమెంట్ ఎన్నికల డోర్ టూ డోర్ పాదయాత్ర ప్రచార కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మల్కాజిగిరి అభివృద్ధి కోసం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

మేడేను జయప్రదం చెయ్యండి



- కార్మికులకు ఏఐటీయూసీ నాయకుల పిలుపు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

138వ మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఏఐటీయూసీ పిలుపునిచ్చారు. సోమవారం షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దేశాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల్లోని కార్మికులు పాల్గొనే ఏకైక కార్యక్రమం మేడేనని అన్నారు. అందులో భాగంగానే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్మికులు కూడా మేడే కార్యక్రమాల్లో పాల్గొని నాటి అమరుల త్యాగాలను గుర్తుచేసుకుంటు రాబోయే రోజుల్లో కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి చేయాల్సిన కార్యక్రమాలను చర్చించుకున్నారు. కార్మిక రాజ్య స్థాపన కొరకు నడుంబిగిద్దామని అందుకోసం అన్ని శాఖల కార్యదర్శులు తగు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. 8 గంటల పనిదినాలు కోసం, రూ. 24 వేలు కనీస వేతనాల కోసం, ప్రతీ కార్మికుడికి ఉద్యోగ భద్రత కొరకు, ఈఎస్ఐ, పెన్షన్ అమలు కొరకు పోరాడాలని పేర్కొన్నారు. ఈ సదుపాయాలు కలగాలంటే కేవలం కార్మిక రాజ్యం స్థాపన ద్వారానే సాధ్యం కావున ప్రతీ ఒక్కరు లక్ష్యాల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం, సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్ రావు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా అక్రమ షెడ్ల నిర్మాణాలు

- కూల్చిన చోటనే తిరిగి అక్రమ నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ షెడ్ల నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ప్రధానంగా బహదూర్‌పల్లి ప్రైమ్ మార్క్ ప్రక్కన అనుమతులు లేని భారీ షెడ్ నిర్మాణం, అదేవిధంగా బౌరంపేట్ సర్వీస్ రోడ్ పక్కన మరో భారీషెడ్డు నిర్మాణం, సారే గూడెం వెళ్లే మార్గంలో రెండు భారీ షెడ్ల నిర్మాణాల పై అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టిన, మరల తిరిగి పనులు చేపడుతున్నారు. ఇవి ఇలా ఉండగా... ఇటీవల గండి మైసమ్మ చౌరస్తా సమీపం టింబర్ డిపోలో అక్రమ భారీ షెడ్ నిర్మాణం చేపట్టడంతో అనుమతులు లేవని టి.పి.ఓ అధికారి సంజున కూల్చి వేయడం జరిగింది. మరల వారం గడవకముందే అదే అక్రమ షెడ్డు పనుల చేపట్టడం గమనార్హం. ఈ తతంగమంతా మున్సిపల్ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని చైన్ మెన్‌ల సహాయ సహకారాలు అందించడంతోనే అక్రమ షెడ్ల నిర్మాణ పనులు జోరందుకుంటున్నాయని, స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టే అక్రమ షెడ్ల నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తారో లేదో వేచి చూడాలి

కాంగ్రెస్‌కు దళిత వికాస సమితి సంపూర్ణ మద్దతు



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ దళిత వికాస సమితి తన సంపూర్ణ మద్దతును కాంగ్రెస్ పార్టీకి ప్రకటించింది రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ ఇతర సభ్యులు సోమవారం బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్పష్టం చేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌ను కలిసి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తమ మద్దతును సునీత మహేందర్ రెడ్డికి ఇవ్వనున్నట్టు తెలియజేశారు. దళితులకు కాంగ్రెస్ చేసిన సేవలను గుర్తిస్తూ రూపొందించిన కరపత్రాన్ని సమితి సభ్యులతో కలిసి బండి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో దళితులకు ఏదైనా మేలు జరిగిందంటే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ పార్టీ అన్నారు. దళితులకు పక్కా ఇండ్లు, భూముల పంపిణీ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు వంటి ప్రయోజనాలన్నీ కాంగ్రెస్ హయంలోనే జరిగాయని అన్నారు. పార్టీ ద్వారా పొందిన ప్రయోజనాలను గుర్తుంచుకుని మళ్లీ తమ మద్దతును కాంగ్రెస్ పార్టీకి ప్రకటించడం అభినందనీయం అన్నారు. సమితి అధ్యక్షుడు సిద్ధార్థ మాట్లాడుతూ దళితుల కోసం 12 అంశాలతో కూడిన డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు అన్నారు. ఇండ్లు లేని దళితులకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు, ఇంటి నిర్మాణానికి 6, ఆర్థిక సహాయం అసైన్డ్ భూముల పునరుద్ధరణ భూములపై యాజమాన్య హక్కు అంబేద్కర్ భాగంగా రూ. 12 లక్షల ఆర్థిక సహాయం జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధుల కేటాయింపు ఉంటే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ హయాంలోని దళితులకు దక్కాయన్నారు. జనాభా ప్రాతిపదిక ఏబిసిడిలు వర్గీకరించి ఎస్సీ ఉపకులాల న్నింటికీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేయగలదన్నారు. అందుకే తాము పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి. మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, శంకర్, లక్ష్మి పీటర్, మీసాల రవి,

రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలి



- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని మాధవి నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ బలపరిచిన పార్లమెంటు మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎంతో అభివృద్ధి చేశారని, రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే మల్కాజిగిరిని మరింత అభివృద్ధి చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, రాజ్ కుమార్ జహీర్ భాయ్, సీనియర్ నాయకుడు కన్నయ్య, అశోక్, ఉమావతి గౌడ్, రహిమ కుమార్, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో విద్యా సంవత్సరం ముగింపు ఉత్సవాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ సర్కిల్ 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరం ముగింపు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ.శ్రీనివాస్ గౌడ్ ముందుగా విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా బాధ్యతతో సంవత్సరకాలం ఎంతో ఓపికతో సహనంతో విద్యార్థిని , విద్యార్థులను తమ బోధనలతో తీర్చిదిద్ది భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేలా విద్యార్థుల్లో ప్రేరణ కల్పగ చేసి ప్రోత్సహించి విద్యాసంవత్సరాల విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ఎప్పుడు తరగతి గదిలో బిజీ షెడ్యూల్‌తో ఉండి విద్యార్థులకు పాఠాలు బోధిం చారు. కాబట్టి విద్యా సంవత్సరం చివరి రోజున ఉపాధ్యాయులు అంత్యాక్షరి పాటలతోనూ, నృత్యాలతోను ఆటపాటలతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు మండవ.శ్రీనివాస్ గౌడ్ ,కరెస్పాండెంట్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముగిసిన అనంతరం అసెంబ్లీ సెగ్మెంట్లలలో ఇవిఎం స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా అన్నారు. సోమవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి హెూలీ మేరీ కాలేజీలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ సెగ్మెంట్లు మల్కాజిగిరి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్ ఇవిఎంలను భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను తనిఖీ చేశారు. అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నిఘా ఉంచాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం చుట్టూ పహారా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కీసర ఎమ్మార్వో అశోక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



- పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని కూకట్‌పల్లి నియో జకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీకి నియోజ కవర్గంలో కోఆర్డినేటర్‌గా ఉన్న పిడికిటి గోపాల్ చౌదరి సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కూకట్‌పల్లి నియోజ కవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ నివాసంలో చౌదరికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుంది



నవతెలంగాణ-దుండిగల్

ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ ఎల్లవేళల కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ శ్రీనివాసం అపార్ట్‌మెంట్, తిరు సంకల్ప విల్లాస్, 7వ డివిజన్ శ్రీనివాస నగర్ పార్క్ నందు పార్టీ నాయకులు, కార్యకర్తలు కెఎస్ఆర్ అభిమానులతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులు వారికి ఉన్న సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా కోలను శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి, కాంగ్రెస్ పార్టీ ప్రజల అభివృద్ధి సమస్యలపై మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు



నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని దుండిగల్ మండలం ఎమ్మార్వో సయ్యద్ మతిన్ తెలిపారు. సోమవారం దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని సర్వేనెంబర్ 120 డి.పి పల్లిలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు రావడంతో కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూమినీ దళారుల వద్ద కొని మోసపోవద్దని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని ఖచ్చితంగా కూల్చివేస్తామని తెలిసిన నిర్మాణాలు చేపట్టడం సరికాదని చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ మహేందర్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలు అందరూ ఎంతో ఉత్సాహంగా, సంతోషంగా ఒక పండుగలా చేసుకునే ఎలక్షన్ కాన్వసింగ్ సమయంలో, 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న సీనియర్ కార్యకర్త, స్థానిక ఆల్విన్ కాలని డివిజన్, పిజెఆర్ నగర్ లో నివసించే కృష్ణ కుమారి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, శిరీష సత్తూర్ ఆమెని పరామర్శించి, రూ.5000 నగదు ఆర్థిక సాయమందించి, త్వరలో కోలుకొని మళ్లీ పార్టీలో ఉత్సాహంగా తిరగాలని, పార్టీకి తమ సేవలు చాలా ముఖ్యమని కృష్ణకుమారికి గుండె ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, పద్మ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- అంగన్ వాడీల 7 నెలల స్కూల్ కిరాయి, 3 నెలల వేతనాలు ఇవ్వాలి
- కూరగాయల బిల్లులు వెంటనే చెల్లించాలి
- అంగన్ వాడీలపై వేధింపులు అరికట్టాలి
- సీఐటీయూ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్ని కృష్ణన్



నవతెలంగాన-సిటీబ్యూరో

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి అని, అంగన్ వాడిల 7 నెలల స్కూల్ కిరాయి, 3 నెలల నేతలు ఇవ్వాలని, అంగన్ వాడిలపై వేధింపులను అరికట్టాలని సిఐటియు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్ని కృష్ణన్ డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం యూనియన్ కార్యదర్శి బి.శోభారాణి అధ్యక్షతన యాప్రాల్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడి స్కూల్ కిరాయి 7 నెలల నుంచి ఇవ్వడం లేదు అన్నారు. దీనివల్ల టీచర్లు వారికి వచ్చే జీతం నుంచే కిరాయికి చెల్లిస్తున్నారు అని తెలిపారు. జీతం కూడా రెండు నెలల నుంచి ఇవ్వడం లేదు అని, పెన్సిల్, పేపర్స్, జిరాక్స్ ,కూరగాయలు, గ్యాస్ డబ్బులు కూడా పెండింగ్ లో ఉన్నాయి అన్నారు.దీనివల్ల అంగన్వాడి టీచర్లు మానసికంగా, ఆర్థికంగా కుమిలిపోతున్నారని చెప్పారు. వెంటనే ప్రభుత్వం వారికి ఇవ్వాల్సిన బకాయి డబ్బులని చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లతో ఎలక్షన్ డ్యూటీ, సర్వే లాంటి అదనపు పనులు చేపిస్తున్నారని తెలిపారు. ఆన్లైన్ పేరు మీద వారికి నిద్ర లేకుండా పని చేపిస్తున్నారని, దీనివల్ల వారి ఆరోగ్యం చెడిపోతుందని, వారి కుటుంబంలో కలహాలు పెరుగుతున్నాయని, ఈ పని చెయ్యకపోతే మెమోలు ఇస్తామని బెదిరిస్తున్నారని, అందుకనే అధికారులు అంగన్వాడీ టీచర్లపై వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఎస్.పి.ఆర్ ట్రస్ట్ చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి పేర్కొన్నారు. దామద్వీప్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గాజులరామారం డివిజన్ అంబేద్కర్ నగర్‌లోని నిర్వహించిన అంబేద్కర్ జయంతి వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ జయంతి వారోత్సవ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతీ సంవత్సరం దామద్వీప బుద్ధ విహార కమిటీ సభ్యులకు తన వంతు సహాయ సహకారాలు చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలను అందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు సతీష్ దండే, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి సంతోష్ బన్సోడ్, సునీల్, రామ్, గణేష్, రమేష్, ప్రదీప్, సంతోష్ పాల్గొన్నారు.

నేటి విద్యార్థులపైనే రేపటి దేశభవిత



- ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శివరాత్రి యాదగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులపై రేపటి దేశ భవిత ఆధారపడి ఉందని ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు, చైతన్య విద్యానికేతన్ పాఠశాల చైర్మెన్, కరెస్పాండెంట్ శివరాత్రి యాదగిరి అన్నారు. సోమవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి,మగ్దుమ్ నగర్ లోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో "అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 1 నుంచి 9 తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రధానం చేశారు.

ఇంటర్ ఫలితాలు రాష్ట్రస్థాయి ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు...

వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించడం ఎంతో గర్వకారణంగా ఉందని శివరాత్రి యాదగిరి అన్నారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన మానస, అవంతి, అన్నా, సునిధి, అఖిల, ఈ.చందన, కావేరి, కిరణ్ కుమార్, సాయి శివ శ్రావణ్, దుర్గా మణికంఠ శేఖర్,లకు మేమేంటోలను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించి ఉన్నత విద్య, ఉన్నత ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు, గురువులకు ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని విద్యార్థులను ఆకాంక్షించారు. కష్టపడి చదివి కంటే ఇష్టపడి చదివితే సత్ఫలితాలు సాధించగలుగు తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు మంగాదేవి, డాక్టర్ శృతి విద్య, శివరాత్రి నిఖిల్, శివరాత్రి సాయి తేజ, ఇన్‌చార్జి గీత, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



కష్టపడి చదివితే కలలు సాకారం



- బాపూజీ హై స్కూల్ చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుండే కష్టపడి చదివితే భవిష్యత్తులో కలలు సాకారం అవుతాయని బాపూజీ హై స్కూల్ చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట పరిధి వెంకటేశ్వర నగర్‌లోని బాపూజీ హై స్కూల్ క్యాంపస్ (గ్రౌండ్స్) లో(వార్షిక ఫలితాల వేడుకలు- 2024) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సామాజిక విలువలు, ప్రతీ పండుగ విశిష్టత కార్యక్రమాలను నిర్వహిస్తూ భావితరాల వారికి వివరించే విధంగా తయారు చేస్తున్నామన్నారు. విద్యార్థుల మనోభావాలకనుగుణంగా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యాబుద్ధులు నేర్పుతూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన యువ నాయకులు సాయిరామ్ రెడ్డి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సాయిరాం రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, నదీమ్ రాయ్ పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

ఆర్ఎస్ఎస్ బీజేపీ ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అవలంబిస్తున్న విధా నాలను వ్యతిరేకిస్తూ, సోమవారంఓయూలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మని ఆర్ట్స్ కళాశాల ఎదుట విద్యార్థులు స్కాలర్స్ విద్యార్థి నాయకులు దిష్టిబొమ్మను దహనం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా, భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తూ ఈ మధ్యకాలంలో ఆర్ఎస్ఎస్ బీజేపీ ప్రధానమంత్రి మోడీ అమిత్ షా మాట్లాడుతున్న మాటలు వ్యతిరేకంగా రిజర్వేషన్స్ జోలికి వస్తే సహించేది లేదన్నారు. ఇప్పుడు ఇప్పుడే కాస్త రాజ్యాంగ ప్రతిఫలలు అందుకుంటున్న వేళా ఇలా వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తేజావత్ వెంకట్ నాయక్, వలిగొండ నరసింహ, ఈశ్వర్, అజయ్, రఫీ, భారీ సంఖ్యలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో నూతనంగా మహాలక్ష్మి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఏ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శాం నాయుడు, సునీల్, కిరణ్, శంకర్, మల్లేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బంజారాహిల్స్



కేంద్రమంత్రిగా ప్రజలకు ఏం చేశారో చెప్పాలి



- పద్మారావు, తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పాలని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ ప్రశ్నించారు. సోమవారం ఆయన మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సనత్‌నగర్, సికింద్రాబాద్ నియోజకవర్గాల ఎన్నికల ఇన్‌చార్జిలు వెంకట్ రెడ్డి, మేడే రాజీవ్ సాగర్, సనత్‌నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్‌రెడ్డిలతో కలిసి సనత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సనత్‌నగర్ లోని డీఎస్‌ఎం కాలనీ నుండి అశోక్ కాలనీ, వెల్ఫేర్ గ్రౌండ్, శ్యామల కుంట, ఉదయ్ నగర్ తదితర ప్రాంతాల మీదుగా 60 ఫీట్ రోడ్డు వరకు ప్రచారం నిర్వహించారు. దారిపొడవునా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో స్వాగతం పలికారు. సనత్‌నగర్ బస్టాండ్ వద్ద పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అభ్యర్థి పద్మారావుగౌడ్ మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని, అసెంబ్లీ ఎన్నికల లలో బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి ఏనాడు నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రచారంలో సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొలన్‌బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు ఖలీల్, సురేష్ గౌడ్, కరీం లాలా, ఫాజిల్, నోమాన్, పి. శేఖర్, రాజేష్ ముదిరాజ్, అశోక్ యాదవ్, శ్రీహరి, భూపాల్ రెడ్డి, ఆకుల రాజు, కుమార్, వనం శ్రీనివాస్, శ్యామ్ సన్, జమీర్, పుష్పాలత, సరిత గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మీకు నచ్చిన వారికి ఓటు వేయండి

- ఓటు వేసేలా ప్రతిజ్ఞ
- ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు
- జిల్లాలో క్షేత్రస్థాయిలో ఓటరు అవగాహన కార్యక్రమాలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా వ్యాప్తంగా నగరంలోని పలు కాలనీల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా ఓటింగ్ శాతం పెరిగేలా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ విశేష కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓటర్ అవగాహనకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్రమాలను చేపట్టి ఓటర్లను చైతన్య పరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. బీఎల్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్వైజర్లు, డీపీఓలు, సీ.ఓలు ఇంటింటికీ వెళ్లి పోలింగ్ తేదీ స్టిక్కర్ వేస్తూ, ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తూ, ఓటర్లకు తప్పని సరిగా తమకు నచ్చిన వారికి ఓటు వేయాలని చెబుతున్నారు. కూరగాయల మార్కెట్లు, బ్యాంక్‌లలో,ప్రధాన కూడళ్లలో,అన్ని బస్తీ లలో స్వీప్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. స్వయం సహాయక సంఘాల మహిళలచే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నారు. పీడబ్ల్యూడీ, సీనియర్ సిటిజన్స్‌కు సాక్ష్యం యాప్ పై అవగాహన కల్పిస్తున్నారు. తప్పకుండా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు వేస్తాను అని ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. నగరం వ్యాప్తంగా ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు నిర్వ హించి ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగించుకో వడంపై, ఓటరు జాబితాలో తమ ఓటు ఉన్నది లేనిది ఎలా చెక్ చేసు కోవాలి, పోలింగ్ బూత్ తెలుసుకోవడం, తదితర అంశాలపై అవగాహన కల్పించి, ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జియాగూడ బస్తీలో, కుమ్మరి వాడి, జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి మే,13న ఓటు వేయాలని స్టిక్కర్ వేస్తూ, ఓటర్ సిప్లను పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. వివిధ ప్రాంతాలలో పిడబ్ల్యూడి, సీనియర్ సిటిజన్లకు సాక్ష్యం యాప్ పై అవగాహన కల్పిస్తున్నారు. అంతే కాకుండా నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను అనే నినాదంతో విస్తతంగా ప్రచారం చేస్తున్నారు.

పదేండ్లుగా దేశంలో విధ్వంసకర పాలన



- క్రిష్టియన్ డెమొక్రటిక్ మూమెంట్

నవతెలంగాణ-బేగంపేట్

గత పదేళ్లుగా దేశంలో ఎన్డీఏ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం దేశంలో విధ్వంసకర పాలన కొనసాగిస్తుందని క్రిష్టియన్ డెమాక్రటిక్ మూమెంట్ (క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం) సంస్థ ఆరో పించింది. సోమవారం రెజిమెంటల్ బజార్‌లో సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మెల్కెసెదక్, ఉపాధ్యక్షులు టీసీ కిష్టఫర్ ఎస్సీ,ఎస్టీ, బీసి ముస్లిం ఫ్రంట్ చైర్మెన్ సనావుల్లాఖాన్, మైనార్టీ జేఏసీ కో-కన్వీనర్ తన్వీర్ తదితరులు మాట్లాడారు. మోదీ దేశాన్ని మతం ప్రాతి పదికన విడగొట్టి ప్రజల మధ్య విబేధాలను తీసుకుని వస్తున్నారని, అభివృద్ధిని విస్మరించి గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన అనేక గొప్పగొప్ప ప్రభుత్వ రంగ సంస్థలను తమ వాళ్లకు అప్పనంగా అప్పగిస్తున్నారని విమర్శించారు. కులాలు, మతాలు,ప్రాంతాలకు అతీతంగా ప్రజాస్వామ్య, సెక్యులర్ భావాలను తుంగలో తొక్కి రాజ్యాంగం మూల స్వరూపాన్ని పూర్తిగా మార్చివేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మణిపూర్‌లో మత ఘర్షణలో వేల మంది చనిపోయారని, దేశానికి వెన్నెముక అయిన రైతు లను ఆదుకోవాల్సిందిపోయి వారి ఉద్యమాలను అణచివేసేం దుకు ఈ ప్రభుత్వం యత్నించిందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలోని ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ వర్గాలకు తీరని అన్యాయం జరుగుందని అందుకే రాబోయే ఎన్నికల్లో ప్రజాస్వామిక వాదులు, మేధా వులు బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇండియా కూట మికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. గతంలో కాం గ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా కొన్ని పొరపాట్లు జరిగినా విధ్వంసకర పాలనకు ముగింపు పలకాలని తాము ఇండియా కూటమికి మద్దతు తెలుపుతున్నట్లు వివరిం చారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిదులు డాక్టర్ అబ్రహాం, జాన్ అరుణ కుమార్, హంసవేణి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం లేదు



- ఒప్పందంకు మించి 'ఓయూలో' నీరు సరఫరా చేస్తున్నాం
- సోషల్ మీడియాలో వస్తున్న కథనాల్లో వాస్తవం లేదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తాగునీటి సరఫరా సక్రమంగా లేదని పలు పత్రికలు, సోషల్ మీడియాలో వస్తున్న కథనాల్లో ఏ మాత్రం వాస్తవం లేదని జలమండలి ఎండీ సుదర్శన్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌కు జలమండలి రెండు సోర్సుల ద్వారా ఒప్పందానికి మించి తాగు నీరు సరఫరా చేస్తోందన్నారు. ఓ అండ్ ఎం డివిజన్ 7 పరిధి లోని తార్నాక, ఓ అండ్ ఎం డివిజన్ 5 పరిధిలోని అడిక్ మెట్ సెక్షన్ల నుంచి నీటి సరఫరా జరుగుతోందన్నారు. క్యాంపస్‌కు ఒప్పందం ప్రకారం 200 ఎంఎం డయా పైపులైన్ ద్వారా 455 'కేఎల్‌డీ' నీరు సరఫరా చేయాల్సి ఉండగా ప్రస్తుతం 1194 'కేఎల్‌డీ' నీరు సరఫరా చేస్తున్నామ న్నారు. అంతేకాకుండా అడిక్ మెట్ నుండి 100 ఎంఎండయా పైపులైన్ నుంచి మరో 50 'కేఎల్‌డీ' నీరు సంఫరా చేయాల్సి ఉండగా, ప్రస్తుతం 77 'కేఎల్‌డీ' పరిమాణం గల నీటిని సరఫరా చేస్తున్నామని వివరించారు. మొత్తం 1271 'కేఎల్‌డీ' నీరు సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. అంతర్గత పైపులైన్‌ల నిర్వహణ మాత్రం యూనివర్సిటీ సిబ్బంది పరిధిలో ఉందన్నారు. జలమండలి ఉన్నతాధికారులు సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్‌తో కలిసి క్యాంపస్‌ను సందర్శించారని తెలిపారు. ఒప్పందం కంటే ఎక్కువే నీరును సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే ఓయూ అధికారుల అభ్యర్థన మేరకు మరింత నీరు సరఫరా చేసేందుకు జలమండలి సిద్ధంగా ఉందని తెలిపారు.

బోరబండ వీకర్ సెక్షన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ వీకర్ సెక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాల యాన్ని బాబా ఫసీయుద్దీన్, యూత్ కాంగ్రెస్ స్పోర్ట్స్ చైర్మెన్ అసదుద్దీన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇద్దరు నాయకులు ఇంటి ఇంటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని, వారికి అండగా నిలవాలని ఓటర్లను కోరారు. బోరబండ డివిజన్‌ను బాబా ఫసి యుద్దీన్ బంగారు బండగా చేసి డివిజన్‌లోని అన్ని బస్తీలలో సీసీ రోడ్లు వేయించారని అం దుకే బాబా వెంట అండగా ఉండి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఓటర్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బాబా ఫసియుద్దీన్ ఇంటింటి ప్రచారం




నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, బోరబండ డివిజన్‌లో బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఇంటింటా ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 7 గంటల నుండి వినాయకరావు నగర్‌లో సుమారు 300 మంది కార్యకర్తలు, మహిళలతో కలిసి ఇంటింటికీ కరపత్రాలు పంచు తూ, కండవాలు కప్పి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రతి ఒక్క ఓటర్‌ను అభ్యర్థించారు. ఈసందర్భంగా బాబా మాట్లాడుతూ తెలంగాణలో పార్లమెంటు సీట్లు అత్యధికంగా కాంగ్రెస్ గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని, ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ అశోక్, నరసింహ, కవిత, బండారి కుమార్, సీనియర్ లీడర్ సరళ ,యాదయ్య, ఇమ్రాన్, పలువురు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మే 1 నుంచి జూన్1 వరకు ఉస్మానియాకు వేసవి సెలవులు

నవతెలంగాణ-ఓయూ



NOTICE

The University vide Lr. No.226/Stats./Acad/2024, dt 18.03.2024, has declared Summer Vacation and hence th[e] boarders of Campus Hostels & Messes are hereb[y] informed that the Hostels & Messes will be closed w.e.f 01.05.2024 to 31.05.2024. And also due to Sever[e] Summer there is shortage of water and electricity in th[e] Hostels. All the boarders are requested kindly to Co-Operate in this regard.

CHIEF WARDEN

NOTICE BOARDS OF CAMPUS HOSTELS & MESSES, O.U.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికు మే-1 నుండి జూన్-1 వరకు వేసవి సెలవులు, అదే విధంగా వసథిగృ హలకు, మెస్‌లకు సెలవులు ఇస్తున్నట్లు చీఫ్ వార్డెన్ సోమవారం నోటీస్‌లో పేర్కొన్నారు. ఈ సెలవులు కాస్త వివాదం ముదురుతోంది. అయితే గతంలో వేసవి సెలవులు ఇస్తారు ..కానీ ఈ మారు మాత్రం "వాటర్అండ్‌విద్యుత్" షాటేజీ వల్ల సెలవులు ఇస్తున్నట్లు పేర్కొ నడంతో కాస్త వివాదం నెలకొంది. మాజీ సీఎం కేసీఆర్ తన ఖాతలో ఎక్స్‌లో సెలవులు ఇచ్చిన నోటీస్ ను పోస్ట్ చేయడం గమనార్హం. ఇక ఓయూ ఉన్నత అధికారులకు ఈ విషయంలో ఉన్నత విద్యా మండలి అధికారి అరా తీసి క్లాస్ పికినట్లు సమాచారం ? అసలే రాష్ట్రంలో లోకసభ ఎన్నికల జోరుగా అధికార ప్రతిపక్షాలు విమర్శలు ప్రతి విమర్శలు వెల్లువెత్తుతున్న విమర్శలు చేసు కుం టున్న వేళా ఈనోటీస్‌ను ప్రతిపక్ష బీఆర్ఎస్ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది. దీనితో ఉస్మా నియా విశ్వ విద్యాలయం అసలు సెలవులు ఇస్తారా ? లేదా ముందు ఇచ్చిన నోటీస్‌కు కట్టుబడి ఉంటారో లేదో వేచి చూడాల్సిందే.

ఎండలకాలంలో ప్రజల దాహార్తి తీర్చాలి



- అవసరమైతేనే బయటికి రావాలి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహిన్‌రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

అందరి దాహార్తి తీర్చాలని..అవసరమైతేనే బయటికి రావాలని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ మహనీయుల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్ర ప్రారంభోత్సవానికి ఆయన హాజరై ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వచ్చినవారికి చల్లని నీళ్లు అందించి మాట్లాడారు. వారి అమ్మగారి పేరుమీద చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందనీ, అదేవిధంగా స్కూలు పిల్లలు పెద్దవారు అత్యవసరం పని ఉంటేనే బయటికి వెళ్లాలని లేని పక్షాన ఇంట్లోనే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్,మామిడి నర్సింగ్ రావు, ఆకుల రాజు, సీనియర్ నాయకుడు వివిధ బస్తీల సంక్షేమ సంగం అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలు యూత్ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లు ఉపసంహరించుకున్న సర్వే

నవతెలంగాణ-కంటోన్మెంట్

మల్కాజ్‌గిరి పార్లమెంట్ పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో అభ్యర్థిగా బరిలో ఉండాలని నామి నేషన్ దాఖలు చేసిన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్య నారాయణ సోమవారం నామి నేషన్లను విరమిం పచేసుకున్నారు. ఈ మేరకు ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మా ట్లాడారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజల నుండి కూడా మంచి స్పందన ఆదరణ వచ్చిందని, కానీ తన మనసుకు మాత్రం అంగీరం అనిపించలేదని, కాంగ్రెస్ పార్టీకే రెబల్‌గా మారడం సముచితం కాదేమోననిపించిందని అందువల్ల నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. తనకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ పునర్జన్మనిచ్చిందని, సోనియా గాంధీకి వ్యతిరేకంగా నిలవడం కూడా భావ్యం కాదని భావించినట్లు తెలిపారు. అన్ని వర్గాలకు సరైన న్యాయం జరగాలన్నదే తన భావనని, అందుకు తగ్గట్లుగా నిరసన వ్యక్తం చేయడం కోసమే నామినేషన్ వేసినట్లు తెలిపారు. ఈ విషయం అధిష్టానం దృష్టికి వెళ్ళడం, ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ప్రత్యేకంగా కలవనున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో మాదిగ లకు న్యాయం చేయడం కోసం నా విజ్ఞప్తికి సోనియా సానుకూలంగా స్పందించారని, అందులో భాగంగా రాష్ట్ర ంలో ఎస్సీ రిజర్వుడ్ 8 సీట్లలో 4మాదిగలకు, 4 ఇతరుల కు ఇచ్చిందన్నారు. తనను అప్పట్లో కేంద్రమంత్రిని చేసి ంది కూడా సోనియాగాంధీ నేనన్నారు. ప్రస్తుతం మోదీ, మంద కృష్ణ మాదిగలు నాటకమాడుతున్నారు. సోనియా గాంధీ ఇచ్చిన మాటకు నిలబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చా రని, కాంగ్రెస్ పార్టీయే తప్పక వర్గీకరణ చేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధి కారంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం 10 జిల్లాల్లో కూడా పర్యటన, ప్రచారం చేస్తా పేర్కొన్నారు.

అసత్య ప్రచారంతో ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్న ఓయూ వీసీ

- కాంగ్రెస్ ఓయూ నాయకుడు వలిగొండ నరసింహ



నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, ఆ పార్టీ రాష్ట్రంలో కరెంటు కోతలు, నీటి సమస్యలు ఉన్నా యని చెప్పి ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని ఓయూ కాంగ్రెస్ నాయకుడు వలిగొండ నరసింహ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో నియామకమై బీఆర్ఎస్ పార్టీ ఏజెంట్‌గా వ్యవ హరి స్తూ, ఉస్మానియా యూనివర్సిటీలో కరెంటు సమస్య, నీటి కొరత వల్ల హాస్ట ళ్లు మూసివేస్తామని ఓ యూ వీసీ ప్రొ.రవీందర్ యాదవ్ తీసు కున్న నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని చూస్తే ఊరుకునేలేదని ఓయూ వీసీ హెచ్చరిస్తున్నామన్నారు. విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న ఓయూ వీసీ ప్రొ.రవీందర్ యాదవ్‌ని, వెంటనే బర్తరఫ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఓయూ విద్యార్థి స్కాలర్స్ తరపున విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు.

దానం గెలుపునకు అదం ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానంనాగేందర్ గెలిపించాలని కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి అదం సంతోష్ కోరారు. రాను న్న సికింద్రాబాద్ పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. సోమ వారం సాయంత్రం సికింద్రాబాద్ చిలకల గూడ గాంధీ విగ్రహం నుండి డివిజన్ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటు వేసి గెలిపి ంచా లని ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ సెక్యులర్, పేద బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు మాయమాటలు చెప్పే వారిని తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్‌గౌడ్, గంటసాగర్, అభిషేక్, కొండల్ వెంకటే శ్వరరావు, జలెందర్‌రెడ్డి, షకిల్ ఖాన్, వహిద్‌ఖాన్‌తో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్‌జోన్ పరిధిలో ఎన్నికల వేళ 'ఫ్లాగ్‌మార్చ్'



నవతెలంగాణ- బంజారాహిల్స్..

వేస్ట్‌జోన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని పలువురు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ప్రయత్నాలు గత కొన్ని రోజులుగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రెండు రోజుల క్రితం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్బీటి నగర్ లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును నిర్భయంగా వినియోగిం చుకోవాలని సోమవారం మాసబ్‌ట్యాంక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పె క్టర్, ఏసీపీ వెంకటరామిరెడ్డి, డీఐ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోయిండ్రు.. వచ్చిండ్రు..

- సొంతగూటికి కార్పొరేటర్లు
- కాంగ్రెస్‌లో ఇమడ లేక మళ్లీ బీఆర్ఎస్‌లోకి..



నవతెలంగాణ గండిపేట్

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు.. మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరారు. కాంగ్రెస్‌లో ఇడమ లేక మళ్లీ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే సమక్షంలో సొంత గూటికి వచ్చారు. బండ్లగూడ బీఆర్ఎస్ కార్పొరేటర్లు గతంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ వర్గం కార్పొరేటర్లు తిరిగి సొంతగూటికి చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో తిరిగి కారెక్కారు. సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి కేటీఆర్ సమక్షంలో కండువా కప్పుకున్నారు. రాజకీయ పదవుల కోసం పోయింద్రు.. మళ్లీ వచ్చింద్రు.. అని స్థానికంగా చర్చ జరుగుతోంది. మే యర్ వర్గం కార్పొరేటర్లు పోవడం రావడంతో వారి రాజకీయం మున్నాల ముచ్చటగా సాగింది. కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి స్వల్ప వ్యవధిలోనే తిరిగి బీఆర్ఎస్‌లో చేరడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్లు పద్మావతి, సాగర్‌గౌడ్, శ్రీలత సురేష్‌గౌడ్, మాజీ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పొరేషన్ అధ్యక్షులు నరేష్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి



నవతెలంగాణ-సీటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా అన్నారు.సోమవారం వీసీ మీటింగ్ హాల్లో పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, వ్యయ పరిశీలకులు ధృవ్ భోళా, మనోజ్ అలోస్ లక్రా, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ వివిధ రాజకీయ పార్టీ ల అభ్యర్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్టీ అభ్యర్థులకు ఎన్నికల విధి విధానాలు వివరించారు. జిల్లాలో ఫ్లయింగ్ స్కాడ్ టీములు పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. ఎం సి ఎం సి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం సంబంధిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో అభ్యర్థుల రాజకీయ ప్రకటనలు వంటివి సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేయడం జరుగుతుంది. పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీ లు ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. పార్టీలు అభ్యర్థులు ముందస్తుగా సువిధయాప్ ద్వారా అనుమ తులు తీసుకొని సమావేశాలు, ర్యాలీలు తీసుకొని నిర్వహించాల న్నారు.కరపత్రాలు,పోస్టర్లు,ఫ్లెక్సీలు,ముద్రించినట్లు ప్రింటర్, ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. సువిధ యాప్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, రాజకీయ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ లో 2023-24 విద్యా సంవత్సరం ముగింపు కార్యక్రమం సోమవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చేదిద్దానంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయులు నిర్విరామంగా తమ అనుభవాలను జోడిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో రాణించేలా కృషిచేస్తారని తెలిపారు. విద్యా సంవత్సర ముగింపు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎపుడు తరగతి గదిలో బిజీ షెడ్యూల్ తో ఉపాధ్యాయులు చివరి రోజున ఉపాధ్యాయులకు అంత్యాక్షరి ఆటపాటలతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాం డెంట్ సునీత, వైస్ ప్రిన్సిపాల్‌లత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి బరిలో 22 మంది

నవతెలంగాన-సీటీబ్యూరో

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్గిరి నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను పరిశీలన (స్క్రూటీని) అనంతరం, 114 మంది అభ్యర్థులు 177 నామినేషన్ దాఖలు చేయగా, పరిశీలన లో 77 మంది అభ్యర్థుల నామినేషన్‌లు తిరస్కరించగా, 37 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించడం జరిగిందని, ఈ రోజు జరిగిన విత్ డ్రా లో 15 మంది అభ్యర్థులు ఉపసంహరించుకోగా, 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో సింబల్ ల ను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

ఎన్నికల బరిలో ఇలా..

1.పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్,
2. ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ,
3. రాగిడి లక్ష్మారెడ్డి, భారత రాష్ట్ర సమితి
4.శీలం అనిత, బహుజన్ సమాజ్ పార్టీ
5. కొండా అప్పారావు,రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ, 6. చామకూర రాజయ్య అలియాస్ పిడికిలి రాజు, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా
7. జువ్వా ఫణికుమార్, జై భారత్ నేషనల్ పార్టీ
8. పెద్దపల్లి సందీప్, భారతీయ యువకుల దళం 9.బోయిన దుర్గాప్రసాద్ యాదవ్, ధర్మ సామాజ్ పార్టీ
10.నక్క యాదీశ్వర్, తెలంగాణ పబ్లికన్ పార్టీ
11. నర్రా సుఖేందర్ రెడ్డి, విద్యార్థుల రాజకీయ పార్టీ
12. కంటే సాయన్న, స్వతంత్ర అభ్యర్థి
13. చిరిపిరెడ్డి రమేష్, స్వతంత్ర అభ్యర్థి
14. దొంతుల బిక్షపతి స్వతంత్ర అభ్యర్థి
15. పెసరి కాయల పరీక్షిత్తురెడ్డి, స్వతంత్ర అభ్యర్థి 16.బంజపల్లి సుధారాణి స్వతంత్ర అభ్యర్థి 17.మౌతం సంపత్ ,స్వతంత్ర అభ్యర్థి
18. రాజేష్ మిశ్రా శివ్, స్వతంత్ర అభ్యర్థి
19. తల్లాడ వెంకటేశ్వర్లు స్వతంత్ర అభ్యర్థి
20. పెంద్యాల శేష సాయి వరప్రసాద్, స్వతంత్ర అభ్యర్థి
21. భారత సుదర్శన్, స్వతంత్ర అభ్యర్థి
22. ఆర్. సుబెందర్ సింగ్, స్వతంత్ర అభ్యర్థి.

మల్కాజిగిరిజిల్లా నియోజకవర్గ ఎన్నికల బరిలో ఈ అభ్యర్థులు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



నవతెలంగాణ-మేడ్చల్

మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజవర్గంలోని ఏ వార్డుకు, ఏగల్లికి వెళ్లినా ప్రజల నుంచి బీఆర్ఎస్ పార్టీకి మంచి స్పందన వస్తున్నదని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సోదరుడు లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్ మండల పరిధిలోని లింగాపూర్,మైసిరెడ్డిపల్లి,ఎల్లంపేట్ గ్రామాలలో నిర్వహించిన ఇంటింటికి ప్రచారంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి నుండి భారీ మెజారిటీతో రాగిడి లక్ష్మారెడ్డి గెలువబో తున్నారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్, బీజేపీలు దోచుకోవాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఆ పార్టీలకు డిపాజిట్లు కూడా రావన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయంలో పల్లెలు అభివృద్ధి చెందాయి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజ మల్లారెడ్డి,వైస్ ఎంపీపీ వెంకటేశం, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్,వైస్ రఘుపతి రెడ్డి,మాజీ సర్పంచ్‌లు లక్ష్మీ సంజీవ, సర్పంచ్ కరుణాకర్,గణేష్ యాదవ్, గ్రామ శాఖల అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్,మల్లేష్ యాదవ్, నాయ కులు రిషితా రెడ్డి, నవనీత, పాల్గొన్నారు.

ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి, బీరప్ప కామరతీదేవిల కల్యాణం

- ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-జవహర్ నగర్

బీరప్ప, మల్లికార్జున స్వామిల చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ నగర్ కురుమ సంఘం అధ్యక్షులు రేగురాజు ఆధ్వర్యంలో నిర్వహించిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి, బీరప్ప కామరాతి దేవిల కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివార్ల దయతో ఈ సంవత్సరం వర్షాలు సమద్ధిగా కోసం పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసం తోషాలతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్లు పల్లపు రవి, గొడుగు వేణు, బింగి లావణ్య సతీష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్, అనంతలక్ష్మి, మాట్లా శ్రీను, వినయ్, బొబ్బిలి మంజుల, బాలరాజు, పల్లపు ప్రశాంత్, పెద్ద కుర్మ వాసర్ల కొండయ్య, కురుమసారి చిన్నం యాదగిరి, కమిటీ సభ్యులు మాయకోటి, రమేష్, కురుమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


కార్మికుడికి గ్రాట్యుటీ ఇప్పించిన బీఆర్‌టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, ఇండస్ట్రీ ఏరియాలో ఓ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో సతీష్ అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేస్తు న్నాడు. కొన్ని అనివార్య కారణా లవల్ల కంపెనీ మానేశాడు. కార్మి కుడికి రావాల్సిన గ్రాట్యుటీ ఇవ్వక పోవడంతో పలు మార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగిఅడిగి విసుగు చెందినట్లు తెలిపారు. అనంతరం బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు, శ్రమశక్తిఅవార్ గ్రహీత రవిసింగ్ కలిసి తన సమస్యను వివరించారు. వెం టనే స్పందించిన కార్మిక నాయకుడు రవి సింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజ మాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఏడుసంవ త్సరాల గ్రాట్యుటీ ఇప్పించారు. కార్మికుడు సతీష్ తనకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్,ప్రేమ్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ నాట్య దినోత్సవం భిన్న నాట్య సమాహారం



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ నాట్య సంస్థ కథక్ కళా క్షేత్ర నిర్వహణలో శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై అంతర్జాతీయ నాట్య దినోత్సవం సందర్భంగా భిన్న నాట్య ప్రక్రియలు సమాహారం గా ప్రదర్శ నలు నిర్వహించారు. యోగిని తన శిష్య బృందం తో కథక్, శాస్మిత మిశ్రా ఒడిస్సీ, లక్ష్మీ ప్రసూన మోహినీ అట్టం లలిత వినోద్ శిష్య బృందం తో భరత నాట్య ప్రదర్శన మృణాళిని శిష్య బృందం తో కూచిపూడి నాట్యం, పేరిణి ప్రకాష్ శిష్య బృందం పేరిణి నాట్యం,రాజేశ్వరి శిష్య బృందం కథా కళి , మణిపురి నాట్యాలు నయన మనోహరం గా ప్రదర్శించారు అనంతరం జరిగిన సభా కార్య కమంలో ముఖ్య అతిథిగా ప్రణవ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి డాన్స్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కథక్ అంజిబాబు 1999లో నగరంలో ప్రారంభించిన అంతర్జాతీయ నృత్య దినోత్సవం గత 26ఏళ్లుగా వివిధ సంస్థలు పలు వేడుకల పై 29 ఏప్రిల్ న చేస్తున్నారని ప్రశం సించారు. అధ్యక్షత వహించిన సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ తాను కథక్ కళా కారుడు గురువు గా వుండి ఇతర. నాట్య ప్రక్రియలను వేదిక కల్పించటం అభినందన నీయం అన్నారు కళా రఫీ తదితరులు పాల్గొన్న సభలో నిర్వాహకుడు అంజిబాబు స్వాగతం పలికారు.

జ్ఞానమే దైవం.. సత్యం శక్తి : విశ్వయోగి విశ్వంజీ



నవతెలంగాణ-కల్చరల్

జ్ఞానమే దైవం సత్యం శక్తి అని సరైన మార్గం లో విజ్ఞానం ఉపయోగించుకోవాలని ప్రము ఖ ఆధ్యాత్మిక గురువు విశ్వ యోగి విశ్వంజీ సందేశం ఇచ్చారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ రేలంగి ఆర్ట్స్ అకాడమీ ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహణ లో తిరుమల గ్రూప్ సౌజన్యం తో వంద మంది వివిధ రంగాల ప్రముఖుల కు వంశీ తిరుమల బ్యాంక్ ఉగాది కామదెను పురస్కార ప్రదానం జరిగింది ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొని సినీ రంగం లో నటులు సుమన్, మురళి మోహన్, కోట శ్రీనివాస రావు రోజా రమణి ధవల సత్యంకు అవధాన రంగం లో మడగుల నాగ ఫణి శర్మలతో పాటు వైద్య సాహిత్య కళా పత్రికా రంగాలకు చెందిన ప్రముఖులకు అవార్డ్స్ అందజేశారు. విశ్వయోగి మాట్లాడుతూ డబ్బు పాపిస్టిది కాదనీ సమాదించే మార్గం తో పాటు ఉపయోగించే వ్యక్తు లు వల్లే పాపిష్టి సొమ్ము అవుతుందన్నారు. ఇంతమంది ప్రముఖులను సత్కరించి డబ్బుని సద్వినియోగం చేస్తున్న దాతలు అభినందనీయులు అన్నారు మురళీ మోహన్ కోట శ్రీనివాస రావు లు మాట్లాడుతూ వంశీ సంస్థ సత్కారాలు భారీ స్థాయిలో వుంటాయని ప్రశంసించారు. వంశీ రామ రాజు స్వాగతం పలికిన సభలో రాధిక మంగిన పూడి వ్యాఖ్యానం సందర్భోచితం గా వుంది. కార్యక్రమం తొలుత గీతాంజలి రామ కృష్ణ తదితరులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

గాయత్రి కూచిపూడి నాట్యం మనోహరం

నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ నాట్యగురువు జ్యోతి శేఖర్ శిష్యురాలు గాయత్రి అష్టపది శీర్షికన గాయత్రి స్కూల్ ఆఫ్ డాన్స్ నిర్వహణలో భార తీయ విద్యా భవన్ ఆడిటోరియంలో కూచిపూడి నాట్య రంగ ప్రవేశం చేశారు. తొలి అంశంగా ప్రణమామ్యహం ప్రార్థన అంశంతో నాట్యాన్ని ఆరంభించి సిద్దేంద్ర యోగి విరచిత భామాకలాపంలోని లేఖ అంశం కృష్ణునికి సత్య భామ లేఖ ద్వారా తన ప్రేమను తెలిపే దృశ్యాన్ని మనోహరంగా గాయత్రి నర్తించారు. అమ్మా ఆనంద మయి వర్ణం అహల్య శాప విమోచనం అంశంతో పాటు క్షేత్రయ్య రచించిన ఎంతచక్కనివాడే జావళి నీ చూడ చక్కగా ప్రదర్శించారు గురువు జ్యోతి శేఖర్ నట్టువాంగం చేయగా శ్రీవల్లి శర్మ గానం తో నాట్యాన్ని రక్తి కట్టించారు శ్రీధరాచార్య మృదంగం సీఉమా వెంకటేశ్వర్లు వేణువుపై సాయి కుమార్ వయులీనం పై సహకరించారు.ముఖ్య అతిథులుగా నాట్య గురువులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ రత్నాశ్రీలతో పాటు ఇంటర్నేషనల్ కమిషన్ ఫర్ కల్చరల్ సెక్రెటరీ జనరల్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొని భవిష్యత్తులో గాయత్రి గొప్ప కళాకారిణిగా రాణించగలదని ప్రశంసించారు.





బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.
నవతెలంగాణ-కాప్రా



134 డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. జానకి నగర్, ఆనందరావు నగర్ కాలనీ లలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మల్లేష్ గౌడ్, వీఎన్ రాజు, హనుమంతు, రాజు, గిరి, వీణ, శ్రీమతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అల్వాల్

మోడీ మోసగాడు

- బీజేపీ పదేండ్లలో 10 మోసాలు చేసింది
- ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు





నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రధాని మోడీ మోసగాడు అని, బీజేపీ గడిచిన 10 ఏండ్లలో 10 మోసాలు చేసిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహ రావు అన్నారు. సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్ర శేఖర్ అధ్యక్షతన ఈసీఐఎల్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిజి.నర్సింహ రావు మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్మూ కాశ్మీర్ ను రాష్ట్రంగా ప్రకటించాం.. మాకు ఈ ఎన్నికల్లో 370 సీట్లు ఇవ్వండి అని అడుగుతున్నారన్నారు. 400 స్థానాలు ఇస్తే గత పదేండ్ల కంటే ఎక్కువ అభివృద్ధి చేస్తామని బీజేపీ మోసపూరిత ప్రకటనలు చేస్తున్నదన్నారు. మోడీ ముఖం చూసి ఓట్లు వేయండి అని బీజేపీ ప్రధాని జపం చేస్తుంది తప్పితే, గత పది ఏండ్లలో వారు చేసిన అభివృద్ధి, పరిష్కరించిన సమస్యల గురించి మాట్లాడటం లేదు అన్నారు. గడిచిన పది ఏండ్లలో అన్ని రకాల ధరలు పెరిగాయి అన్నారు. 2022-23లో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఏడాది పాటు నిరసన తెలియజేసినట్టు తెలిపారు. ప్రజల ఆదాయం పెరగడం లేదు కానీ.. ధరలు మాత్రం స్థిరంగా పెరుగుతున్నాయి అని చెప్పారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. 400 సీట్లు వస్తాయి అని బీజేపీ చెబుతున్నా.. గ్రౌండ్‌లో అలాంటి పరిస్థితి లేదన్నారు. నార్త్ ఇండియాలో సీట్లు తగ్గుతున్నాయి కాబట్టే సౌత్ ఇండియాకు చెందిన స్వామి నాథన్ కు భారతరత్న ఇచ్చినట్టు చెప్పారు. ఏడాదికి 2 కోట్ల చొప్పున పది ఏండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారా..? అని ప్రశ్నించారు. కరోనాలో 27 లక్షల ఉద్యోగాలు తీసివేసినట్టు తెలిపారు. ప్రశ్నించే వారిని 1025 మందిని జాతి వ్యతిరేకులుగా ముద్ర వేసి మని ల్యాండరింగ్ కేసులు పెట్టి, ఇప్పటి వరకు ఛార్జి షీట్ వేయలేదు అన్నారు. బీజేపీ రాజ్యాంగం, ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తోందని మండిపడ్డారు. హిందు దేశంగా మార్చడానికి కుట్ర చేస్తున్నారని తెలిపారు. 10 ఏండ్లలో 10 మోసాలపై త్వరలోనే పుస్తక రూపంలో రాబోతుంది అన్నారు.

2022 వరకు అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, మళ్ళీ 3 కోట్ల ఇండ్లు ఇస్తామని మోసపూరితపు హామీలు ఇస్తుంది అన్నారు. రూ.450 కోట్లతో మోడీ, రూ.100 కోట్లతో కేసీఆర్ ఇండ్లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. బీజేపీ, మోడీని తుడిచి పెట్టాలి అని పిలుపునిచ్చారు.

సీపీఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17 స్థానాల్లో ఒకటి భువనగిరి స్థానం సీపీఐ(ఎం)గా పోటీ చేస్తున్నామని, మిగతా 16 స్థానాల్లో బీజేపీని ఓడించడం కోసం కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బీజేపీని ఓడించడం కోసమే కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిస్తు న్నామని ప్రకటించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ పరిశ్రమలన్నీ ప్రయివేటీకరణ చేసేందుకు యత్నిస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ నిరసన చేసిన కూడా జైలుకి పంపించడం పంపించడం జరుగుతున్నదన్నారు. మేధావులు, ప్రజలు, సీపీఐ(ఎం) నాయకులు ఎవరు ప్రశ్నించినా జైలుకి పంపించడం సిగ్గుచేటు అన్నారు. బడాబడా కార్పొరేట్ కంపెనీల నుండి బీజేపీకి డబ్బులు వస్తున్నాయని తెలియజేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ గెలుపు కోసం సీపీఐ(ఎం)గా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం, పార్టీ హైదరాబాద్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చంద్రమోహన్, పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, జె.చంద్రశేఖర్, ఎర్ర అశోక్, ఎం.వినోద, చింతల యాదయ్య, పార్టీ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు, పార్టీ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసులు, రాథోడ్ సంతోష్, కే.లక్ష్మణ్, ఐ. రాజశేఖర్, వెంకట్రామయ్య, వరప్రసాద్, ఎం.శంకర్, కాంగ్రెస్ పార్టీ కాప్రా మండల కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అండగా ఉంటా.. అభివృద్ధి చేస్తా : కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి

తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి అండగా ఉంటానని కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ప్రజల్లో ఉండే వారికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరగలేదన్నారు. డబుల్ బెడ్ రూం, దళిత బంధు అర్హులకు ఇవ్వలేదు అన్నారు. అహంకారం తోనే గత ప్రభు త్వం ఓడిపోయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్యాయాలు, మోసాలు జరిగాయి అని.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రానివారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేరని, ఎంపీ ని గెలిపిస్తే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానున్నారు. బీజేపీ అభ్యర్థి ని గెలిపిస్తే వీఐపీలకు మాత్రమే అపాయింట్ మెంట్ ఇస్తారని.. అదే తాను గెలిస్తే అందరినీ కలుస్తా అన్నారు.



విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీస్తున్న జేవీవీ

- జన విజ్ఞాన వేదిక వేసవి శిక్షణ శిబిరం



నవతెలంగాణ-కాప్రా

కాప్రాలోని శ్రీ మేధ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ఐదో రోజు నిర్వహించారు. శాస్త్ర ప్రచార రాష్ట్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్ విద్యార్థులకు నిత్యం మనం ఉపయోగించే వాటర్ బాటిల్స్, స్ట్రాస్, బెలూన్స్, కోడిగుడ్లు, ఎలక్ట్రికల్ వైర్స్, స్విచ్స్, బ్యాటరీ, ఎల్ఈడి బల్బ్, మొలలు వంటి వస్తువులను ఉపయోగించి సైన్స్‌కు సంబంధించిన ప్రయోగాలను ఎలా చేయాలో వివరించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఈ వస్తువులను ఉపయోగించి స్వయంగా అనేక ప్రయోగాలను చేశారు. స్కూల్లో చదివేటప్పుడు సైన్స్ సబ్జెక్ట్ కెమిస్ట్రీ, ఫిజిక్స్ అంటే హార్డ్‌గా అనిపించేవని, కానీ ఈ ప్రయోగాలతో సైన్స్ అంటే ఇంట్రెస్ట్ పెరిగిందని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జనవిజ్ఞానవేదిక మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసమే ఈ సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నదని, ప్రతీ ఒక్క విద్యార్థి చదువు భారంగా భావించకుండా నిత్యం ఆడుతూ పాడుతూ చిన్న చిన్న ప్రయోగాల ద్వారా విద్యను ఎలా అభ్యసించాలో సమ్మర్ క్యాంపు నేర్పిస్తుందని తెలిపారు. విద్యతో పాటు అన్ని రకాల విషయాలు విద్యార్థులకు తెలి యాలని ఉద్దేశంతో ఈ సమ్మర్ క్యాంపులో వివిధ రకాల సబ్జెక్టులతో పాటు గా డ్రాయింగ్, పాటలు పాడడం, మ్యాజిక్ వంటి అనేక విషయాలను విద్యార్థులకు నేర్పిస్తు న్నారని చెఅప్పరు. ప్రతీ ఒక్క విద్యార్థి ఈ సమ్మర్ క్యాంప్ ఉపయోగించుకోవాలనికోరారు. ఈ సమ్మర్ క్యాంపు లో జనవిజ్ఞాన వేదిక నాయకులు పి నాగరాజు, శివ ప్రసాద్, శివ శంకర్ రెడ్డి, ఉజ్మా షేక్ లు పాల్గొన్నారు.

వేరు వేరు ఘటనల్లో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మృతి

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తుల మృతదేహాలు లభ్యమైనట్టు, కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు జవహర్ నగర్ పోలీసులు తెలిపారు.

కూరగాయల మార్కెట్లో...

ఆదివారం సాయంత్రం పోలీసులు పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా, కేసీఆర్ కూరగాయల మార్కెట్ భవనంపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గురించి పోలీసులకు కాల్ వచ్చింది. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ 45 నుంచి 50 ఏండ్ల వయసున్న గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహన్ని గుర్తించారు. అనారోగ్యం లేదా వడదెబ్బ కారణంగా వ్యక్తి మరణించాడేమో అని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి ఆచూకీ కోసం వెతికినా ఎలాంటి ఆధారాలు దొరకలేదు. అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు.

వికలాంగుల కాలనీకి వెళ్లేదారిలో...

బాలాజీ నగర్‌లోని వికలాంగుల కాలనీ రోడ్డులోని అంబి కిరణ అండ్ జనరల్ స్టోర్ పక్కన ఉన్న ఓపెన్ ప్లేస్ దగ్గర 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి కుడి చేతిపై ఎన్ఎస్‌కేపీ అని టాటూ, అలాగే టాటూ అతని ఛాతీకి ఎడమ వైపున ఉన్నాయని పరిశీలించారు. కుడి మోకాలి కింద చిన్న గాయాన్ని గుర్తించారు. జేబులో ఐడి ప్రూఫ్ కోసం వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ ఎల్లారెడ్డి గూడలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా



రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రుద్దీన్, డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ , సోషల్ మీడియా అధ్యక్షుడు బైరీ భాస్కర్ గౌడ్, మహిళా నాయకులు సరోజ, సుజాత, భాను, సార తదితరులు పాల్గొన్నారు.

కాప్రా : చర్లపల్లి డివిజన్ శివ సాయి నగర్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు డప్పు గిరి బాబు, ప్రధాన కార్యదర్శి సార అనిల్ ,శివ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్ ప్రచారం



- పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి లక్ష్మారెడ్డి
- పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి మల్కాజ్ గిరి నియోజవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విస్తత ప్రచారం చేశారు. అలాగే 28వ డివిజన్‌లోని లెప్రసీ కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్ మహేందర్ ఆధ్వర్యంలో దాదాపు 50మంది ఇతర పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ గులాబీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ స్థానిక అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్లు మునిగాల సతీష్ కుమార్, గండి రాంచందర్, ఆలూరి సంగీత, లలిత యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు శోభా రెడ్డి, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఆలూరి రాజశేఖర్, సింగన్న బాలరాజ్, బండకింది ప్రసాద్ గౌడ్, మొగిలిపాక పరశురామ్, ఆనంద్ దాస్ ప్రకాష్, సాదిక్, శ్రీరాములు, ఉద్యమకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మనోధర్ రెడ్డి

నవతెలంగాణ-జవహర్ నగర్

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనోధర్ రెడ్డి అన్నారు. సోమవారం జవహర్ నగర్ కార్పోరేషన్ 9వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో బాగంగా ఇంటింటికి తిరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని, అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.

ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నంలో బీజేపీ



- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

నవతెలంగాణ-కాప్రా

పదేండ్లలో బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ఎన్నికలు వచ్చినప్పుడు కొత్త హామీలను ఇస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నంలో ఉందని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ హయాంలో కేవలం కార్పొరేట్ సంస్థలు అభివద్ధి చెందాయని తెలిపారు. సామాన్యుడికి ఏది అందుబాటులో లేకుండా చేశారన్నారు. కాంగ్రెస్‌తోనే మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు, కార్మికులకు, సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. పార్టీ చర్లపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి బొడిగా ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ సీనియర్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు నరసింహారెడ్డి, రంజిత్ కుమార్, విజయ్ కుమార్, శివరాజ్ చంద్రం, హనుమంత్ గౌడ్, మహేష్ గౌడ్, శ్రీనివాసరావు, శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతాం



- బీఆర్ఎస్ పీర్జాదిగూడ మహిళా అధ్యక్షురాలు నిర్మల

నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతామని బీఆర్ఎస్ పీర్జాదిగూడ మహిళా అధ్యక్షురాలు నిర్మల అన్నారు. బీఆర్ఎస్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో పార్టీ మొదటి డివిజన్ నూతన మహిళా కమిటీ అధ్యక్షురాలిగా ఈ.పల్లవిని ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు మేయర్ జక్క వెంకట్ రెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షురాలు వై.శిరీష, మల్లిక, ప్రధాన కార్యదర్శి వై.సరస్వతి, సహాయ కార్యదర్శులు బి.నర్సమ్మ, లత, కోశాధికారి పారిజాత, సలహాదారులు పుష్ప,వాణిశ్రీ,వీణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు గతంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, వృద్ధాప్య, వితంతు పింఛన్ మొదలైన అభివద్ధి, సంక్షేమ పథకాలు అలాగే నేడు కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత హామీలను ప్రజలకు వివరిస్తూ మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన చీర్యాల మాజీ సర్పంచ్

నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో చీర్యాల మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపునకు కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కీసర మండలం ప్రెసిడెంట్ కొల కృష్ణ యాదవ్ , నరసింహ యాదవ్ చిందం అరుణ్ కుమార్ , సింగిరెడ్డి శశిధర్ రెడ్డి సింగిరెడ్డి శివారెడ్డి పాల్గొన్నారు.

రాగిడికి మద్దతుగా కార్పొరేటర్ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మపురి కాలనీ నాగలక్ష్మి నగర్ కాలనీలల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లతో కలిసి కార్పొరేటర్ ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ మల్లాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నవతెలంగాణ మానవి
www.navatelangana.com
మంగళవారం 30 ఏప్రిల్ 2024
హైదరాబాద్



అల్లంతో ఆరోగ్యం...

ప్రకృతి ప్రసాదించిన వన మూలికల్లో అల్లం ఒకటి. ఈ అల్లంతో అద్భుతమైన వైద్యం చేయవచ్చని నిపుణులు చెపుతారు. పసిపిల్లలున్న ఇంట్లో అల్లం, శొంఠి ఉండడం ఆనవాయితీ. మీ ఉదయాన్ని మీరు అల్లంతో ప్రారంభించాలి, ఎందుకంటే.. రోజువారీ మోతాదు విటమిన్ సి కోసం అల్లం టీ తాగితే సరిపోతుంది. కొద్దిపాటి అల్లం రసం తాగితే జీవక్రియను పెంచడంతోపాటు బ్యాక్టీరియా శరీరం లోకి ప్రవేశించలేదు. అల్లం సహజ నొప్పి నివారిణి, ప్రత్యేకంగా వ్యాయామం-ప్రేరిత కండరాల నొప్పి, ఋతు నొప్పిని అడ్డుకుంటుంది. పసుపు, అల్లం కలిపిన పాలు తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

థైరాయిడ్‌తో బాధపడుతున్నారా..



బరువులో హెచ్చుతగ్గులు, కుంగుబాటు, జుట్టు రాలడం, ఇవన్నీ థైరాయిడ్ లోపంతో వచ్చే సమస్యలు. అయోడిన్ లోపంతోపాటు జన్యువులు కూడా థైరాయిడ్ సమస్యకు కారణం అవుతాయి. పదిమంది మహిళల్లో నలుగురు థైరాయిడ్ సమస్య బారినపడతారని ఓ అంచనా! ఈ సమస్య ఎదురైతే ఈ జాగ్రత్తలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. జీర్ణాశయంలో ఉండే మంచి బ్యాక్టీరి యాను కాపాడుకోవాలి. పీచు పదార్థాలు తినడం, పెరుగులాంటి ప్రోబయా టిక్స్ తీసుకోవడం, టీపికి దూరం గా ఉండటం వల్ల పొట్టలో బ్యాక్టీరియా బాగుండి థైరాయిడ్ దుష్ప్రభావం తక్కువగా ఉంటుంది. ప్రొటీన్స్ అధిక మోతాదులో ఉండే ఆహారం తీసుకోవడం వల్ల థైరాయిడ్ హార్మోన్ కణాలకు అందుతుంది. ఇందుకోసం గుడ్లు, చేపలు, సోయామిల్క్ లాంటివి తీసుకోవచ్చు.

పోషకాహార నాయికలు

మన దేశంలో గర్భిణులు తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్నారు. వారి బిడ్డలు కూడా అదే సమస్యతో ఈ భూమ్మీదకు వస్తున్నారు. ఫలితంగా దేశం అనారోగ్య భారతంగా మారిపోతోందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాంటి సమస్య నుండే బయటపడేందుకు, పోషకాహార లోపంతో పోరాడేందుకు ఒడిశాలోని గిరిజన మహిళలు ముందుకు వచ్చారు. విటమిన్ ఏంజెల్స్ ఇండియా ద్వారా శిక్షణ పొందిన ఈ మహిళలు తమ కుటుంబంతో పాటు గ్రామాలను కూడా అరోగ్యంగా తీర్చిదిద్దుతున్నారు.

సుమతి ప్రధాన్ తన 20 మంది సభ్యుల కుటుంబాన్ని చూసుకోవడానికి ప్రతిరోజూ తెల్లవారుజామున 4 గంటలకు మేల్కొంటుంది. 22 ఏండ్ల ఆమె వంట చేసి ఇంటిని శుభ్రపరుస్తుంది. అయితే ఆమె ఒడిశాలోని టెంబ్లీ గ్రామంలోని తన పొరుగువారి వంటశాలలలో ఎక్కువ సమయం గడుపుతుంది. ఇతర కుటుంబాలను తనిఖీ చేస్తుంది, వారు ఏమి తిన్నారో అడుగుతుంది. అలాగే కిచెన్ గార్డెన్‌లను చూసుకోవడంలో వారికి సహాయం చేస్తుంది. సుమతి పోషకాహార లోపంతో పోరాడటానికి శిక్షణ పొందిన ఒక పోషణ్ మాయెలీ (పోషకాహార నాయకురాలు). ఒడిశాలోని కంధమాల్ జిల్లాలోని గిరిజన మహిళలతో సహా బలహీన వర్గాల్లో పోషకాహార లోపాన్ని పరిష్కరించడానికి ముంబైకి చెందిన నాన్-ప్రాఫిట్ విటమిన్ ఏంజెల్స్ ఇండియా(వీఏఐ) ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఎనిమిది మంది మహిళల్లో ఆమె కూడా ఒకరు.



తీవ్ర రక్తహీనతతో...

పాఠశాల నుండి గ్రాడ్యుయేట్ విద్యను పూర్తి చేసిన కొద్దిమంది స్త్రీలలో సుమతి పోషన్ మయెలీ కావడానికి ఆ సంఘంచే ఎన్నుకోబడింది. మార్చి 2023లో వీఏఐ ఒక కార్యక్రమం కోసం కంధమాల్ జిల్లాను సందర్శించింది. టెంబ్లి, కంజుమహా, పాడామి అనే మూడు గ్రామాలలో గర్భిణీలు తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్నారని కనుగొన్నారు. 'ఈ ప్రాంతం సహజంగా అనుకూలమైనది. అత్తి పండ్లు, ఖర్జూరం, చింతపండు, పసుపుతో సహా పోషకాలు అధికంగా ఉండే ఉత్పత్తులు ఇక్కడ సమృద్ధిగా ఉంటాయి. కానీ ఇక్కడ నివసిస్తున్న గిరిజన ప్రజలకు వాటిని తమ ఆహారంలో చేర్చుకోవాలనే అవగాహన లేదు. తరతరాలుగా వారు అన్నంలో ఉప్పు లేదా కారం కలుపుకుని తింటున్నారు' అని సంస్థ సీనియర్ మేనేజర్ రమేష్ రాయ్ అంటున్నారు.

స్థిరమైన మార్పుకై...

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం 2019 - 2020 మధ్య కంధమాల్ జిల్లాలో 53.4శాతం గర్భిణీలు రక్తహీనతతో ఉన్నారు. పోషకాహార లోపంతో పాటు ఆరోగ్య సంరక్షణ, విద్య వారికి అందుబాటులో లేనందున ఇతర సామాజిక నిర్ణయాధికారులలో కూడా ఈ ప్రాంతంలోని గ్రామాలు వెనకబడి ఉన్నాయి. 'సమీప ఆసుపత్రి 40 కి.మీ దూరంలో ఉంది. పాఠశాలల్లో పిల్లల సంఖ్య అత్యంత తక్కువ. పిల్లలు బడికి చేరుకోవడానికి 6-7 కి.మీ దూరం నడవాలి. అక్కడ వెంటనే స్థిరమైన మార్పుకై పని చేయాలని నిర్ణయించుకున్నాం' అని రాయ్ అంటున్నారు.

ఓ ఉద్యమంలా...

గత ఏడాది సుమతితో సహా మహిళలకు ఈ ప్రాంతంలో స్థానికంగా పండించే పండ్లు, కూరగాయలను తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గుర్తించేందుకు వీఏఐ శిక్షణ ఇచ్చింది. క్యారెట్, బీన్స్, ముల్లంగి, టమోటాలు, బచ్చలికూర, మునగకాయలు వంటి కూరగాయలను సమిష్టిగా పండించడంలో ఇప్పటి వరకు ఎనిమిది మంది పోషన్ మాలీస్‌లకు శిక్షణ ఇచ్చింది. కార్యక్రమం ప్రారంభంలో వీఏఐ సేంద్రీయ విత్తనాలను అందించింది. ఇది గ్రామాలలో మహిళా నేతృత్వంలోని స్వయం సహాయక సంఘాలచే ఓ ఉద్యమాన్ని ప్రారంభించింది.



పరిశోధనల ప్రకారం...

గత రెండు దశాబ్దాలుగా భారతదేశంలో ప్రీస్కూల్ పిల్లలలో పోషకాహార లోపం క్రమంగా పెరుగుతోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా ప్రకారం ఇది 2005-2006లో 6.6శాతం నుండి 2015-2016లో 7.5శాతానికి పెరిగింది. 2022లో ఐఐటి మద్రాస్‌కి చెందిన పరిశోధకుల బృందం భారతదేశంలో తల్లి, పిల్లల పోషకాహారలోపం అత్యంత తీవ్రమైన ఆరోగ్య ప్రమాదం అని కనుగొన్నారు. ఇది దేశ మొత్తం వ్యాధి భారంలో 15శాతం. పునరుత్పత్తి వయసులో ఉన్న మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉందని, పోషణ విషయంలో భారతదేశం వెనుకబడి ఉందని వారి అధ్యయనం వెల్లడించింది.

తీవ్రమైన పరిస్థితుల్లో...

'మేము మహిళలకు పెద్ద సమూ హాలలో శిక్షణ ఇవ్వాలని కూడా ఎంచుకున్నాము. ఇది ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, వంటశాల లలో నేర్చుకున్న వాటితో ప్రయోగాలు చేయడానికి వారిని ప్రేరేపించింది. ఒడియా చదవగలిగే, అత్యంత విద్యావంతులైన మహిళలు పోషన్ మాలీస్‌గా ఎన్నిక య్యారు' అని మహారాణా చెప్పారు. వీఏఐ కార్యక్రమం కేవలం గ్రామస్థులు తినే విధానాన్ని మాత్రమే మార్చలేదని సుమతి చెప్పారు. 'ఆహారం నిజంగా మా ప్రాధాన్యతలో లేదు. ప్రాథమిక పరిశుభ్రతపై కూడా మాకు అవగాహన లేదు. అనారో గ్యాలు వచ్చినా అడవుల్లో లభించే సహజ మూలికలపై ఆధారపడతాము. తీవ్రమైన పరిస్థితుల్లో మత గురువుల నుండి సహాయం తీసుకుంటాము' ఆమె చెప్పారు.



పోషకాహార లోపం ఉన్న తల్లి అటువంటి బిడ్డకే జన్మనిస్తుంది. ఇది ఒక చక్రంలా మారిపోతోంది.

ఇంటర్నెట్‌కు దూరంగా...

కార్యక్రమాన్ని అమలు చేయడానికి వీఏఐ స్థానిక ఎన్‌జీఓతో భాగస్వామ్యం పొందింది. ఈ ప్రాంతాన్ని సర్వే చేయడం, ఛాయాచిత్రాలు తీయడం, అడవులలో పండే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ఎన్‌జీఓ కొత్త వంటకాలను స్థానికులకు పరిచయం చేసింది. 'ఈ కార్యక్రమంలో మేము కావాలనే ఇంటర్నెట్‌కు దూరంగా ఉన్నాము. ఎందుకంటే గ్రామస్తులు ఇష్టపడే సంస్కృతికి వారిని దూరం చేయకూడదనుకున్నాము. కమ్యూనిటీ కిచెన్‌లలో ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహించి మెరుగైన ఆహార పద్ధతులను అవలంబించడంలో వారికి సహాయపడతాము' అని ఎన్‌జీఓతో కలిసి పనిచేస్తున్న దిన్‌బంధు మహారాణా చెప్పారు.

మార్పు అందుబాటులో ఉంది

పోషన్ మాలీస్‌లు వారి సొంత కుటుంబాలను జాగ్రత్తగా చూసుకోవడంతో పాటు మెరుగైన ఆరోగ్యం వైపు వారి కమ్యూనిటీలను నడిపారు. అయితే పోషకాలు అధికంగా ఉండే ఆహారాలకు మారిన తర్వాత గ్రామస్తుల ఆరోగ్యం మెరుగుపడింది. 'నాయకులుగా మొదట మన ఇళ్లలో మార్పును ప్రేరేపించాలి. ప్రతి స్త్రీ లేత పసుపు కళ్లతో, తీవ్రమైన అలసట, ఇమ్యునో డిఫిషియెన్సీతో పోరాడిన సమయం నుండి వారు ఇప్పుడు మార్పు సాధ్యమని, ముఖ్యంగా అందుబాటులో ఉందని నమ్ముతున్నారు. ఇప్పుడు నేను దీని కోసం గడిపే సమయం చాలా పెరిగింది. కానీ వస్తున్న మార్పు నన్ను ఉత్తేజరపరుస్తుంది' అని టెంబ్లీకి చెందిన మరో పోషన్ మయెలీ రుటా ప్రధాన్ చెప్పారు. ■

డబ్బు రాజకీయాలను ఓడించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. భువనగిరి కమ్యూనిస్టుల కోట అన్నారు. మొట్టమొదటి పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ప్రాంతం నుంచి పోటీ చేసిన రావి నారాయణరెడ్డిని అత్యంత మెజారిటీతో గెలిపించిన ఈ ప్రాంత ప్రజలు ఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటి చెప్పారన్నారు. మళ్లీ జహంగీర్ కోసం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అధిక ఓట్లు వేసి దేశవ్యాప్తంగా ఎర్రజెండా ప్రాధాన్యతను పెంచాలన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను మార్చనున్నాయన్నారు. ఎట్లాంటి ఉద్యమ చరిత్ర లేని రాజకీయ వ్యాపారులైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. నిస్వార్థంగా 35 ఏండ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్న ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలవాలని చూస్తోందని విమర్శించారు. మోడీ పదేండ్ల కాలంలో రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కడమే కాకుండా ప్రశ్నించిన వారిని జైల్లో పెడుతున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న బూర నర్సయ్య గౌడ్, క్యామ మల్లేష్, చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎట్లాంటి ఉద్యమ చరిత్ర లేదన్నారు. గెలిచే వరకు ఒక పార్టీ.. గెలిచాక మరో పార్టీ మారే చరిత్రహీనులకు ఓట్లు వేయొద్దని అన్నారు. పుట్టపాక ప్రజా ఉద్యమ కేంద్రంగా కొనసాగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, నాయకులు జి.శ్రీనివాసచారి, గౌడ యాదిరెడ్డి, దొంతగోని పెద్దులు, తుమ్మల నర్సిరెడ్డి, పిట్ట రాములు, కేసిరెడ్డి యాదవ రెడ్డి, చింతకాయల నరసింహ, వర్కాల చంద్రశేఖర్ రావిరాల మల్లేష్, శివశక్తి లాలయ్య పాల్గొన్నారు.

789 టీఎంసీలకు పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్(ఎస్‌వోసీ) దాఖలు చేసింది. ఇప్పటికే తన వాదనలను జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు సమర్పించింది. ఈమేరకు సాగునీటి శాఖ అధికారులు పలుమార్లు చర్చించడంతోపాటు కొత్త ప్రభుత్వంతోనూ సంప్రదింపులు చేశాక ఎస్‌వోసీ కేడబ్ల్యూడీటీకి అందజేసింది. ఆంధ్రప్రదేశ్ సర్కారు నుంచి ఎస్‌వోసీ వాదనలను ఇంకా రికార్డు చేయలేదు. అక్కడ సాధారణ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. నోటిఫికేషన్ రాకముందే వాదనలు వినిపించే అవకాశం ఉన్నా, ఆ ప్రయత్నం ఏపీ సాగునీటి శాఖ అధికారులు చేయలేకపోయారు. దీంతో ఏపీపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. కేడబ్ల్యూడీటీ పదే పదే ఎస్‌వోసీ దాఖలు చేయాలంటూ ఏపీ అధికారులకు చెప్పినా, పెడచెవిన పెట్టడంతో ట్రిబ్యునల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. చివరకు పది రోజుల కింద ఢిల్లీలో జరిగిన కేడబ్ల్యూడీటీ-2 సమావేశంలో ఎస్‌వోసీ దాఖలు చేయడానికి కొంత సమయం ఇచ్చారు. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో ఉన్న 1050 టీఎంసీలకుగాను 789 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలనే డిమాండ్‌ను ట్రిబ్యునల్ ముందు ఉంచినట్టు సమాచారం. నిర్మాణం పూర్తయి వినియోగంలో ఉన్న ప్రాజెక్టులకు 299 టీఎంసీలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు 238 టీఎంసీలు, భవిష్యత్‌లో కట్టనున్న ప్రాజెక్టులకు 216 టీఎంసీలు, తాగునీటి అవసరాలకు 36 టీఎంసీలు కలిపి మొత్తం 789 టీఎంసీలు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. కనీస మొత్తంగా 75 శాతం లభ్యత(డిపెండబిలిటి) ఆధారంగా 555 టీఎంసీలు, 65 శాతం లభ్యత ఆధారంగా 575 టీఎంసీలు కేటాయించాలని ట్రిబ్యునల్‌కు నివేదించింది. మిగులు జలాల్లో 291 టీఎంసీలు ఇవ్వాలని కోరింది. అలాగే వీటిని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోవడానికి అవకాశం ఉంటుందని తెలంగాణ సాగునీటి శాఖ కేడబ్లూడీటీ-2 ట్రిబ్యునల్‌కు విజ్ఞప్తి చేసింది. ఏపీ వాదనలను ట్రిబ్యునల్ విన్నాక, తుది నిర్ణయం తీసుకోనుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న సాధారణ ఎన్నికలు ముగిసాక మళ్లీ వాదనలు ఢిల్లీలో జరగనున్నాయి. ఆ తర్వాత కృష్ణా జలాల వివాదం కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఎప్‌సెట్‌లో ఫేషియల్ రికగ్నైజేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, జేఎన్టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డి చెప్పారు. మొదటిసారి అభ్యర్థులకు ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. వచ్చేనెల ఏడు నుంచి 11 వరకు ఎప్‌సెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామన్నారు. అదేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం, తొమ్మిది నుంచి 11 వరకు ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు జరుగుతాయని వివరించారు. ఇంజినీరింగ్‌కు 2,54,543 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 1,00,260 మంది కలిపి మొత్తం 3,54,803 మంది అభ్యర్థులు రికార్డు స్థాయిలో దరఖాస్తు చేశారని అన్నారు. ఇందు కోసం అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 135, ఇంజినీరింగ్ విభాగానికి 166 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని జేఎన్టీయూహెచ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గతం కంటే 20 అదనంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. సోమవారం నుంచి అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే ప్రక్రియ ప్రారంభమైందని వివరించారు. ప్రతిరోజూ రెండు విడతల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు రాతపరీక్షలను నిర్వహిస్తామన్నారు. ఉదయం 7.30 నుంచి, మధ్యాహ్నం 1.30 నుంచి అంటే పరీక్షా ప్రారంభానికి 90 నిమిషాల ముందు నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని చెప్పారు.

నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఒకరోజు ముందే పరీక్షా కేంద్రాలను చూసుకోవాలనీ, సకాలంలో పరీక్షా కేంద్రాల్లోకి చేరుకోవాలని సూచించారు. ఒకేరోజు జాతీయ స్థాయి పరీక్షలుంటే ముందే సమాచారం ఇవ్వాలన్నారు. బయోమెట్రిక్ విధానం అమల్లో ఉన్నందున అభ్యర్థులు మెహందీ (గోరింటాకు), టాటూలు వేసుకురావొద్దని కోరారు. బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్ను, హాల్‌టికెట్, దరఖాస్తు ఫారం, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులైతే కుల ధ్రువీకరణ పత్రం వెంట తెచ్చుకోవాలని చెప్పారు. వాటర్ బాటిళ్లు తెచ్చుకోవద్దనీ, పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని అన్నారు. కాలిక్యులేటర్లు, మ్యాథమెటికల్, లాగ్ టేబుళ్లు, పేజర్లు, సెల్‌ఫోన్లు, చేతిగడియారం, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పరీక్షా కేంద్రాల్లోకి తెచ్చుకోవద్దని సూచించారు. అభ్యర్థులకు ఇబ్బందుల్లేకుండా ఉన్నత విద్యామండలి, జేఎన్టీయూహెచ్, టీసీఎస్ జాగ్రత్తలు తీసుకున్నాయని అన్నారు. సమస్యలుంటే హెల్ప్‌లైన్ కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఇతర వివరాల కోసం https://eapcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి కోరారు. గతేడాది కంటే ఏపీ నుంచి రెండు వేల మంది తక్కువగా దరఖాస్తు చేశారని అన్నారు.

ఈ ఏడాది ఉమ్మడి ప్రవేశాలు : విజయ్‌కుమార్‌రెడ్డి

ప్రవేశాల ప్రక్రియ నోటిఫికేషన్ ఇచ్చిన తేదీ ప్రామాణికమని ఎప్‌సెట్ కో కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఈ ఏడాది ఏపీ, తెలంగాణ విద్యార్థులకు ఉమ్మడి ప్రవేశాల ప్రక్రియ ఉంటుందన్నారు. ఈ నెలాఖరులోగా ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు, పీజీఈసెట్ కన్వీనర్ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎప్‌సెట్ వివరాలు

జెండర్	ఇంజినీరింగ్	అగ్రికల్చర్, ఫార్మసీ	మొత్తం
అమ్మాయిలు	1,03,862	73,224	1,77,086
అబ్బాయిలు	1,50,600	27,003	1,77,603
మొత్తం	2,54,462	1,00,227	3,54,689

బీజేపీ-జేడీఎస్ కూటమికి ఎదురు దెబ్బ?

(మొదటిపేజీ తరువాయి)

మహిళలను లైంగికంగా వేధించినట్లు అందులో స్పష్టంగా కన్పిస్తోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు. ఇదిలావుండగా వీడియో క్లిప్పింగ్ వెలుగులోకి రాగానే ప్రజ్వల్ రేవణ్ణ జర్మనీకి పరారయ్యారని వార్తలు వస్తున్నాయి. హసన్‌లో ఈ నెల 26నే పోలింగ్ జరిగింది. దానికి రెండు రోజుల ముందే వీడియో క్లిప్పింగులు ప్రచారంలోకి వచ్చాయి. లైంగిక వేధింపుల ఉదంతాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి చౌదరి సుమోటోగా స్వీకరించారు. రేవణ్ణ అనేక మంది మహిళలను లైంగికంగా వేధించారని ఆరోపణలు రావడంతో దీనిపై విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని కోరారు. ఈ వ్యవహారంలో పారదర్శక విచారణకు సహకరిస్తామని జేడీ (ఎస్) నేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రజ్వల్ రేవణ్ణ మేనమామ కుమారస్వామి తెలిపారు. కాగా ఈ వివాదంతో తనకేమీ సంబంధం లేనట్లుగా బీజేపీ వ్యవహరిస్తోంది. అయినప్పటికీ ఆ పార్టీలో కలవరపాటు కన్పిస్తూనే ఉంది. రెండో దశ పోలింగ్‌లో ఈ ఉదంతం ప్రభావం చూపుతుందేమోనన్న ఆందోళన బీజేపీలో వ్యక్తమవుతున్నా పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది.

వెయ్యికి పైగా దేవెగౌడ మనవడి రాసలీలల వీడియోలు

(మొదటిపేజీ తరువాయి)

లొంగదీసుకుని లైంగిక కోరికలు తీర్చుకోవడమే టార్గెట్‌గా ఎంతో మంది మహిళల జీవితాలను నాశనం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. వారి ఆరోపణలకు బలం చేకూరుస్తూ వీడియోలు బయటపడటం జేడీఎస్‌లో కలకలం రేపుతోంది.

మాజీ మంత్రి హెచ్‌డి రేవణ్ణ, ఎంపీ ప్రజ్వల్‌పై లైంగిక దౌర్జన్యం కేసు నమోదు చేసిన బాధిత మహిళ (47) వారికి బంధువే కావడం సంచలనం సృష్టిస్తోంది. ప్రజ్వల్ తల్లి భవానీకి బాధితురాలు స్వయానా మేనత్త కుమార్తె కావడం గమనార్హం. రేవణ్ణ మంత్రిగా ఉన్నప్పుడు ఆమెకు పాల కేంద్రంలో, వసతి గృహంలో పని కల్పించాడు. ఆ తరువాత 2015లో ఆమెను వారి ఇంట్లో పనికి చేర్పించారు. రేవణ్ణ నివాసంలో ఆరుగురు మహిళలు, యువతులు పని చేసేవారు. ఇంట్లో చేరిన కొన్నాళ్లకే తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు వాపోయింది. స్టోర్ రూంకి పిలిపించుకుని అసభ్యంగా ప్రవర్తించేవాడని.. స్నానం చేయించాలని చెప్పి బాత్‌రూంకి తీసుకెళ్లి లైంగికంగా వేధించేవాడని ఆమె ఆరోపించింది. తననే కాకుండా తన కుమార్తెనూ ప్రజ్వల్ వదల్లేదని.. అతనికి భయపడి ఫోన్ నంబర్ బ్లాక్ చేసిందని వివరించింది. కొన్నాళ్లకు తాను పని మానేసి బయటకి వచ్చేశానని.. వీడియోలు బయటకు రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మాట్లాడుతున్నానని బాధితురాలు వాపోయింది.

వీడియోలు తీసి బెదిరింపులు..

ప్రజ్వల్ వీడియోలు తీసి వాటి ఆధారంగా అమ్మాయిలను లోబరుచుకునేవాడని కొందరు ఆరోపిస్తున్నారు. అలా ఏకంగా మూడు వేలకుపైగా వీడియోలు తీశాడని.. వెయ్యి మందికిపైగా మహిళలపై అత్యాచారానికి పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

సిట్ ఏర్పాటు

జేడీఎస్ ఎంపీ రాసలీల ఆరోపణలపై కర్ణాటక ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఏడీజీపీ బికె సింగ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బందాన్ని (సిట్) ఏర్పాటు చేశామని రాష్ట్ర హోం మంత్రి పరమేశ్వర్ ప్రకటించారు. కాగా.. అశ్లీల వీడియోల అంశం హల్‌చల్ చేస్తున్న సమయంలోనే ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లిపోవడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. అయితే సిట్ దర్యాప్తులో భాగంగా ఆయన్ని వెనక్కి తీసుకువచ్చి విచారిస్తామని పరమేశ్వర్ తెలిపారు.

మరోవైపు.. ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించి పలు వీడియోలు ప్రస్తుతం రాష్ట్రమంతటా వైరల్‌గా మారాయి. ప్రజ్వల్ రేవణ్ణ పలువురు మహిళలతో అశ్లీలంగా ఉన్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. దీంతో బాధిత మహిళలు న్యాయం చేయాలని టివి చానళ్లు, మహిళా కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రజ్వల్ అశ్లీల వీడియోలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నాగలక్ష్మి చౌదరి సీఎంకు లేఖ రాశారు. ఈ విషయమై ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ బెంగళూరులో మాట్లాడుతూ.. ప్రజ్వల్ దేశం విడిచి పారిపోవడం సిగ్గుచేటన్నారు. కాగా.. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కావాలని మార్ఫింగ్ వీడియోలను ప్రచారం చేశారని ప్రజ్వల్ రేవణ్ణ ఆరోపించారు.

నేడే టెన్త్ ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది అబ్బాయిలు, 2,50,433 మంది అమ్మాయిలున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం (స్పాట్ వాల్యుయేషన్) ప్రక్రియ ఈనెల నాలుగో తేదీ నుంచి ప్రారంభమైంది. రాష్ట్రంలో 18 జిల్లాల్లో 19 మూల్యాంకన కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఫలితాల కోసం http://results. bse.telangana.gov.in లేదా http://results.bsetelangana.org వెబ్‌సైట్లను సంప్రదించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు తెలిపారు.

మేమేమన్నా మీ భార్యలమా?

(మొదటిపేజీ తరువాయి)

మా చీరలను కొనుగోలు చేస్తాము' అని మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో గిరిజన మహిళలు ప్రాథమిక సౌకర్యాల కోసం డిమాండ్ చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబయికి 120 కి.మీ దూరంలో ఉన్న గ్రామం లోపల పగిలిపోయిన రోడ్లు, తాత్కాలిక గృహాలు, చేతిపంపుల వద్ద నీటి కోసం మహిళల కష్టాలు కనిపిస్తాయి.

ఎన్నికలను ప్రకటించి.. మార్చి 16న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) అమల్లోకి రావటానికి కొన్ని రోజుల ముందు కేంద్రం ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకం కింద ఉచిత ఆహార ధాన్యాలను పొందేందుకు వెళ్లిన సమయంలో అనేక గ్రామాల ప్రజలకు స్థానిక రేషన్ అవుట్‌లెట్లలో సంచులు, చీరలను ఉచితంగా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ పథకం కింద మహిళలకు ఈ చీరలను ఇచ్చారు. గత ఏడాది నవంబర్‌లో, మహారాష్ట్ర ప్రభుత్వం 2028 వరకు ప్రతి సంవత్సరం 'అంత్యోదయ' రేషన్ కార్డులను కలిగి ఉన్న మహిళలకు ఉచితంగా చీరలను అందించే పథకాన్ని ప్రారంభించింది.

ఏప్రిల్ 3, 8 తేదీలలో, పాల్ఘర్‌లోని 23 గ్రామాలకు చెందిన అనేక మంది గిరిజన మహిళలు జవహర్, దహను తహసీల్దార్ కార్యాలయాలకు ర్యాలీగా వెళ్లి ఉచిత చీరలు, బ్యాగులు తిరిగి ఇచ్చారు." మాకు ఉచితాలు ఇవ్వకండి. మాకు ఉద్యోగాలు ఇవ్వండి. మంచి పాఠశాలలు, మెరుగైన రోడ్లు, వైద్యం కల్పించండి" అనేది వారి ఉద్యమ సందేశమని తెలిపారు. "నీటి సరఫరా లేదు. ఉద్యోగాలు లేవు. ఉచిత చీరలతో మేం ఏమి చేస్తాము?" అని అక్కడి మహిళలు ప్రశ్నించారు. "మాకు ఈ చీరలు, బ్యాగులు వద్దు.. నీళ్ల కోసం ఎప్పుడో తెల్లవారుజామున 4, 5 గంటలకు నిద్ర లేస్తాం. ఇక్కడ లైట్లు లేవు. పైగా రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. నీళ్ల కోసం కనీసం 30 నిమిషాల పాటు నడిచి వెళ్లాలి" అంటూ గిరిజన మహిళలు ఆవేదనను వ్యక్తం చేశారు.

ఆపరేషన్ ఆకర్ష్

- ఇండోర్‌లో బీజేపీ ప్రలోభాలు
- నామినేషన్ ఉపసంహరించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి

ఇండోర్ : పోలింగ్ సమయం సమీపిస్తున్న కొద్దీ బీజేపీ తన ప్రలోభాల పర్వాన్ని ముమ్మరం చేస్తోంది. తాజాగా బీజేపీ ప్రలోభాలతో ఇండోర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతి బామ్ తన నామినేషన్‌ను సోమవారం ఉపసంహరించుకున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా ధ్రువీకరించింది. ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్న వీడియో ప్రకారం బీజేపీ ఎమ్మెల్యే రమేష్ మెండోలాతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన బామ్ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. మరోవైపు బామ్‌కు బీజేపీలోకి స్వాగతం పలుకుతూ బీజేపీ నాయకులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. బామ్ త్వరలోనే బీజేపీలో చేరుతారని ప్రచారం జరుగుతోంది. ఇండోర్‌లో మే 13న ఎన్నికలు జరుగుతాయి.



కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు

శ్రామికవర్గ వ్యతిరేకి మోడీని దించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జాన్‌వెస్లీ

- వనపర్తిలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశం
- ఇండియా కూటమి లక్ష్యం.. బీజేపీ ఓటమి : మంత్రి జూపల్లి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో అరాచక పాలన సాగిస్తున్న మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే రాచరిక పాలన కొనసాగుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జాన్‌వెస్లీ అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల సీపీఐ(ఎం) జిల్లా కమిటీల విస్తృత స్థాయి సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగింది. వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. దీనికి మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని సీపీఐ(ఎం) నేతలను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మద్దతు తెలియజేస్తున్నట్టు సీపీఐ(ఎం) నేతలు తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వీరయ్య, జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. లౌకిక ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఏర్పడిన ఇండియా కూటమిలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో సీపీఐ(ఎం) మద్దతు ఇస్తుందన్నారు. రెండుసార్లు అధికారం వెలగబెట్టిన బీజేపీ ప్రభుత్వం ఈ దేశానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. చెప్పుకోవడానికి ఏమీ లేక రాముడి అక్షింతలు, రామాలయం అంటూ ప్రచారం చేస్తుందని విమర్శించారు.

దేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మొదటి దశ ఎన్నికల పోలింగ్ సరళిని చూస్తే.. ఫలితాలు బీజేపీకి వ్యతిరేకంగా వచ్చే అవకాశం ఉండటంతో ప్రధాని మోడీ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారన్నారు. ఇప్పటి వరకు మెజారిటీ ఉందన్న ధీమాతో ప్రజాస్వామ్య విలువలను మంటగలిపి అరాచక పాలన కొనసాగిస్తుందని చెప్పారు. ఇప్పుడున్న సీట్ల కంటే మెజార్టీగా 400 ఎంపీ సీట్లను బీజేపీకి అందిస్తే రాజ్యాంగంలో సవరణలు చేపట్టి చట్టాలు చేస్తామని చెబుతున్నారని తెలిపారు. దేశంలో ఇప్పటికే శ్రామిక వర్గానికి వ్యతిరేకంగా కార్మిక చట్టాలను మార్చిందని తెలిపారు. శ్రామిక వర్గం తమ హక్కులను కాపాడుకునేందుకు ధర్నాలు చేసే వీలులేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల ఆర్థిక స్థితిని పూర్తిస్థాయిలో దెబ్బ తీసిందన్నారు.

ఎన్నికల్లో ఓడిపోయే పరిస్థితులు ఏర్పడుతుండటంతో బీజేపీ నేతలు ఒక మెట్టు దిగి రిజర్వేషన్లు కొనసాగిస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హిందూ రాజ్యం, ఒకే భాష, ఒకే పార్టీ, ఒకే నాయకుడు అన్న రీతిలో ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, పనిచేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణలో ఇండియా కూటమిలో పనిచేస్తున్న కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని భావించి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు సీపీఐ(ఎం) కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

సీపీఐ(ఎం) ప్రజాపోరాటాలే స్ఫూర్తి.. : మంత్రి జూపల్లి




పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో ముందుకెళుతున్న సీపీఐ(ఎం) ప్రజాపోరాటాలే తమకు స్ఫూర్తి అని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దేశాన్ని బీజేపీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందన్నారు. ఈసారి బీజేపీ అధికారంలోకి వస్తే 100 శాతం రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు రాముని అక్షింతలు అంటూ ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతున్నారన్నారు. ఈ అక్షింతలు నిరుద్యోగం, పేదరికం, కుల వ్యవస్థ నిర్మూలన సాధిస్తాయా అని ప్రశ్నించారు. వామపక్షాలు, ఇతర ఇండియా కూటమి పార్టీలు, కాంగ్రెస్ ఆలోచన ఒకటేనని, బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యానికి రక్షించాలని చెప్పారు. ఎన్నికల అనంతరం కూడా మిత్రపక్షాల కూటమి కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వామపక్షాలతో కలిసి పోతాం : మల్లు రవి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరగానే స్పందించిన ఆ పార్టీ కేంద్ర నాయకత్వం అంగీకారం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా ఎల్లకాలం ప్రజా సమస్యలను ఎండగడుతూ ఉద్యమాలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసే వామపక్ష పార్టీలకు అభినందనలు తెలిపారు. సీపీఐ(ఎం), ప్రజాసంఘాలను కలుపుకుని పోవడం ద్వారా మతతత్వ విధానాలను నిరోధించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిసి రావడం చారిత్రాత్మక పరిణామ మన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ, కిల్లె గోపాల్, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాల కార్యదర్శులు పర్వతాలు, వెంకటస్వామి, నాయకులు పుట్ట ఆంజనేయులు కందికొండ గీత, ఆర్.శ్రీనివాసులు, లక్ష్మి బాల్‌రెడ్డి, నర్మద, మేకల ఆంజనేయుల తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల రసవత్తరం..!

- బరిలో బలమైన నేతలు.. త్రిముఖ పోరు..!
- పోటాపోటీగా ప్రధాన పార్టీల హామీలు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారింది. ఈ ప్రాంతంలో మూడు ప్రధాన పార్టీల నుంచి బలమైన నాయకులు బరిలో నిలవడమే దీనికి కారణం. పోటీలో ఉన్నవారిలో ఇద్దరు.. ఈ ప్రాంతానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహించగా.. ఒకరు ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మెన్‌గా పనిచేశారు. దాంతో చేవెళ్లలో ఎన్నికల ప్రచారం రసవత్తరంగా మారింది. అభ్యర్థులు ఎవరి బలాన్ని వారు నిరూపించు కునే పనిలో పడ్డారు. గెలుపు తమదంటే.. తమదని.. ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. త్రిముఖ పోరులో విజయం ఎవరిని వరిస్తుందోనని చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో తీవ్ర చర్చ జరుగుతోంది.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్‌కు సెంటిమెంట్‌గా ఉన్న చేవెళ్ల గడ్డపై హస్తం జెండా ఎగిరితే.. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తోందన్న ఆశతో ఆ పార్టీ ఉంది.దాంతో కాంగ్రెస్ నేతలు చేవెళ్లను కైవసం చేసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.అందులో భాగంగానే బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని మరీ టికెట్ కేటాయించారు. కాంగ్రెస్ నుంచి ఇక్కడ గడ్డం రంజిత్‌రెడ్డి బరిలో నిలవగా.. సిట్టింగ్ ఎంపీగా, సౌమ్యుడిగా ఆయనకు మంచి పేరు ఉంది. ఇక బీజేపీ నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బరిలో నిలిచారు. గతంలో బీఆర్ఎస్ ఎంపీగా పనిచేసిన ఇతను ప్రస్తుతం బీజేపీ నుంచి పోటీలో నిలిచారు. బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా గెలవాలని భావిస్తున్న స్థానాల్లో చేవెళ్ల ముందు వరుసలో ఉంది. దాంతో ఇక్కడ పార్టీ అధిష్టానం సీరియస్‌గా ఫోకస్ పెట్టింది. ఇక బీఆర్ఎస్ విషయానికి వస్తే సిట్టింగ్ ఎంపీ పార్టీ మారడంతో బీసీ సామాజిక తరగతికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను బరిలోకి దింపింది. బీసీ నేతగా పేరున్న కాసాని బరిలో ఉండటం, గతంలో రెండు సార్లు ఇక్కడ బీఆర్ఎస్ జెండా ఎగరడంతో ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ సాధించాలని ఆ పార్టీ భావిస్తోంది. చేవెళ్ల పార్లమెంట్‌లో నాలుగు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండటం.. కలిసొచ్చే అంశంగా ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

పోరులో తగ్గేదేలేదంటున్న త్రిమూర్తులు..

చేవెళ్ల పార్లమెంట్ బరిలో నిలిచిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటా పోటీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాన పార్టీల ముగ్గురు అభ్యర్థులు ఒకరిని మించి మరొకరు అన్నట్టు ధనబలంతో తలపడు తున్నారు. ఎన్నికల్లో ఎంత ఖర్చు అయినా పర్వాలేదు గెలుపే లక్ష్యంగా ముందుకెళు న్నారు.ముగ్గురికీ గెలుపు ప్రతి ష్టాత్మకం కావడంతో నువ్వానేనా అన్నట్టు పోటీ పడు తున్నారు.కాంగ్రెస్ ఆరుగ్యారంటీలు, కేంద్రం లోని న్యాయ్ పాంచ్ పేరుతో హామీల వర్షం కురిపిస్తోంది. ఉపాధి అవకాశాల కోసం పరి శ్రమలు తీసుకువస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి హామీలు ఇస్తున్నారు. బీజేపీ 'మోడీ గ్యారంటీ' పేరుతో యువతను ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తోంది.బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నియోజకవర్గానికి ప్రత్యేక మ్యాని ఫెస్టోను తయారు చేసి ప్రజల్లోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గత పదేం డ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరుతున్నారు. ఈ త్రిముఖ పోరులో ఎవరిని విజయం వరిస్తుందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

నవచిత్రం

భయపెడుతూనే నవ్విస్తాం



అత్యంత విజయవంతమైన హార్రర్ కామెడీ సిరీస్ 'అరణ్మనై' నుంచి సుందర్. సి, తమన్నా భాటియా, రాశీ ఖన్నా నటించిన 'అరణ్మనై 4' మే 3న థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. తెలుగులో 'బాక్' అనే టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రానికి సుందర్ సి దర్శకత్వం వహించారు. గ్రాండ్‌గా జరిగిన ఈ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మేకర్స్ 'బాక్' ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

హీరోయిన్ రాశి ఖన్నా మాట్లాడుతూ,'డైరెక్టర్ సుందర్ సి ఈ సినిమాకి బ్యాక్ బోన్. ఆయన చాలా క్లియర్ విజన్‌తో సినిమా చేశారు. నాకు హార్రర్ సినిమాలు చాలా ఇష్టం. కానీ అవి తీయడం ఎంత కష్టమో ఈ సినిమా సమయంలో తెలిసింది. చాలా అద్భుతమైన టెక్నికల్ టీంతో ఈ సినిమా చేశాం. మ్యూజిక్ వండర్ ఫుల్‌గా ఉంటుంది. ఈసారి 'బాక్'కి గ్లామర్ పెరిగింది. తమన్నా ఇప్పటివరకూ చేయని ఓ కొత్త పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే పాట వైరల్ అవుతుంది. ఇందులో హార్రర్ గ్లామర్, థ్రిల్, కామెడీ అన్నీ ఉన్నాయి. కోవై సరళతో వర్క్ చేయడం మంచి అనుభూతి. బాక్ మే 3న వస్తోంది. ఇది పర్ఫెక్ట్ సమ్మర్ ట్రీట్. ఫ్యామిలీతో కలసి చూడాలి. ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలు ఎంజాయ్ చేసే సినిమా ఇది. తెలుగులో విడుదల చేస్తున్న సురేష్ ప్రొడక్షన్‌కి ధన్యవాదాలు' తెలిపారు.

పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



మల్లి అంకం

అల్లరి నరేష్ నటించిన అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మించారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మే 3న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మల్లి మీడియాతో ముచ్చటించారు.

"ఆ ఒక్కటీ అడక్కు' ఈ కథకు యాప్ట్ టైటిల్. ఈ టైటిల్ పెట్టాలనే ఆలోచన కూడా నరేష్‌దే. కేవలం టైటిల్ వరకే తీసుకున్నాం. ఈ కథకు, ఆ సినిమాకు సంబంధం లేదు. పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ వుంటాయి?, కొందరు ఆ ఎమోషన్స్‌ని ఎలా క్యాష్ చేసుకుంటారు? ఇలాంటి అంశాలని చాలా వినోదాత్మకంగా చూపిస్తూనే ఎమోషనల్ కనెక్ట్ అయ్యేలా ప్రెజెంట్ చేశాం. ఇందులో ఉండే కంటెంట్‌కి అందరూ కనెక్ట్ అయ్యేలా వుంటుంది. ఇది అందరినీ అలరించే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.

హీరోని పెళ్లి గురించి అందరూ అడుగుతున్నప్పుడు ఆయన సమాధానంగా చెప్పే మాట 'ఆ ఒక్కటీ అడక్కు'. నిజానికి పెళ్లి గురించి అందరూ చాలా తేలిగ్గా అడిగేస్తారు కానీ.. తీసుకున్నవారు దాన్ని చాలా పెయిన్ ఫీల్ అవుతారు. ఆ కుటుంబంలో కూడా అదో బాధలా ఉంటుంది. ఇందులో ఆ ఎమోషన్‌ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశాం. ఇందులోని కామెడీ, ఎమోషన్ ఆడియన్స్‌ని హత్తుకునేలా ఉంటాయి. ఇందులో ప్రత్యేకంగా సందేశంలా ఉండదు. కానీ.. పెళ్లి ఎప్పుడు? అని అడగడం కన్నా మీ దగ్గర ఏదైనా మంచి సంబంధం ఉంటే చూసి పెట్టండనే ఆలోచనని రేకెత్తించేలా ఈ సినిమా ఉంటుంది. అలాగే పెళ్లి సంబంధాల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో కూడా చూపించే సినిమా కూడా ఇది. నరేష్ ఫస్ట్ హాఫ్ విని 'ఈ కథ మనం చేసేద్దాం' అన్నారు. ఆయన క్యారెక్టరైజేషన్, పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తాయి. ఫారియా పాత్ర ఇందులో చాలా కీలకంగా వుంటుంది. కథ ఆమె పాత్ర ద్వారానే మలుపు తిరుగుతుంది. ఫరియాలో మంచి కామెడీ టైమింగ్ వుంది. ఇందులో తన పాత్రని చాలా అద్భుతంగా చేసింది' అని చెప్పారు.

భిన్న కాన్సెప్ట్‌తో గుట్టు చప్పుడు



డాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బ్రహ్మాజీ కుమారుడు సంజయ్‌రావ్, ఆయేషాఖాన్ జంటగా మణీంద్రన్ దర్శకత్వంలో డా॥ లివింగ్‌స్టన్ నిర్మిస్తున్న రొమాంటిక్ మాస్, యాక్షన్, లవ్ ఎంటర్‌టైనర్ 'గుట్టు చప్పుడు'. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్ర టీజర్‌ను తాజాగా హీరో సాయి దుర్గా తేజ్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ప్రసాద్‌ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నటులు బ్రహ్మాజీ టీజర్‌ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి నటిస్తున్న 3వ సినిమా ఇది. మంచి నిర్మాత, టెక్నీషియన్స్‌ను కుదిరారు. భారీ బడ్జెట్‌తో తీశారు. దర్శకుడు కూడా తీసిన కంటెంట్‌ను మళ్లీ చెక్ చేసుకుంటూ జాగ్రత్తగా ఈ సినిమా చేశారు. ఈ టీజర్ చూసిన తర్వాత సినిమా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఏర్పడింది' అని తెలిపారు.

'డైరెక్టర్ మణీంద్రన్ కథ చెప్పినప్పుడు ఎగ్జైట్‌గా ఫీలయ్యా. ఇదొక ప్రేమ, యాక్షన్, రొమాంటిక్‌తో పాటు మంచి మెసేజ్‌తో కూడిన సినిమా. హీరో సంజయ్ రెండు రకాల షేడ్స్‌ను అద్భుతంగా చేశారు. టీజర్‌లో మీరు చూసింది కొద్దిగానే. సినిమాలో ఇంకా మంచి స్టఫ్ ఉంది. క్లైమాక్స్ ఫైట్‌ను దాదాపు 75 లక్షల రూపాయలతో జహీరాబాద్ షుగర్ ఫ్యాక్టరీలో తీశాం' అని నిర్మాత లివింగ్‌స్టన్ చెప్పారు.

సంగీత దర్శకుడు గౌర హరి మాట్లాడుతూ,' సంగీతానికి మంచి స్కోప్ ఉండేలా దర్శకుడు కథను రాసుకోవడం నాకు బాగా ప్లస్ అయ్యింది' అని అన్నారు. దర్శకుడు మణీంద్రన్ మాట్లాడుతూ,'నిర్మాత సహకారం వల్లే సినిమా ఇంత గ్రాండ్‌గా వచ్చింది. మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి సంగీతం ఈ సినిమాకు హైలెట్. ప్రేక్షకులు పెట్టిన డబ్బుకు మించిన ఆనందాన్ని ఇచ్చే సినిమా ఇది' అని తెలిపారు. 'ఇది నాకు 3వ సినిమా. ఇది నాకు మంచి టర్నింగ్ పాయింట్ ఇచ్చే సినిమా. అందరినీ ఆకట్టుకునే అన్ని అంశాలూ ఇందులో ఉన్నాయి. మా అందరికీ సూపర్ సక్సెస్ ఇచ్చే సినిమా ఇది' అని హీరో సంజయ్‌రావు అన్నారు.

ఆటలు

ఐపీఎల్‌లో నేడు
లక్నో X ముంబయి
వేదిక : లక్నో , రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

వరుణ్ మ్యాజిక్

- ఢిల్లీపై కోల్‌కత ఘన విజయం
- ఢిల్లీ 153/9, కోల్‌కత 157/3

నవతెలంగాణ-కోల్‌కత

ఈడెన్‌గార్డెన్స్‌లో కోల్‌కత పేస్, స్పిన్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ విలవిల. నైట్‌రైడర్స్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (3/16), పేసర్లు హర్షిత్ రానా (2/27), వైభవ్ అరోర (2/29) మ్యాజిక్‌తో ఢిల్లీ క్యాపిటల్స్‌పై కోల్‌కత నైట్‌రైడర్స్ ఘన విజయం సాధించింది. తొలుత ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 153 పరుగులు చేసింది. స్వల్ప ఛేదనలో ఫిల్ సాల్ట్ (68, 33 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లు), శ్రేయస్ అయ్యర్ (33 నాటౌట్, 23 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), వెంకటేశ్ అయ్యర్ (26 నాటౌట్, 23 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో 16.3 ఓవర్లలోనే కోల్‌కత 157 పరుగులు చేసింది. ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు నైట్‌రైడర్స్ బౌలర్లు షాక్ ఇచ్చారు. టాప్-4 బ్యాటర్లను తొలి ఏడు ఓవర్లలోనే కోల్పోయిన ఢిల్లీ క్యాపిటల్స్ కష్టాల్లో కూరుకుంది. ప్రథ్వీ షా (13), జేక్ ఫ్రేసర్ (12), అభిషేక్ పోరెల్ (18), షాయ్ హోప్ (6)లు నిరాశపరిచారు. దూకుడుగా ఆడే ప్రయత్నంలో తొలుత పృథ్వీ షా నిష్క్రమించగా.. ఫామ్‌లో ఉన్న జేక్ ఫ్రేసర్ సైతం నిరాశపరిచాడు. కెప్టెన్ రిషబ్ పంత్ (27) ఇన్నింగ్స్‌ను నిలబెట్టేలా కనిపించాడు. రెండు ఫోర్లు, ఓ సిక్సర్‌తో మెరిసిన పంత్ ఎంతోసేపు వికెట్ నిలుపుకోలేదు. అక్షర్ పటేల్ (15), ట్రిస్టన్ స్టబ్స్ (4), కుమార కుశాగ్ర (1) వైఫల్యంతో ఢిల్లీ క్యాపిటల్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. టెయిలెండర్ కుల్దీప్ యాదవ్



(34 నాటౌట్, 26 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలిచి క్యాపిటల్స్‌కు గౌరవప్రద స్కోరు అందించాడు.

క్వార్టర్స్‌లో భారత్

- ఇంగ్లాండ్‌పై 5-0తో గెలుపు
- థామస్ కప్ బ్యాడ్మింటన్ 2024



చెంగ్డూ (చైనా): డిఫెండింగ్ చాంపియన్ టీమ్ ఇండియా థామస్ కప్‌లో క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకుంది. గ్రూప్-సిలో వరుసగా రెండో విజయం నమోదు చేసిన అబ్బాయిలు క్వార్టర్స్ బెర్త్ ఖాయం చేసుకుంది. సోమవారం జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 5-0తో భారత్ ఏకపక్ష విజయం సాధించింది. గ్రూప్-సిలో తొలి మ్యాచ్‌లో బలమైన థాయ్‌లాండ్‌పై 4-1తో గెలుపొందిన టీమ్ ఇండియా.. రెండో మ్యాచ్‌లోనూ ఆ జోరు కొనసాగించారు. సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ ఫామ్‌లోకి వచ్చాడు. హ్యారీ హుయాంగ్ 21-15, 21-15తో తొలి మ్యాచ్‌లో గెలుపొంది 1-0తో శుభారంభం అందించాడు. డబుల్స్ అగ్ర జోడీ సాత్విక్, చిరాగ్‌లు గెలుపు కోసం మూడు గేముల పాటు పోరాటం చేశారు. 21-17, 19-21, 21-15తో సాత్విక్ జోడీ పైచేయి సాధించారు. బెన్ లేన్, సీన్ వెండీలు సాత్విక్ జోడీకి గట్టి పోటీ ఇచ్చారు. అయినా, మనోళ్లు మెరుగైన ప్రదర్శనతో గెలుపొందారు. మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ సైతం మెప్పించాడు. 21-16, 21-11తో గంటకు పైగా సాగిన మ్యాచ్‌లో నదీమ్ దాల్వీపై విజయం సాధించాడు. దీంతో 3-0తో భారత్ తిరుగులేని ఆధిక్యం సాధించింది. మరో డబుల్స్ మ్యాచ్‌లో 21-17, 21-19తో రోరీ ఈస్టన్, అలెక్స్ గ్రీన్‌పై వరుస గేముల్లో పైచేయి సాధించారు. ఇక చివరి మ్యాచ్‌లో కిరణ్ జార్జ్ 21-18, 21-12తో చోలన్ కయాన్‌పై అలవోక విజయం సాధించాడు. ఐదుకు ఐదింట గెలుపొందిన టీమ్ ఇండియా అబ్బాయిలు 5-0తో క్లీన్‌స్వీప్ చేశారు. గ్రూప్-సిలో చివరి మ్యాచ్‌లో అగ్రజట్టు ఇండోనేషియాతో భారత్ తలపడనుంది. చివరి మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా భారత జట్టు థామస్ కప్‌లో క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకుంది.

మూడు వేదికల్లో చాంపియన్స్ ట్రోఫీ!

ఐసీసీకి పీసీబీ ముసాయిదా ప్రణాళిక



కరాచీ : 1996 తర్వాత ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఉవ్విళ్లూరుతున్న పాకిస్థాన్.. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని మూడు వేదికల్లో నిర్వహిస్తామని ఐసీసీకి వెల్లడించింది. కరాచీ, లాహోర్, రావల్పిండి వేదికగా అన్ని మ్యాచుల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేసి ఐసీసీకి అందజేసింది. ముసాయిదా ప్రణాళికలో భారత మ్యాచులను సైతం పాక్ గడ్డపైనే షెడ్యూల్ చేశారు. పీసీబీ ప్రతిపాదిత ముసాయిదా ప్రణాళికపై రానున్న వార్షిక సమావేశంలో ఐసీసీ చర్చించనుంది. పాక్‌లో పర్యటించేందుకు భారత్ నిరాకరిస్తున్న తరుణంలో.. ఆసియా కప్ తరహాలో హైబ్రిడ్ మోడల్‌లో చాంపియన్ ట్రోఫీని నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆసియా కప్‌లో భారత మ్యాచులకు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వగా.. ఇతర మ్యాచులను పాకిస్థాన్‌లో నిర్వహించిన సంగతి తెలిసిందే.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్‌లో ఐదుగురు ఓటర్లకు పోలింగ్ కేంద్రం



లడఖ్ : కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్‌లో ఐదుగురు ఓటర్ల కోసం ప్రత్యేకంగా వారి నివాసం దగ్గరలోనే పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి ఒక్కరినీ పోలింగ్‌లో భాగస్వామ్యుల్ని చేసేలా చర్యలు తీసుకున్నామని ఎన్నికల అధికారి మరల్కర్ తెలిపారు. లేహ్ జిల్లా ప్రాంతానికి మారుమూల 170 కి.మీ దూరంలోని వాషీ గ్రామంలో ఓ రైతు కుటుంబం నివసిస్తోంది. వారిలో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళా ఓటర్లు ఉన్నారు. లడఖ్ కేంద్రపాలిత ప్రాంతంలో ముస్లింలు అధికంగా ఉండే కార్గిల్, బౌద్దులు అధికంగా ఉండే లేహ్ జిల్లాలు ఉన్నాయి. మొత్తం 1,82,571 మంది ఓటర్లలో 91,703 పురుషులు, 90,868 మంది మహిళా ఓటర్లున్నారు. 577 పోలింగ్ కేంద్రాలను ఇసి ఏర్పాటుచేస్తుండగా వాటిలో 33 పట్టణ, 544 గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో చాలా ప్రాంతాలకు హెలికాప్టర్ల ద్వారా ఎన్నికల సామాగ్రిని, సిబ్బందిని తరలించనున్నారు

మే ఏడున మూడో దశ

- 12 రాష్ట్రాలు, యూటీలలో 94 స్థానాలకు పోలింగ్
- ఇప్పటికే ముగిసిన రెండు విడతలు



న్యూఢిల్లీ : భారత్‌లో మూడో విడత పోలింగ్ తేదీ దగ్గర పడుతున్నది. ఈనెల 7న 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతం(యూటీ)లలో గల మొత్తం 94 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగనున్నాయి. గుజరాత్‌లోని అన్ని లోక్‌సభ స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరగనుండటం గమనార్హం. కాంగ్రెస్, బీజేపీ సహా పలు పార్టీలకు చెందిన అనేక మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే మొదటి, రెండో దశలు ముగిశాయి. మొదటి దశ ఏప్రిల్ 19న జరగగా.. రెండో విడత ఎన్నికలు ఏప్రిల్ 26న జరిగాయి.

రాష్ట్రాలవారీగా ఎన్నికలు జరగబోయే స్థానాల సంఖ్య

మూడో దశలో భాగంగా అసోం (4 సీట్లు), బీహార్ (5), ఛత్తీస్‌గఢ్ (7), గోవా (2), గుజరాత్ (26), కర్నాటక (14), మధ్యప్రదేశ్(8), మహారాష్ట్ర (11), యూపీ (10), పశ్చిమ బెంగాల్ (4) రాష్ట్రాలతో పాటు దాద్రా అండ్ నగర్ హవేలీ అండ్ డామన్ అండ్ డయ్యూ (2), జమ్మూ కాశ్మీర్ (1) వంటి యూటీలలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత మే 13, మే 20, మే 25, జూన్ 1 పలు విడతల్లో ఎన్నికలు జరుగుతాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరిగి తుది ఫలితాలు వెలువడనున్నాయి.


ఆయా రాష్ట్రాల్లోని స్థానాలు ఇవే

అసోం నుంచి.. ధుబ్రి, కొక్రాఝర్, బార్పేట, గౌహతి నియోజకవర్గాలు ఎన్నికలకు వెళ్లనున్నాయి. బీహార్‌లో.. ఝంఝర్‌పూర్, సుపాల్, అరారియా, మాధేపురా, ఖగారియా లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ జరగనున్నది. ఛత్తీస్‌గఢ్‌లో సర్గుజా, రాయ్‌ఘర్, జంజ్‌గిర్‌చంపా, కోర్బా, బిలాస్‌పూర్, దుర్గ్, రాయ్‌పూర్‌లలో ఎన్నికలు జరగనున్నాయి. గోవా నుంచి నార్త్ గోవా, సౌత్ గోవా స్థానాలలకు, గుజరాత్‌లోని అన్ని 26 లోక్‌సభ నియోజకవర్గాలు కచ్, బనస్కాంత, పటాన్, మహేసనా, సబర్కాంత, గాంధీనగర్, అహ్మదాబాద్ ఈస్ట్, అహ్మదాబాద్ వెస్ట్, సురేంద్రనగర్, రాజ్‌కోట్, పోర్బందర్, జామ్‌నగర్, జునాగఢ్, అమ్రేలి, భావ్‌నగర్, ఆనంద్, ఖేడా, పంచమహల్, దాహోద్, వడోదర, ఛోటా ఉదయపూర్, భారుచ్, బార్డోలి, సూరత్, నవసారి, వల్సాద్ లలో పోలింగ్ జరగనున్నది.

కర్నాటకలోని చిక్కోడి, బెల్గాం, బాగల్‌కోట్, బీజాపూర్, గుల్బర్గా, రాయచూర్, బీదర్, కొప్పల్, బళ్లారి, హావేరి, ధార్వాడ్, ఉత్తర కన్నడ, దావణగెరె, షిమోగా నియోజకవర్గాలు ఎన్నికలకు వెళ్లనున్నాయి. మధ్యప్రదేశ్ భింద్, భోపాల్, గుణ, గ్వాలియర్, రాజ్‌గఢ్, సాగర్, విదిశలు, మహారాష్ట్రలోని బారామతి, రాయగడ, ఉస్మానాబాద్, లాతూర్(ఎస్సీ), షోలాపూర్(ఎస్సీ), మాఢా, సాంగ్లీ, సతారా, రత్నగిరి-సింధుదుర్గ్, కొల్హాపూర్, హత్కనాంగిల్‌లలో పోలింగ్ జరగనున్నది. యూపీలోని సంభాల్, హత్రాస్, ఆగ్రా (ఎస్సీ), ఫతేపూర్ సిక్రీ , ఫిరోజాబాద్, మైన్‌పురి, ఎటా, బుదౌన్, అయోన్లా, బరేలీలు ఎన్నికలకు సిద్ధం కానున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో మల్దహా ఉత్తర్, మల్దహా దక్షిణ్, జంగీపూర్, ముర్షిదాబాద్‌లు, దాద్రా అండ్ నగర్ హవేలీ, డామన్ అండ్ డయ్యూ, జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరి లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

ఈసారి బెంగాల్‌లో లెఫ్ట్ ప్రభ

- 10-12 స్థానాలు గెలుస్తాం
- బెంగాల్‌లో వామపక్షాల విజయావకాశాలపై మహ్మద్ సలీం





కొల్‌కతా: లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో సిపిఎంతో సహా వామపక్షాలకు 10-12 సీట్లు వచ్చే అవకాశముందని మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం అంచనా వేశారు. ఆదివారం నాడు ఆయన ఒక ఆన్‌లైన్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం తెలిపారు. బిజెపి బలం తగ్గుతోందని, వామపక్షాలు బలపడుతున్నాయని పంచాయతీ ఎన్నికల అనుభవం తెలియజేస్తోందని సలీం అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఈ విషయం తేటతెల్లమవుతుందని తాము భావిస్తున్నామన్నారు.. .మహ్మద్ సలీం ముర్షిదాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.. "రాష్ట్రంలో వామపక్షాలు, కాంగ్రెస్ మధ్య కుదిరిన అవగాహన మేరకు సిపిఎం 23 స్థానాల్లో, కాంగ్రెస్ 12 స్థానాల్లో, లెఫ్ట్ ఫ్రంట్‌లోని ఇతర భాగస్వామ్య పార్టీలు 7 స్థానాల్లో పోటీ చేస్తున్నాయని ఆయన తెలిపారు.

సామాజిక భద్రతా పథకాలు దయతో ఇచ్చే కానుకలు కావు, ప్రజల హక్కుగా మేం భావిస్తున్నాం. దేశంలోనే మొట్టమొదటి సారి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలు వంటివి ప్రవేశపెట్టింది వామపక్షాలేనని సలీం అన్నారు. మేం అధికారంలోకి వస్తే ఇలాంటి పథకాల పరిధి పెరుగుతుంది.ఎందుకంటే అవినీతి తలుపులు మూసుకుపోతాయి, ప్రజలందరూ వీటి వల్ల లబ్ధి పొందుతారని అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం

80 వేల మందికిపైగా మా పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి ప్రజల నుండి మమ్మల్ని వేరు చేయాలని చూసిందని సలీం తెలిపారు. తాత్కాలికంగా కొన్ని అవరోధాలు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి సిపిఎం కార్యకర్తలు తిరిగి ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకుంటున్నారని ఆయన అన్నారు.

ఎన్నికల తరుణంలో తృణమూల్ -బిజెపి మధ్య బంధం మరోసారి బయటపడిందన్నారు.యావద్దేశం నేడు ఎదుర్కొంటున్న అతిపెద్ద ముప్పు ఆరెస్సెస్, దానికి మిత్రపక్ష పాత్ర పోషిస్తున్న తృణమూల్ నుంచేనని అన్నారు. షోరూమ్‌లు వేర్వేరుగా ఉన్నప్పటికీ బిజెపి, తృణమూల్‌ల గోడౌన్‌లు ఒక్కటేనని అన్నారు. గత పరాజయాల నుంచి పాఠాలు నేర్చుకున్నామని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. లోపాలను విశ్లేషించుకుని పార్టీ పునఃపటిష్టత కోసం కృషి.చేస్తున్నామన్నారు. యువతను ముందుకు తీసుకొచ్చాం.బెంగాల్ పునరుజ్జీవనానికి వామపక్షాలను తిరిగి అధికారంలోకి తేవాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. ఈ అనుభవంతోనే రాష్ట్రంలో వామపక్షాలు కనీసం 10-12 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని చెబుతున్నానన్నారు.

అవినీతికి వ్యతిరేకంగా దేశంలో వామపక్షాలు నిరంతరం పోరాడుతుంటే, బిజెపి మౌనంగా ఉంది. ఎందుకంటే తృణమూల్ కాంగ్రెస్‌లోని అవినీతిపరులైన నేతలకు ఆ పార్టీ ఆశ్రయం కల్పించింది. తణమూల్ అవినీతిని ఎదుర్కోవడం బిజెపి వల్ల కాదని రాష్ట్ర ప్రజలు గ్రహించారని ఆయన అన్నారు.

కృష్ణానగర్‌పై జాతీయస్థాయి దృష్టి







పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ఆకర్షి స్తున్న నియోజక వర్గాల్లో నదియా జిల్లాలోని కృష్ణా నగర్ ఒకటి. పార్ల మెంట్‌లో ప్రశ్నలు లేవనె త్తడంలో నైతికత ప్రదర్శిం చలేదన్న ఆరోప ణలతో లోక్‌సభ సభ్యత్వం కోల్పోయిన టిఎంసి ఎం.పి. మహువా మొయిత్రా మళ్లీ ఇక్కడ పోటీ చేస్తున్నారు. లోక్‌సభ నుంచి బహిష్కృతురాలైన వెంటనే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆమెను కృష్ణానగర్ అభ్యర్థిగా ప్రకటించారు. అక్కడి నుంచే లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని మమత ప్రారంభించారు.

బీజేపీ అభ్యర్థిగా రాజ కుటుంబానికి చెందిన అమృతా రాయ్ పోటీ చేస్తున్నారు. బెంగాల్ నవాబ్ సిరాజ్ ఉద్ దౌలాకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో కలిసి కుట్ర పన్నిన దివంగత రాజా కృష్ణచంద్ర రాయ్ వారసత్వం అమృతకు ఉందని టిఎంసి ఆరోపిస్తోంది. ఈ విషయంపై ఆందోళన చెందవద్దని ప్రధాని నరేంద్ర మోడీ అమృతారాయ్‌కి ఫోన్ చేసి నచ్చచెప్పినట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఎస్ఎం సాది (సీపీఐ(యం)) కృష్ణానగర్‌లో పోటీ చేయడంతో టిఎంసి, బీజేపీ ల లెక్కలు తప్పే అవకాశం ఉందని నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది. దీంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. రైతులు, సాధారణ కూలీలు ఉండే కృష్ణానగర్‌లో దాదాపు సగం మంది మైనారిటీ వర్గాలకు చెందినవారే. సిపిఎం అభ్యర్థి సాదీ ప్రచారం జోరుగా సాగుతోంది. రోడ్ షోలతోపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రతి చోటా వేలాది మంది పాల్గొన్న ర్యాలీలు కనిపిస్తున్నాయి. కాగా ఈ నియోజకవర్గంలో నాల్గవ దశలో మే 13న ఎన్నికలు జరుగుతున్నాయి.

ఝార్‌గ్రామ్‌లో సోనా మణి ముర్ము



తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మావోయిస్టులు సృష్టించిన బీభత్సానికి గత దశాబ్దన్నర కాలంలో డజన్ల కొద్దీ సీపీఐ(యం) కార్యకర్తలు అమరులైన నేల ఝార్‌గ్రామ్. బెంగాల్‌లో వామపక్ష కూటమి పాలనను పడగొట్టడానికి ప్రణాళి కాబద్ధమైన ఎత్తుగడలను ప్రారంభించిన ప్రాంతం. ఇక్కడ టిఎంసి భయోత్పాతాన్ని ప్రతిఘటిస్తూ లోక్‌సభ ఎన్నికల్లో వామపక్ష కూటమి గట్టి ఉధృత ప్రచారం నిర్వహిస్తోంది. షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేసిన నియోజకవర్గమైన ఝార్‌గ్రామ్ నుండి వామపక్ష అభ్యర్థి సోనా మణి ముర్ము పోటీ చేస్తున్నారు. ఆమె ఎర్ర జెండాలతో నిర్వహిస్తున్న వీర కవాతు స్థానిక ప్రజలను ఆకర్షిస్తోంది. ప్రజా కార్యకర్త, రేడియో జాకీ అయిన సోనామణి, సంతాల్, బెంగాలీ, హిందీ భాషలలో అనర్గళంగా మాట్లాడి గిరిజనులు, గిరిజనేతరులు అనే తేడా లేకుండా అభిమానం సంపాదించుకున్నారు. ఎన్నో హక్కుల పోరాటాల్లో పాల్గొన్నారు. వామపక్ష కూటమి కార్యకర్తలు, నాయకులు సోనామణి విజయం కోసం ఉత్సాహంగా, జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీజేపీ నుంచి ప్రణత్ తుట్టే, టిఎంసి నుంచి జోరన్, ఇతర ప్రధాన అభ్యర్థులు ఇక్కడ బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో మే 25న ఎన్నికలు జరగనున్నాయి.

14 నుండి 6కి తగ్గిపోయిన జాతీయ పార్టీలు

దేశంలో తొలిఎన్నికల్లో అతిపెద్ద పార్టీ కాంగ్రెస్‌తో పాటు ఇతర చిన్న చిన్న జాతీయ పార్టీలు పోటీ చేశాయి. పోనుపోను చిన్న జాతీయ పార్టీలు ఉనికిలో లేకుండా పోయాయి. రాజకీయంగా అంతరించి పోవడమో లేక ఇతర పార్టీల్లో విలీనం వల్లనో అవి కనుమరుగయ్యాయి. లెఫ్ట్ పార్టీలు మాత్రమే నేటికీ మనుగడలో ఉన్నాయి. ఈ ఎన్నికల్లో సిపిఐ(ఎం) జాతీయ పార్టీగా ఇసి గుర్తింపు పొందింది. 1951-52లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 14 జాతీయ పార్టీలు, 39 ఇతర పార్టీలు పోటీ చేశాయి. లెఫ్ట్ పార్టీలు కాక మిగిలిన వాటిలో అత్యధికంగా కాంగ్రెస్ నుంచి ఏర్పడినవే. 1953లో దేశవ్యాప్తంగా నాలుగు పార్టీలు.. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్‌సి), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ), ప్రజా సోషలిస్ట్ పార్టీ (పిఎస్‌పి), ఆల్ ఇండియా భారతీయ జన సంఘ్ (బిజెఎస్) వంటివి జాతీయ పార్టీలుగా గుర్తింపు పొందాయి.

తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 364 సీట్లలో విజయం సాధించింది. 16 స్థానాలు గెలుచుకుని రెండో అతిపెద్ద పార్టీగా ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. జయప్రకాష్ నారాయణ్ ఆధీనంలోని సోషలిస్ట్‌పార్టీ 12 సీట్లను గెలుపొందింది. జె.బి కృపలానీ స్థాపించిన కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ తొమ్మిది స్థానాలు, పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) ఏడు స్థానాలను గెలుచుకున్నాయి. హిందూ మహాసభ నాలుగు, ఆర్ఎస్ఎస్ అనుబంధ రాజకీయ విభాగమైన భారతీయ జనసంఘ్ (బిజెఎస్) మూడు స్థానాలను సాధించింది. మిగిలిన 30లు పార్టీ తమ ఖాతాలను తెరవలేకపోయాయి.


1952 ఎన్నికల్లో సోషలిస్ట్ పార్టీ, కెఎంపిపిలో విలీనమై ప్రజా సోషలిస్ట్ పార్టీ (పిఎస్‌పి)గా ఆవిర్భవించింది. అయితే 1972 వరకే అది ఉనికిలో ఉంది. ఆ ఎన్నికల్లో డా.భీమ్‌రావు అంబేద్కర్‌కు చెందిన షెడ్యూల్డ్ కులాల సమాఖ్య (ఎస్‌సిఎఫ్) ఆరు స్థానాలను గెలుపొందింది. తర్వాత రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పిఐ)గా అది రూపాంతరం చెందింది.

1977 ఎమర్జెన్సీ తర్వాత జయప్రకాశ్ నారాయణ్ జనతా పార్టీని ఏర్పాటు చేశారు. బిజెఎస్, భారతీయ లోక్‌దళ్, కాంగ్రెస్‌లోని ఒక వర్గం ఈ పార్టీలో విలీనమయ్యాయి. తర్వాత బిజెపి ఏర్పడినప్పుడు దాని నుంచి బిజెఎస్ విడిపోయింది.

ఓట్ల శాతం లేదా గెలుపొందిన సీట్లను బట్టి జాతీయ పార్టీలుగా ఇసి గుర్తిస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్, సిపిఐ(ఎం), బిజెపి, ఆమ్‌ఆద్మీ, బహుజన్ సమాజ్ పార్టీ, నేషనల్ పీపుల్స్ పార్టీ వంటి పార్టీలను ఎలక్షన్ కమిషన్ జాతీయ పార్టీలు గుర్తింపు పొందాయి.

కలం బాణాలు

ఒక్క ముస్లింకూ అన్యాయం చేయం : చంద్రబాబు



హిందూత్వ పార్టీతో
బతిమలాడి దోస్తీ
దూరమైన ముస్లింలను
వూరడించు కుస్తీ

లౌకిక మను కొలబద్దే
వదిలేసిన పిదప
నమ్మకమిక ఏమున్నది
పావులెన్ని కదుప

దేవెగౌడ మనుమడిపై అసభ్యకర వీడియోల కేసు

మన ప్రధాని పుత్ర పౌత్ర
ఘనకార్యం చూసి
ఛీకొట్టెనులే దేశం
వికృతాల రోసి

విలువలు వదిలేసిన
వైభోగమె దోషి
అమ్మాయిలు బతకలేని
అమానుషపు బూషి



మహారాజులను అవమానించి నిజాముల అరాచకాలపై మౌనమా? : మోడీ


రాజులూ మహరాజులు
నవాబులూ సులతానులు
మతంపేరు ఏదైనా
ఒకటేగా ప్రభువులు

పలికిన మాటలలోని
పరమార్థం వదలిపెట్టి
పెడార్థాలు మోడీజీ
తగవండీ పగబట్టి

- తె.ర



లక్నో నుంచి రాజ్‌నాథ్‌సింగ్ నామినేషన్



లక్నో: కేంద్ర రక్షణ మంత్రి, బిజెపి సీనియర్ నేత రాజ్‌నాథ్ సింగ్ లక్నో స్థానం నుంచి లోక్‌సభ ఎన్నికలకు సోమవారం దాఖలు చేశారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీలతో కలిసి వెళ్లి ఆయన నామినేషన్ పత్రాలు సమర్పించారు. రాజ్‌నాథ్‌సింగ్ నామినేషన్ దాఖలు చేసే ముందు నగరంలో రెండు కిలోమీటర్ల మేర రోడ్‌షో నిర్వహించారు. అలాగే స్థానిక దక్షిణ్ ముఖి హనుమాన్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఐదవ దశ పోలింగ్‌లో లక్నో స్థానానికి పోలింగ్ జరగనుంది.

2019లో కూడా లక్నో స్థానం నుంచే రాజ్‌నాథ్‌సింగ్ పోటీ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి పూనమ్ శత్రుఘ్న సిన్హాపై 6.3 లక్షల ఓట్లతో గెలుపొందారు. సాధించారు. అలాగే 2014లో కాంగ్రెస్ అభ్యర్థి రీటా బహుగుణ జోషిపై 2.72 లక్షల ఓట్ల తేడాతో ఆయన గెలుపొందారు.

త్రిపుర బీజేపీ ఎమ్మెల్యేకు నోటీసులు

- జిల్లా అధ్యక్షుడిపై కేసు నమోదు

అగర్తలా : త్రిపుర ఈస్ట్ లోక్‌సభా నియోజకవర్గానికి పోలింగ్ జరుగుతున్న సమయంలో ఒక పోలింగ్ అధికారిపై చేయి చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యేకు జిల్లా ఎన్నికల అధికారి నోటీసులు జారీ చేశారు. ఏప్రిల్ 26నాటి పోలింగ్‌లో ప్రిసైడింగ్ అధికారిపై చేయి చేసుకున్నందుకు బిజెపి జిల్లా అధ్యక్షుడిపై ఎఫ్ఐఆర్ నమోదైందని అధికారులు సోమవారం తెలిపారు.

బగాబాసా అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే లాల్ నాథ్‌కు ఆదివారం ఈ నోటీసులు జారీ అయ్యాయి. పోలింగ్ జరుగుతుంటే త్రిపుర ఈస్ట్ పరిధిలోని ఒక బూత్‌లోకి తన అనుచరులతో ప్రవేశించిన బీజేపీ ఎమ్మెల్యే బూత్ స్థాయి అధికారి చిన్మయ్ దాస్‌పై చేయి చేసుకున్నారని సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘించి బూత్‌లోకి ఎందుకు ప్రవేశించారు, అధికారిపై ఎందుకు చేయి చేసుకున్నారో తెలియచేయాలంటూ ఎమ్మెల్యేకు జిల్లా ఎన్నికల అధికారి దేవప్రియ వర్ధన్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఉత్తర త్రిపుర జిల్లా అధ్యక్షుడు కంజల్ దాస్, ఆయన అనుచరులు అదే బూత్‌లో ప్రిసైడింగ్ అధికారిపై చేయిచేసుకున్నందుకు కేసు నమోదైంది. పోలింగ్ రోజున సాయంత్రం 5గంటల సమయంలో పోలింగ్ బూత్ వద్ద చెల్లాచెదురుగా నిలబడిన ఓటర్లందరూ లైన్‌లో నిల్చుని టోకెన్లు తీసుకోవాలని, 5 తర్వాత ఓటు వేయడానికి ఇవి తప్పనిసరని ప్రిసైడింగ్ అధికారి చెబుతుండగా, అక్కడకు వచ్చిన కంజల్ దాస్, ఆయన అనుచరులు బూత్ నుండి ప్రిసైడిర్ అధికారిని బయటకు తోసివేసి, చేయి చేసుకున్నారని సంబంధిత అధికారి తెలిపారు. వెంటనే వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



గండె అసెంబ్లీ నియోజకవర్గం నుంచి

కల్పనా సోరెన్ నామినేషన్

రాంచీ : జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భార్య కల్పన తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఉప ఎన్నిక జరుగుతున్న గండె అసెంబ్లీ నియోజక వర్గం నుంచి జెఎంఎం తరపున బరిలోకి దిగిన ఆమె సోమవారం గిరిదహ్‌లో ఎన్నికల అధికారి వద్ద తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో జార్ఖండ్ సిఎం చంపయి సోరెన్, జార్ఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్, మంత్రులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ వేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, తన భర్త హేమంత్ సోరెన్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా ఆరెస్టు చేయించిందని అన్నారు. జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం)కు చెందిన ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ డిసెంబర్‌లో తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అవసరమైంది.

టీచర్స్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో సిబిఐ విచారణపై సుప్రీం స్టే



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ స్కాంలో ప్రభుత్వ అధికారుల పాత్రపై సిబిఐ జరపాలని కోల్‌కత్తా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. 25 వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలను రద్దు చేస్తూ కోల్‌కత్తా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. 25,753 ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బందిని తొలగిస్తూ కోల్‌కత్తా హైకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. రిక్రూట్‌మెంట్ స్కాంపై సిబిఐ విచారణ జరిపించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. వీటిని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ పిటీషన్‌ను సోమవారం ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను మే 6కి వాయిదా వేసింది.

సందేశ్‌ఖలిపై సిబిఐ విచారణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? : బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీం ప్రశ్న

సందేశ్‌ఖలిలో దురాగతాలపై సిబిఐ విచారణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. 'ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడకు ఎందుకు వచ్చింది' అని జస్టిస్ బిఆర్ గవై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాదులు ఎఎం సింఘ్వి, జైదీప్ గుప్తాలను ప్రశ్నించింది. ఈ కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైకోర్టు వ్యాఖ్యలు చేసిందని గుప్తా సమాధానం ఇచ్చారు. 'అప్పుడు హైకోర్టుకు వెళ్లి వ్యాఖ్యలను తొలగించండి.. ఇక్కడికి ఎందుకు వచ్చారు?' అని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. తదుపరి విచారణను జులైకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సందేశ్ ఖలిలో దురాగతాలపై సిబిఐ విచారణకు కోల్‌కత్తా హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును బెంగాల్ ప్రభుత్వం ఆశ్రయించింది

అరెస్ట్ వారెంట్ జారీ చేయనున్న ఐసిసి : ఇజ్రాయిల్

జెరూసలెం : దేశ నేతలకు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) నోటీసులు జారీ చేయవచ్చని ఇజ్రాయిల్ అధికారులు సోమవారం పేర్కొన్నారు. గాజాస్ట్రిప్‌పై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండను నిలిపివేయాలంటూ అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతున్న సంగతి తెలిసిందే. తమ సీనియర్ నేతలు, మిలటరీ అధికారులకు ఐసిసి వారెంట్ జారీ చేసే అవకాశం ఉన్నట్లు ఇజ్రాయిల్ మిషన్స్ నుండి 'సమాచారం' అందిందని ఇజ్రాయిల్ విదేశీ మంత్రి కాట్జ్ తెలిపారు. ఇటువంటి వారెంట్లు హమాస్, ఇతర తీవ్రవాద సంస్థలను మరింత ఉత్సాహం కలిగించవచ్చని ఆరోపించారు. ఇటీవల గాజాకు మరింత మానవతా సాయాన్ని అనుమతిస్తున్నట్లు ఇజ్రాయిల్ వరుస ప్రకటనలు... ఐసిసి చర్యలను ఎదుర్కొనే లక్ష్యంతోనే కావచ్చని సమాచారం.

2014 ఇజ్రాయిల్ -హమాస్ యుద్ధంపై ఇజ్రాయిల్, పాలస్తీనా మిలిటెంట్ల యుద్ధ నేరాలపై ఐసిసి మూడేళ్ల క్రితం విచారణ చేపట్టింది. అయితే వారెంట్ జారీ చేస్తున్నట్లు ఐసిసి ఎటువంటి సూచన జారీ చేయలేదు.

రఫాపై దాడి.. ఐదురోజుల నవజాత శిశువు సహా 22 మంది మృతి

ఆదివారం రాత్రి నుండి సోమవారం వరకు దక్షిణ గాజా నగరమైన రఫాపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు జరిపినట్లు అసోసియేటెడ్ ప్రెస్ రిపోర్టర్ పేర్కొన్నారు. ఈ దాడిలో 22 మంది మరణించారని తెలిపింది. మృతుల్లో ఆరుగురు మహిళలు, ఐదుగురు చిన్నారులతో పాటు ఐదు రోజుల నవజాత శిశువు కూడా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు ప్రకటించాయి.

'తాండ్ర' తండ్లాట..!

- ఒంటరైన ఖమ్మం బీజేపీ అభ్యర్థి వినోద్‌రావు
- ఒక్కనాడైనా ప్రచారానికి రాని జలగం వెంకట్రావు
- అంటీముట్టనట్టుగానే సీనియర్లు గెల్లా, కొండపల్లి..పట్టించుకోని డాక్టర్ జీవీ, రంగా కిరణ్ తదితరులు
- ఏరికోరి తెచ్చుకున్న కాషాయనేతకు ఏమీ పాలుపోని స్థితి
- గట్టిపోటీనే భావన నుంచి డిపాజిట్ దక్కితే చాలనే స్థాయికి..పెయిడ్ బృందంతో ప్రచారం.. ఆదరణ లేక ఆందోళన



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ప్రచారానికి ఆదరణ కరువైంది. ఉమ్మడి జిల్లాకు చెందిన ముఖ్యనేతలు ఎవరూ ఆయనకు సహకరించకపోవడంతో ఏకాకై ప్రచారం నిర్వహించాల్సి వస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీజేపీకి పెద్దగా చెప్పుకోదగిన నేతలు ఎవరూ లేరు. ఉన్న ముగ్గురు, నలుగురు నాయకులు కూడా అంటీముట్టనట్టుగానే ఉండటంతో తాండ్ర అయోమయంలో పడ్డారనే టాక్ వినిపిస్తోంది. కొద్దిరోజుల క్రితం బీజేపీలో చేరిన తాండ్ర సామాజిక తరగతికి చెందిన మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఒక్కనాడైనా ప్రచారానికి వచ్చిన దాఖలాలు లేవు. ఆయన అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. సోమవారం కొత్తగూడెంలో నిర్వహించిన ఖమ్మం, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల బహిరంగసభకు కూడా ఆయన హాజరుకాలేదు. ఈ సభకు ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరైనా జలగం రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

అంటీముట్టనట్టే నేతలు..

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) నేతలతో ఉన్న సాన్నిహిత్యంతోనే తాండ్ర వినోద్‌రావు టిక్కెట్ దక్కించుకున్నారని ఆ పార్టీలోనే చర్చ నడుస్తోంది. దాంతో స్థానిక బీజేపీ నేతలు ఆయనతో ఎడమొఖం పెడమొఖంగా ఉంటున్నారని సమాచారం. ఆర్థికంగా శ్రీమంతుడైన తాండ్ర బీజేపీకి చేసిందేముంది? అనే ప్రశ్న ఆ పార్టీ జిల్లా నేతల నుంచి వినిపిస్తోంది. పార్టీ, రాజకీయ అవసరాలకు తమను వాడుకొని టిక్కెట్ విషయానికి వచ్చే సరికి తమను దూరం పెట్టడంపై కొందరు నేతలు కినుక వహిస్తున్నారు. టిక్కెట్ కోసమే 'కారు' దిగి బీజేపీలో చేరిన జలగం వెంకట్రావు ఈ విషయంలో సీరియస్‌గానే ఉన్నారని సమాచారం. ఇక ఎప్పటి నుంచో పార్టీని పట్టుకుని ఉంటూ.. ఓడినా పలుమార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తూ వస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గెల్లు సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్, విశ్వహిందు పరిషత్ (వీహెచ్‌పీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ), సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు.. ఇలా పలువురు టిక్కెట్ ఆశించారు. కానీ వీరెవరికీ దక్కకపోవడంతో ప్రచారం విషయంలో ఈ నేతలంతా అంటీముట్టనట్టే ఉంటున్నారు. జలగం వెంకట్రావు అనుచరుడు, కొత్తగూడేనికి చెందిన న్యాయవాది జీవీకే మనోహర్.. జలగంతో పాటు బీఆర్‌ఎస్‌లో చేరినా, బీజేపీలో కొనసాగినా.. ఆయనతో పాటే ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి అడపాదడపా ప్రచారంలో పాల్గొంటున్నా పెద్దగా ఉపయోగం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇలా బీజేపీ అధినాయకత్వం ఏరికోరి టిక్కెట్ ఇచ్చిన తాండ్ర వినోద్‌కుమార్‌కు, ఆ పార్టీకి ఏమీ పాలుపోని స్థితి నెలకొంది. కమ్యూనిస్టు, కాంగ్రెస్ కోటలో కాషాయ జెండా ఎగురవేస్తామంటూ ప్రగల్భాలకు పోయిన నేతలు రోజురోజుకు నీరుగారి పోతున్నారు. గట్టిపోటీ ఇస్తామనే భావన నుంచి డిపాజిట్ దక్కితే చాలనే స్థితికి నెట్టివేయబడుతున్నారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.

పేరుకే స్థానికుడు..

ఇక వినోద్‌రావు స్థానికుడే అయినప్పటికీ ఆయనకు జిల్లాతో ఉన్న అనుబంధంపై విమర్శలు ఉన్నాయి. ఆయన పేరుకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం తిమ్మంపేట వాసి అని.. ఆయన మూలాలు ఏపీలోని విజయనగరానికి చెందితే.. ఆయన ఏకలవ్య ఎన్జీవో సంస్థ నిర్వహణ, వ్యాపార కార్యకలాపాలన్నీ కూడా ఆదిలాబాద్, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిది ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మ స్వగ్రామం. అక్కడి నుంచి పక్కనే ఉన్న మహబూబాబాద్ జిల్లాకు వెళ్లినా ఆస్తులు, భూములు జిల్లాలోనూ ఉన్నాయి. ఇక బీఆర్‌ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాకు ఆనుకొని ఉన్న మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బలపాలకు చెందిన వారు. కానీ ఆయనకు చిన్ననాటి నుంచి ఖమ్మంతో అనుబంధం ఉంది. 40 ఏండ్లకు పైబడి ఆయన ఖమ్మంలోనే ఉంటూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఈ ఇద్దరు అభ్యర్థులతో పోల్చితే వినోద్‌రావే స్థానికేతరుడనే చర్చ ఖమ్మం పార్లమెంట్ పరిధిలో నడుస్తోంది.

ప్రచారాంశాలపైనా విమర్శలు..

వినోద్‌రావు ఎంచుకున్న ప్రచారాంశాల పైన విమర్శలున్నాయి. హిందుత్వ ఎజెండా.. మోడీ భజన చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో ఐటీ పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సెజ్‌లు.. ఇలా విస్తృత అవకాశాలున్నాయని ఆయన ప్రసంగిస్తుంటే.. పదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి.. ఎందుకు చేయలేదనే ప్రశ్నలు వస్తున్నాయి. తాను ఎంపీగా నెగ్గితే భద్రాద్రి రామాలయాన్ని అభివృద్ధి చేస్తానంటుంటే.. రామాయణ ఇతివృత్తాలున్న భద్రాద్రిని బీజేపీ ఎలా నిర్వీర్యం చేసిందో ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వినోద్‌రావు చేసిన సర్వీసులను పరిశీలిస్తే.. అయోధ్య రామమందిర నిర్మాణానికి తన వంతు సహకారం.. అక్షితల పంపిణీ, అయోధ్యకు కొత్తగూడెం నుంచి రైలు, జిల్లాలో త్రిశూల్ దీక్ష నిర్వహణ.. ఇలాంటివన్నీ సెక్యూలరిస్టులు, మైనార్టీలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రచారంలోనూ ఓ మత భక్తిగీతాలు.. మోడీ నామస్మరణ తప్ప.. మరేమీ లేదు. నేతలు, కార్యకర్తలు రాక కొంతమంది పెయిడ్ బృందంతో ప్రచారానికి ఆదరణ లేక వినోద్‌రావు వర్గీయులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాదు, బీజేపీ ప్రచారం వెలవెలబోతోందని ప్రత్యర్థి పార్టీలు సైతం విమర్శిస్తున్నాయి.

పాలస్తీనాకు అనుకూలంగా ఉవ్వెత్తున సాగుతున్న నిరసనలు !

- అమెరికా,యూరప్,ఆస్ట్రేలియా సహా పలుచోట్ల వేలాదిమంది అరెస్టు
- నిరసన గళాన్ని అణచివేసేందుకు పోలీసుల చర్యలు

న్యూయార్క్ : అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాల్లో యూనివర్శిటీల వ్యాప్తంగా పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు, ఆందోళనలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థిలోకం నిరసనలకు దిగుతోంది. పోలీసు అణచివేత చర్యలను కూడా లెక్క చేయకుండా ప్రపంచ వ్యాప్తంగా పలుచోట్ల ఈ ఆందోళనలు కొనసాగుతున్నాయి. కాగా, ఈ దాడులు, యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుపై దేశీయంగా,అంతర్జాతీయంగా కూడా ఒత్తిడి పెరుగుతోంది.ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా అమెరికన్ యూనివర్శిటీల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. న్యూయార్క్ నుండి కాలిఫోర్నియా వరకు ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. చాలా చోట్ల వర్శిటీలను మూసివేసి, ఆందోళనా శిబిరాలను తొలగించారు. అమెరికా కేంపస్‌ల వ్యాప్తంగా గత రెండు వారాల్లో 900మందికి పైగా ఆందోళన కారులను అరెస్టు చేశారు.అమెరికా కేంపస్‌ల్లో ఎక్కడబడితే అక్కడ మూకుమ్మడి అరెస్టుల దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. అమెరికాలో మొత్తంగా 75చోట్ల కాలేజీ కేంపస్‌ల్లో ఆందోళనా శిబిరాలు వేసి విద్యార్థులు నిరసనలు తెలియ చేస్తున్నారు. వాషింగ్టన్ యూనివర్శిటీ కేంపస్‌లో అరెస్టయిన వారిలో తాము వున్నామని గ్రీన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జిల్ స్టెయిన్ తెలిపారు. వాషింగ్టన్ డిసి,కాలిఫోర్నియా,పిట్స్‌బర్గ్,బోస్టన్, మసాచుసెట్స్‌ల్లో కూడా పలువురు అరెస్టయ్యారు.కనెక్టికట్ లోని యేలె యూనివర్శిటీలో వెయ్యి మందికి పైగా విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. చికాగో ఏరియాలో కూడా వేలాదిమంది ప్రదర్శనలో పాల్గొన్నారు.

లండన్‌లో 2లక్షల మంది ప్రదర్శన

లండన్‌లో శనివారం దాదాపు 2లక్షల మందితో పాలస్తీనా అనుకూల ప్రదర్శన బ్రహ్మాండగా జరిగింది. పార్లమెంట్ స్క్వేర్ వద్దకు చేరుకున్న ఆందోళనకారులు తర్వాత వైట్‌హాల్, డౌనింగ్ స్ట్రీట్ మీదుగా సెంట్రల్ లండన్‌లోని హైడ్ పార్క్ వద్దకు చేరుకున్నారు. అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు చేస్తున్న నిరసనలు,ఆందోళనలతో స్ఫూర్తి పొందిన ఆందోళనకారులు లండన్‌లో ఈ మహా ప్రదర్శన తలపెట్టారు. దేశవ్యాప్తంగా ఇప్పటికి 12సార్లు ఇలాంటి మహా ప్రదర్శనలు నిర్వహించారు.

పారిస్‌లో

పారిస్‌లోప్రఖ్యాత సైన్సే పిఓ యూనివర్శిటీలో సెంట్రల్ కేంపస్ భవనాన్ని దిగ్బంధించారు. తరగతులు ఆన్‌లైన్‌లో పెట్టుకోవాలని కోరారు. కెనడాలోని మెక్‌గిల్ యూనివర్శిటీలో ఆందోళనలు చోటు చేసుకున్నాయి.యూదు విద్యా సంస్థలతో సంబంధా లు తెగతెంపులు చేసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

సిడ్నీలో

సిడ్నీ యూనివర్శిటీలో చారిత్రక కేంపర్‌డౌన్ కేంపస్‌లో విద్యార్థులు కూడా గత వారంలో పాలస్తీనా అనుకూల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆయుధాల తయారీదారులతో సంబంధాలు తెంచుకోవాలని కోరారు. ఇటలీ, ఫ్రాన్స్‌ల వరకు ఈ ఆందోళనలు విస్తరించాయి. పాలస్తీనా కోసం సాగించే పోరాటం ఎక్కడైనా ఒక్కటేనని వారు నినదిస్తున్నారు. బైడెన్, ట్రంప్, బుష్, ఒబామా అందరూ కూడా యుద్ధం కొనసాగాలని కోరుకున్నవారేనని విమర్శిస్తున్నారు. నిరసన తెలియచేసే హక్కును లాగేసుకుంటున్నారని కొలంబియా విద్యార్థి ఒకరు విమర్శించారు. పోలీసుల చర్యలతో తాము భయపడేది లేదని వారు స్పష్టం చేశారు. చాలాచోట్ల ఫ్యాకల్టీ కూడా విద్యార్థులతో చేతులు కలుపుతోంది.

జమ్ముకాశ్మీర్ జాతీయ రహదారిపై విరిగిపడిన కొండచరియలు



జమ్ము : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిపై వివిధ ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం నుంచి కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో జాతీయ రహదారిని తాత్కాలికంగా మూసివేసినట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. కాశ్మీర్‌ను మిగిలిన భారత దేశంతో ఈ జాతీయ రహదారే అనుసంధానం చేస్తుంది. రాంబాన్ జిల్లాలోని కిస్తావరి పథేర్, మామ్ పాసి, గుంగ్రూ, మెహర్ వంటి ప్రాంతాల్లో రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఆదివారం నుంచి నిరంతరాయంగా వర్షాలు కురుస్తుండటంతో పునరుద్దరణ, సహాయక కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. శిథిలాలను తొలగించే వరకూ జాతీయ రహదారిపై ప్రయాణించవద్దని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు.అలాగే, పూంచ్, రాజౌరి జిల్లాలను షోపియాన్ జిల్లాతో అనుసంధానం చేసే ప్రత్యామ్నాయ మార్గమైన మొఘల్ రహదారిని కూడా వరసగా మూడో రోజైన సోమవారం కూడా అధికారులు మూసివేశారు. నిరంతర వర్షాల కారణంగా కిష్త్వార్ జిల్లాలో సోమవారం పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. ఆదివారం వర్షాల కారణంగా నైగాడ్ నీటి సరఫరా పైపులకు నష్టం కలగడంతో కిష్త్వార్ పట్టణానికి మంచి నీటి సరఫరా నిలిచిపోయింది. నీటి సరఫరా పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు చెప్పారు. జిల్లాలోని బాషా-సింబూల్ గ్రామంలో కొండచరియలు విరిగిపడ్డంతో రెండు ధ్వంసమయ్యాయి. రాంబాన్, సాంబా జిల్లాలో ఆకస్మిక వరదలతో పదుల సంఖ్యలో పశువులు మరణించాయని అధికారులు చెప్పారు. సోమవారం కూడా జమ్ముకాశ్మీర్‌లో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి.

సమ్మెలు, నిరసనలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న అర్జెంటైనా

- మే 6న సమ్మెకు సిద్ధమైన రవాణా కార్మికులు
- ప్రభుత్వ పొదుపు చర్యలపై ఆగ్రహం

బ్యూనస్ ఎయిర్స్ : మే 6వ తేదీన అర్జెంటైనా రవాణా రంగ కార్మికులు సమ్మెకు దిగనున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు నిరసనగా అన్ని రవాణా కార్యకలాపాలు నిలిచిపోనున్నాయని యూనియన్ ఆఫ్ డాక్ అండ్ బేకాన్ వర్కర్స్ కార్యదర్శి జువాన్ కార్లోస్ షామిడ్ తెలిపారు. భూ జల, వాయు రవాణా మొత్తంగా ప్రభావితం కానుందని చెప్పారు. మితవాద అధ్యక్షుడు జేవియర్ మిలె అమలు చేస్తున్న తీవ్ర పొదుపు చర్యలు, విధానాలకు వ్యతిరేకత వ్యక్తం చేస్తూ జనరల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్ (సిజిటి) రెండోసారి సార్వత్రిక సమ్మెకు పిలుపిచ్చింది. దానికి మూడు రోజులు ముందుగా రవాణా రంగ కార్మిక లోకం సమ్మెకు సిద్దమైంది. దీనికి తోడు, మిలె అనుసరిస్తున్న ఆదాయపన్ను, కార్మిక సంస్కరణలను వ్యతిరేకిస్తూ యూనియన్ ఆఫ్ ఆయిల్ అండ్ సోయాబీన్ వర్కర్స్ ఆధ్వర్యంలో శాన్ లారెంజోలో కార్మికులు సోమవారం నుండి నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. దీనివల్ల 80శాతం చమురు మిల్లుల కార్యకలాపాలు దెబ్బ తింటాయని యూనియన్ తెలిపింది. ఫుడ్ శానిటరీ క్వాలిటీ వర్కర్లు కూడా దేశవ్యాప్తంగా సోమవారం సమ్మెకు దిగినట్లు ప్రకటించారు. దీనివల్ల గోధమపిండి, సోయాబీన్ చమురు ఎగుమతులు ప్రభావితమవుతాయి. ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఆర్థిక నిబంధనలతో ప్రతి ఒక్క కార్మికుని వార్షిక స్థూల వేతనం ఏకంగా 2వేల అమెరికన్ డాలర్ల మేరకు ప్రభావితం కానుంది. దీంతో ఈ నిబంధనలపై కార్మిక లోకం నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

ఇస్లాం విడిచిపెట్టిన వ్యక్తులకు ...

- సెక్యూలర్ చట్టాల ప్రకారం హక్కులు వర్తింపచేయాలి: పిటీషన్ స్వీకరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ముస్లిం మతంలో పుట్టిన వ్యక్తి తరువాత ఆ మతాన్ని విడిచిపెడితే షరియా చట్టాల ప్రకారం కాకుండా దేశంలోని సెక్యూలర్ చట్టాల ప్రకారం హక్కుల వర్తింపచేయాలని దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ పిటీషన్‌ను కేరళలోని అలపుజ జిల్లాకు చెందిన పిఎం సాఫియా అనే మహిళ దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు జడ్జీల ధర్మాసనం పిటీషన్‌ను సోమవారం విచారించింది. ఈ పిటీషన్‌పై స్పందించాలని కేరళ, కేంద్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. పూర్తి విచారణను జులైకు వాయిదా వేసింది.

కాగా, ఈ పిటీషనర్ తరుపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ పద్మనాభన్ వాదనలు వినిపించారు. ఇది చాలా ముఖ్యమైన విషయమని చెప్పారు. మత స్వేచ్ఛను భారత రాజ్యాంగం ఇప్పటికే కల్పించిందని, నచ్చిన మతం అనుసరిస్తున్నందుకు లేదా, విశ్వాసం లేని మతం వీడినందుకు సదురు వ్యక్తి యొక్క ప్రాథమిక హక్కులు ఉల్లంఘనకు గురికాకూడదని పద్మనాభన్ తన వాదన వినిపించారు.'ముస్లిం పర్సనల్ లా వర్తించకూడదనే వ్యక్తులకు తప్పనిసరిగా దేశంలో లౌకిక చట్టం అంటే భారతీయ వారసత్వ చట్టం 1925ను వర్తింపచేయాలి' అని కోరారు.

పిటీషన్‌దారులు, 'కేరళ మాజీ ముస్లిమ్స్' సాఫియా తన పిటీషన్‌లో 'ఇస్లాంను విడిచిపెట్టిన వ్యక్తిని ఆ మతం నుంచి బహిష్కరించడంతో పాటు, తల్లితండ్రుల ఆస్తిలో ఎటువంటి వారసత్వ హక్కుకు అర్హులు కాదు' అని తెలిపారు. ముస్లిం చట్టాల ప్రకారం 'మతం అనుసరించడం లేదని ఒక డిక్లరేషన్ ఇస్తారని, దీని తరువాత నుంచి తల్లిదండ్రుల ఆస్తిని పొందడానికి ఎలాంటి ఆధారం లేకుండా పోతుందని పిటీషన్‌దారులు పేర్కొన్నారు. దీనిని పద్మనాభన్ ఖండిస్తూ ' ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం లభించిన ఒక మతాన్ని విశ్వసించే లేదా నమ్మకూడదనే ప్రాథమిక హక్కుపై నేరుగా దాడి చేయడమే' అని వాదించారు.

ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న బీజేపీ

- తిండి, బట్ట, పెళ్లి మీదా ఆంక్షలు
- మోడీకి సాగిలపడిన చంద్రబాబు, జగన్ : బివి రాఘవులు

తిరుపతి :దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని బీజేపీ ధ్వంసం చేస్తోందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే దేశం కుక్కలు చింపిన విస్తరిలా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన, వైసిపి... బీజేపీ పక్షానే ఉన్నాయని వివరించారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రధాన పోటీ ఇండియా వేదిక, బీజేపీ మధ్యేనని పేర్కొన్నారు. 'ఎన్నికలు-వర్తమాన పరిస్థితి'పై తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సదస్సుకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాఘవులు మాట్లాడుతూ ముస్లిముల రిజర్వేషన్లు తీసేస్తామని ఎన్నికల ప్రచారం సందర్భంగా బీజేపీ ప్రకటిస్తే... టిడిపి, వైసిపిలు వ్యతిరేకించకపోవడం శోచనీయమన్నారు. పౌరసత్వ చట్టసవరణ పేరుతో దేశవ్యాప్తంగా ఒకే మతం, ఒకే యూనిఫారం, ఒకే ఫుడ్ అనేలా బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆఖరికి తిండి, బట్ట, పెళ్లిమీద కూడా ఆంక్షలు విధిస్తోందని, ప్రజల జీవితాన్ని, ఇంటిని కూడా నియంత్రిస్తోందని వివరించారు. రాష్ట్ర విభజనతో ఆంధ్రాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను తుంగలో తొక్కిందని గుర్తు చేశారు.

భారత్‌లో ఎన్‌హెచ్‌ఆర్‌సీ గుర్తింపు ప్రశ్నార్థకం ?

- మైనారిటీలకు, మహిళలకు ప్రాతినిధ్యం కొరవడిందంటూ ఆందోళనలు
- జెనీవాలో బుధవారం సమీక్షా సమావేశం



న్యూఢిల్లీ : భారతదేశంలో మానవ హక్కులకు సంబంధించి ప్రభుత్వం అనుసరించే ప్రక్రియలను అంతర్జాతీయ వేదికపై సమర్థించుకోవడానికి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) సమాయత్తమవుతోంది. ఈ వారంలో జెనీవాలో ఇందుకు సంబంధించి ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల సంస్థ సమావేశం జరగనుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ "ఎ హోదా"ను నిలబెట్టుకుంటుందా లేదా అనే అంశంపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు. మానవ హక్కులకు సంబంధించిన అంశాలపై దర్యాప్తుల్లో పోలీసు సిబ్బంది వుండడం, లింగ, మైనారిటీ ప్రాతినిధ్యం కొరవడడం వంటి అంశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి రేటింగ్స్‌ను 2023లోలో నిలుపుచేశారు. ఈ నేపథ్యంలో భారత్‌లో ఎన్‌హెచ్‌ఆర్‌సీకి గుర్తింపు ప్రశ్నార్థకంగా మారింది. బుధవారం నాటి సమీక్షా సమావేశంలో ఆ విషయం తేలుతుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఎ రేటింగ్ ఇస్తారా లేదా బి రేటింగ్ ఇస్తారా అనే అంశంపై తీసుకునే నిర్ణయం ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలిలో, మరికొన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సంస్థల్లో ఓటింగ్ సామర్ధ్యాన్ని ప్రభావితం చేస్తుంది.

ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందిన గ్లోబల్ అలయన్స్ ఆఫ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఇనిస్టిట్యూషన్స్ (జిఎఎన్‌హెచ్‌ఆర్ఐ) సబ్ కమిటీ సమావేశం మే 1వ తేదీన జరగనుంది. 114 మంది సభ్య దేశాలు గల ఈ కూటమిలో ప్రతి సభ్య దేశం పనితీరుపై ఐదేళ్ళకోసారి సమీక్ష జరుగుతుంది. అందులో భాగంగా అక్రిడిటేషన్లపై సబ్ కమిటీ (ఎస్‌సిఎ) బుధవారం సమావేశమవనుంది. గతేడాది సమావేశానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి ఛైర్‌పర్సన్, రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా జెనీవా వెళ్ళారు. ఈ ఏడాది ఈ సమావేశానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆన్‌లైన్‌లోనే హాజరవుతుందని భావిస్తున్నారు. ఈ సమీక్షా క్రమంలో ప్రమేయం వుండే వివిధ దేశాలతో దౌత్య మార్గాల ద్వారా మాట్లాడి విదేశాంగ శాఖ తమ వాదనను బలోపేతం చేసుకుంటోంది. దేశంలో మానవ హక్కుల పరిస్థితులపై రేటింగ్ తగ్గించే పరిస్థితులను ఇలా ఎదుర్కొనాల్సి రావడం మోడీ ప్రభుత్వానికి ఇది రెండోసారి. 1999లో గుర్తింపు పొందినప్పటి నుంచి భారత్ 2006, 2011లో ఎ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది. 2016లో గుర్తింపును వాయిదా వేశారు. ఏడాది తర్వాత పునరుద్దరించారు. గతేడాది మార్చిలో ఎస్‌సిఎ ఆరు పాయింట్లతో తన అభిప్రాయాన్ని అందచేసిన ప్రకారం, "ప్రభుత్వ జోక్యంతో సంబంధం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించడానికి" అనువైన పరిస్థితులను నెలకొల్పడంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ విఫలమైంది. దర్యాప్తు ప్రక్రియల్లో పోలీసు అధికారుల ప్రమేయం వుంటోందంటూ కమిటీ భారత్‌ను విమర్శించింది. ఇది ఆశించిన ప్రయోజనాలకు విరుద్ధమని వ్యాఖ్యానించింది.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ స్పందన

ఎన్‌హెచ్‌ఆర్‌సి సెక్రెటరీ జనరల్, సీఈఓ, గుజరాత్ కేడర్ మాజీ ఐఎఎస్ అధికారి భరత్ లాల్‌తో సహా ప్రభుత్వ అధికారులు వుండడం వల్ల కమిషన్‌కు మరింత సమర్థత పెరుగుతోందని ఎన్‌హెచ్‌ఆర్‌సి పేర్కొంది. బహుళవాదం, లింగ ప్రాతినిధ్యం కొరవడిందని కూడా అక్రిడిటేషన్లపై సబ్ కమిటీ (ఎస్‌సిఎ) పేర్కొంది. జాతీయ మహిళా కమిషన్ ఎక్స్ అఫీషియో ప్రతినిధిగా ఎన్‌హెచ్‌ఆర్‌సిలో కేవలం ఒకే ఒక మహిళ వున్నారు. 2023 డిసెంబరులో ఎన్‌హెచ్‌ఆర్‌సీ మరో మహిళ విజయ భారతి సాయనిని నియమించింది. మరో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా జాతీయ మైనారిటీ కమిషన్ ఛైర్‌పర్సన్ ఇక్బాల్ సింగ్ లాల్‌పురా వున్నారు. భారతదేశంలోనే అతిపెద్ద మైనారిటీ మతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఒక్క సభ్యుడు కూడా లేకపోవడాన్ని సూచిస్తూ సమాజంలోని వైవిధ్యతను ప్రతిబింబించేలా కమిటీ కూర్పు వుండాలని కూడా ఎస్‌సిఎ పేర్కొంది. దీనికి తోడు చాలా మంది సభ్యులు పాలక పార్టీకి రాజకీయంగా అనుబంధమైన వారేనని స్థానిక సివిల్ సొసైటీ కార్యకర్తలు తెలిపారు. 10మంది సభ్యుల్లో ఐదుగురు బీజేపీ లేదా ఆర్‌ఎస్‌ఎస్‌కి చెందినవారే. వారిలో గుజరాత్‌లో బీజేపీ ప్రతినిధిగా వున్న జాతీయ ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా, మధ్యప్రదేశ్ బీజేపీ ఎమ్మెల్యే అయిన జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్‌పర్సన్ అంతార్ సింగ్ ఆర్య, మాజీ బీజేపీ ఎంపీ, జాతీయ వెనుకబడిన కులాల కమిషన్ ఛైర్‌పర్సన్ హంసరాజ్ అహిర్, బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ సభ్యురాలు జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ ప్రియాంక కనూంగు వున్నారు. కమిటీ సభ్యులు ఎస్‌సిఎ చేసిన విమర్శలను తోసిపుచ్చారు. సభ్యులందరినీ చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన ప్రక్రియల ద్వారానే ఎంపిక చేశామని, ఈ ఎంపికలో ప్రతిపక్షాల నేతలు కూడా పాల్గొన్నారని చెప్పారు. భారతదేశ అక్రిడిటేషన్ హోదాపై వ్యాఖ్యానించడానికి విదేశాంగ శాఖ, ఎన్‌హెచ్‌ఆర్‌సీలు తిరస్కరించాయి. బుధవారం నాటి సమావేశంలో తిరిగి 'ఎ' హోదా పునరుద్ధరించబడుతుందని ప్రభుత్వం ఆశాభావంతో వుందని సంబంధిత వర్గాలు చెప్పాయి. అయినా దేశంలోని మానవ హక్కుల రికార్డుపై బయటివారు ఇచ్చే సర్టిఫికెట్‌లపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం లేదని ఆ వర్గాలు తెలిపాయి.

2014 నుండి భారతదేశాన్ని విమర్శిస్తూ వస్తున్న అంతర్జాతీయ పౌర సమాజ సంస్థల అనవసరమైన ప్రభావం కూడా దీంట్లో వుందంటూ ఆ వర్గాలు విమర్శించాయి. ఈ ఏడాది మార్చి 26న అమ్నెస్టీ ఇంటర్నేషనల్, హ్యూమన్ రైట్స్ వాచ్‌లతో సహా 9 మానవ హక్కుల గ్రూపులు జిఎఎన్‌హెచ్‌ఆర్‌ఐకి ఒక లేఖ రాశాయి. ఎన్నికల వేళ భారతదేశంలో పౌర సమాజంపై ఆంక్షలు పెరుగుతున్నాయని, మైనారిటీల పట్ల వివక్ష నెలకొందంటూ ఆందోళన వ్యక్తం చేశాయి. కాగా, ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, నైగర్, రష్యాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో ఆయయా దేశాలకు కూడా ఈ గుర్తింపును తొలగించాలని ఎస్‌సిఎ సిఫారసు చేసింది.